కొమ్ము శ్రీనివాస్ 96660 23180, 8096660656

తెలంగాణ

తెలుగు జాతీయ దినపత్రిక

# తెలుగు-వెలుగు

ప్రతిక్షణం ప్రజల పక్షం




సంపుటి : 03 సంచిక : 04 హైదరాబాద్ సంపాదకులు : గున్నాల అనిల్ రెడ్డి గురువారం ఏప్రిల్ 17 - 04 - 2025 పేజీలు - 12 వేల - 05

Published from: Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, And Bhadradri Kothagudem, Vijayavada, Vishakapatnam, Kurnool, Anantapur

## గ్రీన్ ఎనర్జీ పాలసీతో రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు

- ఉప ముఖ్యమంత్రి భట్టి సమక్షంలో 29 వేల కోట్ల పెట్టుబడులకు ఎంవోయూ
- రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ముందుకొస్తున్న జాతీయ, అంతర్జాతీయ కంపెనీలు
- 2034-35 నాటికి 31 809 మెగావాట్ల గరిష్ట డిమాండ్ అంచనాకు అనుగుణంగా విద్యుత్ ఉత్పత్తికి ప్రణాళికలు
- 2035 నాటికి 40 వేల మెగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి లక్ష్యంగా ముందుకు వెళుతున్న ప్రభుత్వం
- కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్రాజెక్టుల అభివృద్ధితో రైతులకు ఆర్థికంగా మేలు జరగాలి
- గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తికి రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టే వారికి ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుంది
- టీజీ రెడ్కోతో జరిగిన ఎంఓయు కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వెల్లడి







హైదరాబాద్ : ప్రజా ప్రభుత్వం తీసుకొచ్చిన క్లీన్ అండ్ గ్రీన్ న్యూ ఎనర్జీ పాలసీకి ఆకర్షితులై జాతీయ, అంతర్జాతీయ కంపెనీలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వస్తున్నాయని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. బుధవారం హైదరాబాద్, రాజేందర్ నగర్ లోని తెలంగాణహౌ ఇన్స్టిట్యూట్ రూరల్హౌ డెవలప్మెంట్హౌ సంస్థలోహౌ గౌరవ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు సమక్షంలోహౌ29 వేల కోట్ల రూపాయలు పెట్టుబడులు పెట్టడానికి TG REDCO తోహౌ ఎకోరేస్ ఎనర్జీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, జిపిఆర్ఎస్ ఆర్య ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ప్రతినిధులు ఎంవోయూ చేసుకున్నారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడారు. న్యూ ఎనర్జీ పాలసీ తీసుకురావడం వల్ల రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబులు దావోస్ వెళ్ళినప్పుడు సన్ పెట్రో కంపెనీ 3400 మెగావాట్ల పంప్డ్ స్టోరేజ్ విద్యుత్తు ఉత్పత్తి చేయడానికి 20వేల కోట్ల రూపాయలు పెట్టుబడులు పెట్టడానికి ఎంఓయు చేసుకున్నదని ఈ సందర్భంగా గుర్తు చేశారు. హౌఅదే విధంగా మెగా కంపెనీ 1500 మెగావాట్ల పంప్డ్ స్టోరేజ్ విద్యుత్ ఉత్పత్తి చేయడానికి 7500 కోట్లు పెట్టుబడి పెట్టడానికి ముందుకు వచ్చిందన్నారు. హౌఈ రెండు కంపెనీలు డిపిఆర్ తయారు చేసే పనిలో ఉన్నాయని తెలిపారు. మరి కొద్ది రోజుల్లోనే ఈ రెండు కంపెనీలకు చెందిన కొత్త ప్రాజెక్టులు రాష్ట్రంలో మొదలవుతాయని చెప్పారు.

రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ వల్ల రాష్ట్రంలో 27 వేల కోట్ల పెట్టుబడులతో 5600 మెగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి చేయడానికి ఎకోరేస్ ఎనర్జీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ముందుకొచ్చి ఈరోజు రాష్ట్ర ప్రభుత్వంతో ఎం ఓ యు చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు.

గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి కోసం రాష్ట్రంలో వస్తున్న పెట్టుబడులతో రాష్ట్ర ప్రజల విద్యుత్ అవసరాలు అధిగమించడానికి త్వరితగతిన ముందుకెళ్లే అవకాశం ఉందన్నారు. 2023 సంవత్సరంలో 15,623 మెగావాట్ల గరిష్ట పిక్ డిమాండ్హౌరాగా,హౌ ఈ సంవత్సరం మార్చి 20న 17,162 మెగావాట్ల గరిష్ఠ పీక్ డిమాండ్ చేరుకున్నప్పటికీ పకడ్బందీ వ్యూహంతో ఎలాంటి ఇంట్రప్షన్ లేకుండా నాణ్యమైన విద్యుత్తును వినియోగదారులకు సరఫరా చేశామని చెప్పారు. హైదరాబాద్ మహానగరం రోజు రోజుకి అభివృద్ధి చెందడంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా చేపడుతున్న రీజినల్ రింగ్ రోడ్, మూసి పునర్జీవం, ఫ్యూచర్ సిటీ ఇలా అనేక రకాల అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని భవిష్యత్తులో విద్యుత్ అవసరాలు పెరుగుతాయని కొన్ని సంస్థలు అధ్యయనం చేసి కేంద్రానికి పంపిన నివేదికల ఆధారంగా 2029-30 నాటికి 24,215 మెగావాట్ల గరిష్ట డిమాండ్, 2034- 35 నాటికి 31 809 మెగావాట్ల గరిష్ట డిమాండ్ పెరుగుతుందని అంచనా వేసుకొని దీనికి అనుగుణంగా విద్యుత్ ఉత్పత్తికి,హౌ క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీకి ప్రణాళికలు తయారు చేసుకొని ప్రభుత్వం ముందుకెళ్తున్నదని వివరించారు

2030 నాటికి 20వేల మెగావాట్లు, 2035 నాటికి మరో 20వేల మెగావాట్లు మొత్తం 40 వేల మెగావాట్లు గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు తయారు చేసుకొని యాక్షన్ ప్లాన్ తో ముందుకుపోతున్నదని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన న్యూ ఎనర్జీ పాలసీ పెట్టుబడులను ఆకర్షించే విధంగా ఉండటంతో చాలామంది రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టి గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి చేయడానికి ముందుకు వస్తున్నారని వెల్లడించారు. టీజీ రెడ్కో తో ఎంఓయూ చేసుకున్న ఎకోరేస్ ఎనర్జీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధులు యాక్షన్ ప్లాన్ రూపొందించుకొని, క్యాలెండర్ ఫిక్స్ చేసుకొని నిర్దిష్ట గడువులోగా గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తిని అందుబాటులోకి తీసుకురావాలని, ఇందు కోసం రాష్ట్ర ప్రభుత్వం నుంచి కావలసిన సహాయ సహకారాలు అందిస్తామని వెల్లడించారు. 15 జిల్లాల్లో కంప్రెస్డ్హౌ బయో-గ్యాస్ ప్రాజెక్టుల అభివృద్ధి కోసం TG REDCO తో 2 వేల కోట్ల రూపాయలు పెట్టుబడులు పెట్టడానికి ఎంఓయూ చేసుకున్నజిపిఆర్ఎస్ ఆర్య ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ముందుకు రావడం పట్ల అభినందించారు. రాష్ట్రంలో అత్యధికంగా వరి సాగు అవుతున్న నేపథ్యంలో వరి గడ్డితో తయారు చేసే కంప్రెస్డ్ బయోగ్యాస్ వల్ల రైతులకు ఆర్థికంగా ఉపయోగం జరుగాలన్నారు.

## భూ సమస్యలు లేని తెలంగాణే లక్ష్యంగా భూభారతి

- నేటి నుంచి పైలట్ మండలాల్లో రెవెన్యూ సదస్సులు
- ప్రత్యేక ఫార్మాట్లో దరఖాస్తు
- మద్దూర్ మండలంలో ప్రారంభించనున్న రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



హైదరాబాద్ :- భూ సమస్యలు లేని రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దాలన్న లక్ష్యంగా భూభారతి చట్టాన్నితీసుకువచ్చామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఈ ప్రతిష్టాత్మకమైన భూభారతి చట్టం ప్రయోజనాలు సామాన్య ప్రజలకు చేరినప్పుడే దానికి సార్ధకత ఏర్పడుతుందన్నారు. భూభారతి అవగాహన సదస్సులపై గురువారం నాడు ఈ సందర్భంగా మంత్రి సమీక్షించారు. ఈ చట్టంపై ప్రజల్లో అవగాహన కల్పించడంతోపాటు, పకడ్బందీగా అమలు చేయాలన్న లక్ష్యంతో గురువారం నుంచి ( 17వ తేదీ) రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో అవగాహన సదస్సులను ఏర్పాటు చేశామని అలాగే భూభారతి పైలట్ ప్రాజెక్ట్ అమలు చేసే నాలుగు మండలాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు. నారాయణ్పేట జిల్లా మద్దూర్ మండలంలోని కాజాపురం గ్రామంలో భూభారతి పైలట్ ప్రాజెక్ట్ను తానే స్వయంగా ప్రారంభించనున్నట్లు మంత్రి పొంగులేటి వెల్లడించారు. ఆతర్వాత వికారాబాద్ జిల్లా పూడూరు గ్రామంలో జరిగే అవగాహనా సదస్సులో పాల్గొంటానని చెప్పారు. 18వ తేదీన ములుగు జిల్లా వెంకటాపురంలో ఉదయం జరిగే రెవెన్యూ సదస్సులోనూ, తర్వాత ఆదిలాబాద్ జిల్లాలోనూ జరిగే సదస్సులో పాల్గొంటానని మంత్రి పొంగులేటి తెలిపారు. రాష్ట్రంలోని నారాయణ్పేట్ జిల్లా మద్దూర్ మండలంతోపాటు , ఖమ్మం జిల్లా నేలకొండపల్లి, కామారెడ్డి జిల్లా లింగంపేట, ములుగు జిల్లా వెంకటాపూర్ మండలాల్లో ప్రయోగాత్మకంగా ఈచట్టాన్ని ప్రారంభిస్తున్నామని వెల్లడించారు. ప్రయోగాత్మకంగా భూభారతిని అమలు చేసే ఈ నాలుగు మండలాల్లో భూ సమస్యలపై ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించి వాటికి రశీదులను అందజేస్తారు. ఇందుకోసం ఒక ప్రత్యేక ఫార్మేట్ లో తయారుచేసిన దరఖాస్తులను రెవెన్యూ సదస్సు ముందురోజే ప్రజలకు ఇవ్వడం జరుగుతుంది. ఎలాంటి భూసమస్యలు ఉన్నాయి, ఎన్ని ఫిర్యాదులు వస్తున్నాయి, వాటి ఏవిధంగా పరిష్కరించాలి, రానున్న రోజులలో చేపట్టాల్సిన చర్యలు, భూభారతి పోర్టల్పై ప్రజాస్పందనను చూసి భవిష్యత్తులో ఏవిధంగా ముందుకు వెళ్లాలనే విషయంపై చర్యలు తీసుకుంటామన్నారు. కోర్టు పరిధిలో ఉన్న భూముల మినహా ప్రతి దరఖాస్తును మే 1వ తేదీ నుంచి పరిష్కరిస్తామని తెలిపారు. వచ్చిన దరఖాస్తులను ఏరోజుకారోజు కంప్యూటర్ లో నమోదు చేసి ఆయా సంబంధిత అధికారులకు పంపించడం జరుగుతుందన్నారు. ఒకవైపు నాలుగు మండలాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తూ మరోవైపు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో భూభారతి చట్టంపై అవగాహనా సదస్సులు నిర్వహిస్తామని వెల్లడించారు. ఈ అవగాహన సదస్సులకు సంబంధించి కలెక్టర్లు ప్రతిరోజూ ప్రతి మండలంలో రెండు కార్యక్రమాలలో పాల్గొనేవిధంగా కార్యాచరణ రూపొందించుకోవాలని ఇప్పటికే ఆదేశాలు ఇవ్వడం జరిగింది. మండల కేంద్రాల్లో తహశీల్దార్, డిప్యూటీ తహశీల్దార్ రెవెన్యూ ఇనస్పెక్టర్ , సర్వేయర్ తదితర అధికారులతో బృందాలుగా ఏర్పడి సదస్సులు నిర్వహించాలని సూచించారు. ఈ అవగాహనా సదస్సులు పూర్తైన తర్వాత ఆ నాలుగు మండలాలలో నిర్వహించిన మాదిరిగానే రాష్ట్ర వ్యాప్తంగా హైదరాబాద్ మినహా అన్ని మండలాల్లో నిర్వహిస్తామని వెల్లడించారు.

## భారతీయులకు 85 వేల వీసాలు జారీ చేసిన చైనా



న్యూఢిల్లీ ఏప్రిల్ 16 : భారత్లో ఉన్న చైనా ఎంబసీ కీలక ప్రకటన చేసింది. ఈ ఏడాది ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి ఏప్రిల్ 9వ తేదీ వరకు .. భారతీయ పౌరులకు 85 వేల వీసాల ను జారీ చేసినట్లు చెప్పింది. రెండు దేశాల మధ్య దృఢమైన బంధం ఏర్పడుతుందన్న దానికి ఇది సంకేతంగా నిలుస్తున్నది. చైనీస్ అంబాసిడర్ జూ ఫీహాంగ్ దీనిపై మాట్లాడుతూ.. చైనాకు ట్రావెల్ చేస్తున్న 85 వేల ఇండియన్లకు వీసాలు ఇచ్చినట్లు తెలిపారు. చైనాకు విజిట్ చేయాలని ఎక్కువ మంది భారతీయ మిత్రులను కోరుతున్నట్లు వెల్లడించారు. భారత్, చైనా మధ్య ట్రావెల్ను ఈజీ చేసేందుకు అనేక సదుపాయాలు కల్పించినట్లు చైనీస్ ప్రభుత్వం చెప్పింది. వీసాల కోసం ఆన్లైన్ అపాయింట్మెంట్ అవసరం లేదని చైనీస్ అధికారులు చెప్పారు. వీసా సెంటర్ల వద్ద నేరుగా వెళ్లి వీసా దరఖాస్తులను అందజేయవచ్చు. చాలా తక్కువ టైం కోసం చైనా వెళ్లే వారు బయోమెట్రిక్ డేటాను సమర్పించాల్సిన అవసరం లేదు. చాలా తక్కువ ధరకే చైనా వీసాను అందిస్తున్నట్లు చెప్పారు. ఇండియన్ విజిటర్స్కు చాలా తక్కువే ట్రావెల్ సదుపాయాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. వీసా అప్రూవల్ టైంలైన్ కూడా తగ్గించారు. వీలైనంత త్వరగా వీసాలను జారీ చేస్తున్నారు. భారతీయ టూరిస్టులను యాక్టివ్గా ప్రమోట్ చేస్తున్నట్లు చైనా టూరిజం శాఖ తెలిపింది. డిస్టినేషన్, ఫెస్టివల్స్ సమయంలో ఎక్కువ ప్రోత్సహిస్తున్నట్లు చెప్పారు.

## తాళ్ల రాంపూర్ గీత కార్మికులపై సాంఘిక బహిష్కరణ ఎత్తివేయాలి

**గౌడ మహిళలను గుడి నుండి గెంటివేసి, ఈత చెట్లను తగలబెట్టిన వీడీసీ సభ్యులను కఠినంగా శిక్షించాలి.**

**నిజామాబాద్ జిల్లాలో చట్ట విరుద్ధంగా ఏర్పాటైన లను తక్షణమే నిషేధించాలి.**

**రౌండ్ టేబుల్ సమావేశంలో గౌడ , కల్లుగీత మరియు సామాజిక సంఘాల డిమాండ్.**

**-ఏప్రిల్ 25 న గీత కార్మికులకు మద్దతుగా వేలాది మందితో చలో తాళ్ల రాంపూర్.**



నిజామాబాద్ జిల్లా ఎర్గట్ల మండలం తాళ్లరాంపూర్ గ్రామంలో గత ఆరు నెలలుగా కల్లుగీత కార్మికులను సాంఘిక బహిష్కరణకు గురిచేసిన వీడీసీలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి, గౌడ మహిళలను శ్రీరామనవమి సందర్భంగా గుడి నుండి గెంటివేసి, గీత కార్మికులకు ఉపాధి కల్పించే ఈత చెట్లను కాల్చివేసిన దుర్మార్గులను తక్షణమే అరెస్టు చేయాలని, లను నిషేధించాలని ఈరోజు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ రాష్ట్ర కన్వీనర్ యం.వి. రమణ అధ్యక్షతన జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో సామాజిక సంఘాలు డిమాండ్ చేశాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీడీసీల ముసుగులో రాజ్యాంగేతరశక్తులుగా వ్యవహరించడమే కాకుండా దళితులు బలహీన వర్గాలను సాంఘిక బహిష్కరణలకు గురి చేస్తున్నారని అన్నారు. రాజ్యాంగబద్ధంగా ఎన్నికైన సర్పంచులు ఎంపీటీసీలు ఉత్సవ విగ్రహాలుగా మారిపోయారని, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ లాంటి ఉన్నత అధికారులు వీడీసీల అరాచకాల పట్ల ఉదాసీనంగా ఉంటున్నారని అన్నారు. కల్లు గీత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న వారిపై వీడీసీలు తమ ఆధిపత్యాన్ని అంగీకరించి అణిగిమనిగి ఉండాలని హుకుం జారీ చేస్తున్నారని అన్నారు. తాము చెప్పినట్టు వినని వారిపై సాంఘిక బహిష్కరణకు గురి చేస్తున్నారని అన్నారు. ఆరు నెలల క్రితం ఈ సాంఘిక బహిష్కరణ జరిగి గీత కార్మికులు నానా ఇబ్బందులు పడుతుంటే జిల్లా ఎస్పీ కలెక్టర్ ఆ జిల్లాలోని ప్రజాప్రతినిధులు ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు? ఏప్రిల్ 6 న శ్రీరామనవమి సందర్భంగా పూజ కోసం గౌడ మహిళలు గుడికి వెళితే అవమానించి గుడి నుంచి గెంటి వేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం దృష్టికి తమ గోడు వినిపించుకుందామని వారు వెళితే సుమారు 150 ఈత చెట్లను తగలబెట్టారని వాటి ద్వారా ఉపాధి పొందుతున్న వారి పొట్టలు కొట్టారని అన్నారు. నిజామాబాద్ జిల్లాలో విలేజ్ డెవలప్మెంట్ కమిటీల అరాచకాల్ని ఇప్పటికైనా ప్రభుత్వ ఉన్నతాధికారులు చెక్ పెట్టాలని వీడీసీలను నిషేధించాలని డిమాండ్ చేశారు.. జిల్లా కలెక్టర్ ఉన్నత అధికారులు తక్షణమే ఆ గ్రామాన్ని సందర్శించి సాంఘిక బహిష్కరణ ఎత్తివేసి వీడీసీలను సమూలంగా నిషేధించాలని గ్రామాలలో ప్రశాంత వాతావరణాన్ని నెలకొల్పాలని సంఘాలు డిమాండ్ చేశాయి. అందుకు పిసిసి ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ గారు, బీసీ సంక్షేమ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ గారు,బీసీ కమిషన్ చొరవ చూపాలన్నారు. ఈనెల 25న వేలాది మందితో చలో తాళ్ల రాంపూర్ కార్యక్రమాన్ని చేపట్టాలని నిర్ణయించడం జరిగింది. కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు తీర్మానం ప్రవేశపెట్టారు.

ఈ సమావేశంలో గౌడ కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ రాష్ట్ర చైర్మన్ బాలగోని బాలరాజు గౌడ్, కల్లుగీత కార్పొరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్,రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి పి .ఆశయ్య, మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి లెల్లెల బాలకృష్ణ,గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి ఉడుత రవీందర్, %ఖపూూ% రాష్ట్ర ఉపాధ్యక్షులు దశరథ్, గౌడ కల్లుగీత వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు అయిలి వెంకన్న గౌడ్, గౌడ జన హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు యెలికట్టే విజయకుమార్ గౌడ్, గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు అంబాల నారాయణ గౌడ్,

సర్వాయి పాపన్న మోకు దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు జెక్కే వీరస్వామి గౌడ్, జై గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బూర మల్సూరు గౌడ్, జై గౌడ సేన రాష్ట్ర అధ్యక్షులు మోర్ల ఏడుకొండలు గౌడ్, రాష్ట్ర సర్పంచుల ఫోరం అధ్యక్షులు సుర్వి యాదయ్య గౌడ్, రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి నరేష్ , హైదరాబాద్ కార్యదర్శి మిర్యాల గోపాల్, మత్స్య సహకార సంఘం అధ్యక్షులు కొప్పు పద్మ,కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వి వెంకట నరసయ్య , క్షౌర వృత్తిదారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి మల్లేశం, తదితరులు పాల్గొని ప్రసంగించారు.



సుప్రీంకోర్టు నూతన ప్రధాన న్యాయమూర్తిగా భూషణ్ రామకృష్ణ (బీఆర్) గవాయ్.. 14 మే, 2025 న ప్రమాణ స్వీకారం.. మహారాష్ట్రలోని అమరావతి స్వస్థలం..

## కంచ గచ్చిబౌలి భూముల అంశం పై సుప్రీంకోర్టులో రేవంత్ ప్రభుత్వానికి ఎదురుదెబ్బ

న్యూ డిల్లీ ఏప్రిల్ 16 : కంచ గచ్చిబౌలి భూముల అంశంపై సుప్రీంకోర్టులో కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎదురుదెబ్బ తగిలింది. చెట్ల నరికివేతపై రేవంత్ సర్కార్పై సర్వోన్నత న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. చెట్లు కొట్టేసే ముందు అనుమతులు తీసుకున్నారో లేదో స్పష్టంగా చెప్పాలని జస్టిస్ బీఆర్ గవాయి నిలదీశారు. సీఎస్ను కాపాడాలని అనుకుంటే.. వంద ఎకరాలను ఎలా పునరుద్ధిస్తారో చెప్పాలన్నారు. దీనిపై నాలుగు వారాల్లో ప్రణాళిక సిద్ధం చేయాలని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు. తదుపరి విచారణను మే 15వ తేదీకి వాయిదా వేశారు. అప్పటి వరకు స్టేటస్ కోను విధించారు.చ గచ్చిబౌలి భూముల అంశంపై జస్టిస్ బీఆర్ గవాయి నేతృత్వంలోని ద్విసభ్య ధర్మాసనం బుధవారం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా చెట్లు కొట్టివేసే ముందు అనుమతులు తీసుకున్నారో లేదో స్పష్టంగా చెప్పాలని జస్టిస్ బీఆర్ గవాయి ప్రశ్నించారు. దీనికి ప్రభుత్వ తరపున లాయర్ స్పందిస్తూ జామాయిల్ తరహా చెట్లు, పొదలను అనుమతి తీసుకునే తొలగించామని తెలిపారు. అందుకు చెట్ల నరికివేతపై సమర్థించుకోవద్దని జస్టిస్ బీఆర్ గవాయి ఆగ్రహం వ్యక్తం చేశారు. 1996లో సుప్రీంకోర్టు ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారం అనుమతులు తీసుకున్నారో లేదో చెప్పాలన్నారు. వారంతపు సెలవుల్లో మూడు రోజుల్లో చెట్లు కొట్టాల్సిన తొందర ఎందుకొచ్చిందని ప్రశ్నించారు. మీరు చెట్లు కొట్టడం వల్ల అక్కడ జంతువుల మీద కుక్కలు దాడి చేస్తున్నాయని.. ఆ వీడియోలను చూసి ఆందోళనకు గురయ్యామని తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో రాజీపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. అవసరమైతే 2400 ఎకరాల్లో ఒక్క చెట్టు కూడా కొట్టకుండా ఆదేశాలివ్వాల్సి వస్తుందని తెలిపారు.సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు విరుద్ధంగా వ్యవహరిస్తే ఊరుకోమని జస్టిస్ గవాయి హెచ్చరించారు. 100 ఎకరాల్లో చెట్ల తొలగింపుకు ముందస్తు అనుమతులు తీసుకున్నారా? అని ప్రశ్నించింది. తిరిగి 100 ఎకరాల్లో చెట్ల పునరుద్ధరణ చేయాలని.. లేకపోతే చీఫ్ సెక్రటరీని, సంబంధిత అధికారులను జైలుకు పంపుతామని భూముల మార్టిగేజ్తో తమకు సంబంధం లేదని.. చెట్ల నరికివేత గురించే తాము మాట్లాడుతున్నామని చెప్పారు. కంచ గచ్చిబౌలిలో అడవులు లేవని వాదిస్తే.. అదే ప్రాంతంలో జైలు కట్టి అందులోనే అధికారులను పెట్టాల్సి ఉంటుందని జస్టిస్ బీఆర్ గవాయి ఆగ్రహం వ్యక్తం చేశారు.



## వక్ఫ్ బిల్లు పిటిషన్లపై నేడు సుప్రీంకోర్టు విచారణ

న్యూఢిల్లీ : ఇటీవల జరిగిన పార్లమెంటు సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ సవరణ బిల్లును ఆమోదించేసుకుంది. ఈ నేపథ్యంలో ఈ బిల్లుపై పలు రాజకీయ పార్టీలు సుప్రీంకోర్టును ఆశ్రయించాయి. ఈ బిల్లుకు వ్యతిరేకంగా పిటిషన్లు దాఖలు చేశాయి. దీంతో ఈ బిల్లుకు సంబంధించిన పిటిషన్లను నేడు సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా, న్యాయమూర్తులు సంజరుకుమార్, కె.వి విశ్వనాథన్‌లతో కూడిన త్రిసభ్య ధర్మాసనం విచారించనుంది. కాగా, ఎఐఎంఐఎం, ఆప్, టిఎంసి, డిఎంకె, టివికె, వైఎస్సార్‌సిపి, సిపిఐ, ఆర్‌జెడిలతోపాటు ఇతర కొన్ని రాజకీయ పార్టీలు వక్ఫ్ సవరణ బిల్లుకి వ్యతిరేకంగా పిటిషన్లు దాఖలు చేశాయి. ఏప్రిల్ 7వ తేదీన ఈ పిటిషన్లను విచారణ జాబితాలో చేర్చాలని ప్రముఖ సీనియర్ న్యాయవాది కపిల్ సిబాల్ పేర్కొన్నారు. మరోవైపు వక్ఫ్ సవరణ చట్టాన్ని కొట్టేసినా, లేదా మార్చినా పరిపాలన, చట్టపరమైన పరిణామాలను ఎత్తిచూపుతూ.. బిజెపి పాలిత ఆరు రాష్ట్రాలు హర్యానా, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, అస్సాంలు వేర్వేరు పిటిషన్లు దాఖలు చేశాయి.

## యోగి సర్కార్ పై అఖిలేష్ యాదవ్ ఆగ్రహం

ఉత్తరప్రదేశ్ లోని యోగి ఆధిత్యనాథ్ ప్రభుత్వంపై సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ విమర్శలు గుప్పించారు. ఎటావాలోని చంబల్ లోయలలో పెద్ద ఎత్తున అక్రమ మైనింగ్, పర్యావరణ విధ్వంసం జరిగిందని ఆరోపించారు. యుపి ప్రభుత్వం నేతృత్వంలోని అధికారులు అక్కడున్న పెద్ద పెద్ద కొండలు అదృశ్యం కానున్నాయని ఆరోపించారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా పోస్టు చేశారు. యోగి అధిత్యనాథ్ ప్రభుత్వం దిగువ, ఉన్నత స్థాయి అధికారులతో కలిసి చారిత్రాత్మక సుమేర్ సింగ్ కోట సమీపంలోని చిన్న, పెద్ద కొండలను బస్తీ, గోరఖ్‌పూర్ వంటి ప్రాంతాలుగా మార్చేస్తారా అని యాదవ్ ప్రశ్నించారు. ఒకప్పుడు కొండలు ఉన్న చోట పాక్షికంగా చదును చేయబడిన ప్రకృతి దృశ్యాన్ని చూపించే వీడియో క్లిప్‌ను ఆయన ఎక్స్ లో పోస్టు చేశారు. కొత్త అధికారులు వస్తారు, వెళ్తారని, కానీ అవినీతి గొడ్డలితో నరికివేసి, కుట్ర ద్వారా ధ్వంసం చేసిన చంబల్ కొండలు తిరిగి ఎలా తెస్తారని ఘాటు విమర్శలు చేశారు. పర్యావరణ్ కహే ఆజ్ కా, నహి చాహియే బిజెపి (నేటి వాతావరణం పేరుతో, మనకు బిజెపి అవసరం లేదు) అని అఖిలేష్ యాదవ్ ఎక్స్ లో పేర్కొన్నారు.

## ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్ ఇద్దరు మావోయిస్టులు మృతి

రాయ్‌పూర్: ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్ ప్రాంతంలో భద్రతా దళాలతో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు మావోయిస్టులు మరణించారని పోలీసులు బుధవారం తెలిపారు. ఇద్దరు మావోయిస్టుల మృతదేహాలతో పాటు ఒక ఎకె-47 రైఫిల్, ఇతర ఆయుధాలు, పేలుడు పదార్థాలు సంఘటనా స్థలం నుండి స్వాధీనం చేసుకున్నామని అధికారులు తెలిపారు. ఆ ప్రాంతంలో శోధన ఆపరేషన్ కొనసాగుతుందని బస్తర్ రేంజ్ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ సుందర్‌రాజ్ చెప్పారు. కొండగావ్, నారాయణ్‌పూర్ జిల్లాల సరిహద్దులోని కిలాం-బార్గుమ్ గ్రామాల అటవీప్రాంతంలో మంగళవారం రాత్రి భద్రతా సిబ్బంది సంయుక్తంగా నక్సలైట్ వ్యతిరేక ఆపరేషన్‌కు బయలుదేరినప్పుడు ఈ కాల్పులు జరిగాయనిఆయన తెలిపారు. కొండగావ్‌కు చెందిన జిల్లా రిజర్వ్ గార్డ్, రాష్ట్ర పోలీసులలోని రెండు విభాగాలైన బస్తర్ ఫైటర్స్‌కు చెందిన సిబ్బంది ఈ ఆపరేషన్‌లో పాల్గొన్నారని ఆయన పేర్కొన్నారు.




## బోయింగ్ విమానాల డెలివరీ తీసుకోవద్దు

బీజింగ్ : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు చైనా తనదైన శైలిలో ఝలక్ ఇస్తోంది. టారిఫ్‌ల పెంపుతో ఇప్పటికే ఇరు దేశాల మధ్య వాణిజ్య యుద్ధం మరింత ముదరగా.. తాజాగా యుఎస్‌కు చెందిన అతిపెద్ద విమానాల తయారీ సంస్థ బోయింగ్ నుంచి ఎటువంటి డెలివరీలను స్వీకరించవద్దని ఆదేశించింది. అదే విధంగా విమాన యాన రంగంలో ఉపయోగించే ఎలాంటి విడి భాగాలను అమెరికా నుంచి కొనుగోలు చేయవద్దని తెలిపింది. ఇందుకు ప్రత్యామ్నాయ మార్గాలను కల్పించనున్నట్లు విమాన సంస్థలకు హామీ ఇచ్చింది. ట్రంప్ ఇటీవల చైనాపై 145 శాతం సుంకాలు వేయగా.. అదే ప్రతీకారంతో చైనా కూడా 125 శాతం సుంకాలు వేసి అమెరికాకు పెను సవాల్‌ను విసిరింది. గత వారం చైనా మినహా అన్ని దేశాలపై పెంచిన సుం కాల అమలును ట్రంప్ తాత్కాలికంగా నిలిపేశారు. ఈ అంశంలోనూ చైనా ఆగ్రహంగా ఉంది. తాజాగా అమెరికా నుంచి చైనా తీసుకునే బోయింగ్ విమానాల డెలివరీలను నిలిపివేయాలని ఆ దేశ విమానయాన తయారీ సంస్థలను ఆదేశించింది. చైనా- అమెరికా వాణిజ్య యుద్ధం దెబ్బకు బోయింగ్ పరిస్థితి దారుణంగా మారిందని రిపోర్టులు వస్తోన్నాయి. ఇప్పటికే ఆ సంస్థ గత కొన్నేళ్లుగా నష్టాల్లో కొనసాగుతోంది. బోయింగ్‌కు చైనా అతిపెద్ద మార్కెట్‌గా ఉంది. వచ్చే 20 ఏళ్లలో ఈ రంగంలో చైనా వాటా 20 శాతంగా ఉండొచ్చని అంచనా.

2018లో బోయింగ్ మొత్తం ఆర్డర్లలో చైనా 25 శాతం వాటాను కలిగి ఉన్నాయి. చైనా తాజా నిర్ణయంతో బోయింగ్ పరిస్థితి అగమ్య గోచరంగా మారింది. ఇటీవల అరుదైన ఖనిజాలు, మాగెట్‌ల ఎగుమతులను చైనా నిలిపివేయడంతో అమెరికా నానా అవస్థలు పడుతోంది.

## ఆఫ్ఘనిస్తాన్, ఫిలిప్పీన్స్‌లలో భూకంపం

ఆఫ్ఘనిస్తాన్: ఆఫ్ఘనిస్తాన్‌లోని హిందూకుష్ ప్రాంతంలో బుధవారం 5.6 తీవ్రతతో భూకంపం సంభవించిందని యూరోపియన్-మెడిటరేనియన్ భూకంప కేంద్రం(ఈఎంఎస్సీ) తెలిపింది. దాదాపు 1,08,000 జనాభా కలిగిన బాగ్లాన్ నగరానికి తూర్పున 164 కి.మీ దూరంలో, 121 కి.మీ లోతులో భూకంప కేంద్రం ఉందని ఈఎంఎస్సీ తెలిపింది. మొదట 6.4 తీవ్రతతో భూకంపం సంభవించినట్లు ఈఎంఎస్సీ నివేదించింది. మరోవైపు దక్షిణ ఫిలిప్పీన్స్‌లో కూడా 5.6 తీవ్రతతో మరో భూకంపం సంభవించిందని యునైటెడ్ స్టేట్స్ జియోలాజికల్ సర్వే (యుఎస్జీఎస్) తెలిపింది. ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టం జరిగినట్లు ఇప్పటివరకు సమాచారం లేదని పేర్కొంది. మిండానావో ద్వీపం తీరంలో భూకంపం 30 కిలోమీటర్ల లోతులో ఉందని యుఎస్జీఎస్ తెలిపింది. ఫిలిప్పీన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ అగ్నిపర్వత శాస్త్రం, భూకంప శాస్త్రం మైతుమ్ పట్టణానికి నైరుతి దిశలో 43 కిలోమీటర్ల దూరంలో భూకంప కేంద్రాన్ని గుర్తించింది. భూకంపం వల్ల గణనీయమైన నష్టం జరగలేదని స్థానిక అధికారులు ఎఎఫ్పీకి తెలిపారు. భారత్ లోని ఢిల్లీలో కూడా భూప్రకంపనలు సంభవించాయని తెలుస్తోంది.

## జమ్మూ కాశ్మీర్‌కు అతి త్వరలో రాష్ట్ర హోదా పునరుద్ధరణ



శ్రీనగర్ : జమ్మూ కాశ్మీర్‌కు రాష్ట్ర ప్రతిపత్తి పునరుద్ధరణ అతి త్వరలో జరుగుతుందని తాను ఆశిస్తున్నట్లు ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా మంగళవారం తెలియజేశారు. పుల్వామా జిల్లాలో ఒక వంతెనను ప్రారంభించిన అనంతరం ఒమర్ అబ్దుల్లా విలేకరులతో మాట్లాడారు. 'తగిన సమయం ఆసన్నమైందని భావిస్తున్నాం, అసెంబ్లీ ఎన్నికల దరిమిలా ఆరు మాసాలు గడిచాయి. (కేంద్ర హోమ్ శాఖ మంత్రి) అమిత్ షా ఇక్కడికి వచ్చారు, ఆయనతో నేను విడిగా భేటీ అయ్యాను, సంతృప్తికరంగా సాగింది%ౌ% జెకెకు త్వరలో రాష్ట్ర హోదా లభిస్తుందని ఇప్పటికీ ఆశిస్తున్నాను' అని ఒమర్ చెప్పారు. వక్ఫ్ సవరణ చట్టంపై చర్చను అధికార పార్టీ అడ్డుకుందన్న ప్రతిపక్షాల ఆరోపణపై సిఎం స్పందిస్తూ, బిల్లును పార్లమెంట్ ఆమోదించినందున వాయిదా తీర్మానాన్ని అనుమతించజాలమని స్పష్టం చేశారు. 'చివరి రోజు స్పీకర్ సర్వ స్పష్టం చేశారు. సభ్యులు వాయిదా తీర్మానాన్నిన తీసుకురావడం బహుశా పొరపాటు అయి ఉంటుంది. జెకె ప్రభుత్వ పనులపై చర్చకు మాత్రమే వాయిదా తీర్మానాన్ని తీసుకురావాలి, ప్రభుత్వం స్పందించవలసి ఉంటుంది. వక్ఫ్ బిల్లును మేము తీసుకురానందున ఆ వాయిదా తీర్మానాన్ని ఆమోదించి ఉంటే మేము ఎలా స్పందించి ఉండేవారం చెప్పండి. దానిని కేంద్రం పార్లమెంట్‌లో ఆమోదించింది' అని ఒమర్ పేర్కొన్నారు. అసెంబ్లీలో వేరే నిబంధనల కింద ఒక తీర్మానాన్ని అనుమతించి ఉండవచ్చు. అయితే, అది ఇప్పటికే ఆమోదముద్ర పొందింది. నేషనల్ కాన్ఫరెన్స్ సహా అనేక పార్టీలు సుప్రీం కోర్టును ఆశ్రయించి, కోర్టుకు తమ అభిప్రాయాలు నివేదించాయి. ఇప్పుడు ఎస్‌సి ఏమి చెబుతుందో చూస్తాం' అని ఆయన తెలిపారు. వంతెన ప్రారంభంపై ఒమర్ వ్యాఖ్యానిస్తూ, 2014 వరదలకు కొట్టుకుపోయిన 11 ఏళ్ల తరువాత దక్షిణ కాశ్మీర్‌లో చరార్ ఎ షరీఫ్‌ను అనుసంధానించే వంతెనను తిరిగి నిర్మించవలసిరావడం దురదృష్టకరమని అన్నారు.

## హార్వర్డ్ యూనివర్శిటీకి నిధుల నిలిపివేత




బోస్టన్ : అమెరికా అధ్యక్షుడు ట్రంప్ డిమాండ్లను ధిక్కరించినందుకు హార్వర్డ్ యూనివర్శిటీకి దాదాపు 230 కోట్ల డాలర్ల ఫెడరల్ నిధులను నిలిపివేసినట్లు అమెరికా విద్యా శాఖ ప్రకటించింది. భిన్నత్వం, సమానత్వం, అందరినీ కలుపుకుని పోవడం వంటి కార్యక్రమాలను ఆపివేయాలని అమెరికా డిమాండ్ చేసింది. అయితే ఆ డిమాండ్లను అంగీకరించని యూనివర్శిటీ యాజమాన్యం వీటిపై పోరాడాలని నిర్ణయించింది. ఇందుకు సంబంధించి కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చింది. యూదు వ్యతిరేక వాదంతో ట్రంప్ ప్రభుత్వం చేసే డిమాండ్లను అంగీకరించేది లేదని స్పష్టం చేసింది. దీనివల్ల దాదాపు 900కోట్ల డాలర్ల మేరకు వర్శిటీ నిధులు ముప్పులో పడ్డాయి. యూనివర్శిటీలో యూదు వ్యతిరేక నిరసనలను కట్టడి చేయాలని, అలాగే మెరిట్ ప్రాతిపదికన ఇచ్చే ప్రవేశాలను ఆపివేయాలని, నియామక విధానాలను కూడా సవరించుకోవాలని ఇలా పలు డిమాండ్లు చేసింది. భిన్నత్వం లేదా వైవిధ్యతపై తమ అభిప్రాయాలు పంచుకోవాలని కోరింది. పాలస్తీనా అనుకూల ఆందోళనకారులను ధరిస్తున్న ఫేస్‌మాస్క్‌లను నిషేధించాలని, నిరసనల సమయంలో యూనివర్శిటీ భవనాలను ఆక్రమించిన విద్యార్థులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేసింది. అయితే వైట్‌హౌస్ చేస్తున్న డిమాండ్లు యూనివర్శిటీకి హక్కులకు సంబంధించిన మొదటి సవరణను ఉల్లంఘిస్తున్నాయని హార్వర్డ్ అధ్యక్షుడు అలాన్ గార్బర్ విమర్శించారు. ఈ మేరకు ఆయన ఒక లేఖ విడుదల చేశారు. టైటిల్ 4 కింద ప్రభుత్వానికి గల చట్టబద్ధమైన పరిమితులను అతిక్రమిస్తున్నాయని పేర్కొన్నారు. మతం, రంగు, లేదా జాతిని బట్టి విద్యార్థుల పట్ల వివక్ష ప్రదర్శించరాదని టైటిల్ 4 పేర్కొంటోంది

## రాబర్ట్ వాద్రాను ప్రశ్నించిన ఇడి



న్యూఢిల్లీ : హర్యానా భూములకు సంబంధించిన మనీ లాండరింగ్ కేసులో వాణిజ్యవేత్త, లోక్‌సభలోని ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ బావగారు రాబర్ట్ వాద్రాను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) మంగళవారం ప్రశ్నించినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. తనను ఇడి సమన్ చేయడాన్ని 'రాజకీయ కక్షపూరితం'గా వాద్రా ఆక్షేపిస్తూ, ఇంతకుముందు ఇడి ప్రశ్నించినప్పుడు తాను గంటల తరబడి సంస్థ ముందు కూర్చున్నానని, వేలాది పేజీలు పంచుకున్నానని, కానీ ఇప్పటికీ ఆ సంస్థ తనపై కేసులు రేకెత్తిస్తోందని ఆరోపించారు. 56 ఏళ్ల వాద్రా మధ్య ఢిల్లీలో సుజన్ సింగ్ పార్క్ ప్రాంతంలోని తన నివాసం నుంచి రెండు కిలోమీటర్ల దూరంలో ఎపిజె కలామ్ రోడ్‌లోని ఇడి ప్రధాన కార్యాలయానికి నడుస్తూ వెళ్లారు. ఇడి కార్యాలయానికి వెళుతూ దారిలో విలేకరులతో వాద్రా మాట్లాడుతూ, 'ఇది రాజకీయ కక్ష తప్ప వేరేమీ కాదు. మైనారిటీల కోసం నేను మాట్లాడినప్పుడల్లా వారు నన్ను నిలువరించే ప్రయత్నం చేస్తారు, మమ్మల్ని అణగదొక్కుతారు%ౌ% వారు పార్లమెంట్‌లో రాహుల్ (గాంధీ)ని కూడా నిలువరించే ప్రయత్నం చేశారు. ఇది సంస్థలను దుర్వినియోగం చేయడమే, ఇది రాజకీయ కక్షే' అని ఆరోపించారు. 'గతంలో వలె వారితో నేను సహకరిస్తాను' అని వాద్రా చెప్పారు. వాద్రాను మొదట ఈ కేసులో ఈ నెల 8న సమన్ చేసినట్లు, కానీ ఆయన విచారణకు రాకుండా సరికొత్త తేదీని కోరినట్లు ఆ వర్గాలు తెలిపాయి. కేరళ వయనాడ్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న కాంగ్రెస్ ఎంపి ప్రియాంక గాంధీ వాద్రా భర్త అయిన రాబర్ట్ వాద్రాపై దర్యాప్తు హర్యానా శికోహ్‌పూర్‌లోని ఒక భూముల ఒప్పందంతో ముడిపడినది. దర్యాప్తు 2008 ఫిబ్రవరిలో ఒక భూముల ఒప్పందానికి సంబంధించినది. వాద్రా ఆధ్వర్యంలోని స్కైలైట్ హాస్పిటాలిటీ ప్రైవేట్ లిమిటెడ్ రూ. 7.5 కోట్ల ధరకు ఓంకారేశ్వర్ ప్రాపర్టీస్ సంస్థ నుంచి గురుగ్రామ్‌లోని శికోహ్‌పూర్‌లో 3.5 ఎకరాల స్థలం కొనుగోలుకు సంబంధించినది ఆ ఒప్పందం. ఆ భూమి మార్పు కొన్ని గంటల్లోనే జరిగిందనే ఆరోపణ వచ్చింది. హర్యానా పోలీసులు 2018లో ఆ ఒప్పందంపై ఒక కేసు దాఖలు చేశారు. ఇడి మనీ లాండరింగ్ నిరోధక చట్టం (పిఎంఎల్ఎ) కింద ఆయన వ్యాలాన్ని నమోదు చేస్తుందని అధికార వర్గాలు తెలియజేశాయి. వేరే మనీ లాండరింగ్ కేసులో ఇడి వాద్రాను అనేక సార్లు ప్రశ్నించింది.

## అమెరికాలో రోడ్డు ప్రమాదం తెలుగు విద్యార్థిని పరిస్థితి విషమం



టెక్సాస్: అమెరికా టెక్సాస్‌లోని డెంటన్ నగరంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు తెలుగు విద్యార్థినిలు తీవ్రంగా గాయపడగా, వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. ఈ ఘటన గత శనివారం తెల్లవారుజామున జరిగింది. ఎన్.బోనీ బ్రే స్ట్రీ డబ్ల్యు. యూనివర్శిటీ డ్రైవ్ సమీపంలో ఈ ప్రమాదం జరిగినట్టు తెలుస్తుంది. ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు జిల్లాకు చెందిన దీప్తి వంగవోలు, ఆమె స్నేహితురాలు కలిసి గత శనివారం తెల్లవారుజామున కాలినడకన ఇంటికి చేరుకోబోతుండగా, వేగంగా వచ్చిన గుర్తు తెలియని వాహనం వారిద్దరినీ ఢీకొట్టింది. వెంటనే ఆ వాహనం డ్రైవర్ అక్కడి నుంచి పారిపోయాడు. దీప్తి తలకు లోతైన గాయం అయిందని, ఆమెకు శస్త్ర చికిత్స జరుగుతోందని స్థానిక మీడియా తెలిపింది. మరో విద్యార్థిని కూడా తీవ్రంగా గాయపడిందని అయితే ఆమెకు ప్రాణాపాయం లేదని అమెరికా మీడియా నివేదికలు తెలిపాయి. డెంటన్ పోలీసులు ఈ హిట్ అండ్ రన్ ఘటనపై దర్యాప్తు చేపట్టారు. పరారీలో ఉన్న డ్రైవర్‌ను, ప్రమాదానికి కారణమైన వాహనాన్ని గుర్తించడానికి ప్రజల సహాయం కోరుతూ అధికారులు ప్రకటన విడుదల చేశారు..

## సోనియా, రాహుల్ పై ఇడి ఛార్జిషీట్



న్యూఢిల్లీ : నేషనల్ హెరాల్డ్ మనీలాండరింగ్ కేసులో కాంగ్రెస్ ఎంపీలు సోనియాగాంధీ, రా హుల్ గాంధీలపై ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ మంగళవారం చార్జీషీటు దాఖలు చేసింది. కాంగ్రెస్ ఓవర్ సీస్ యూనిట్ చీఫ్ శామ్ పి ట్రోడా, సుమన్ దూబే తో సహా మరికొందరు ముఖ్యనేతల పేర్లను కూడా చార్జిషీటులో పే ర్కొంది. సోనియా, రాహుల్, ఇతర నాయకులు, యంగ్ ఇండియన్ అనే ప్రైవేటు కంపెనీతో సహా పలువురు ప్రముఖ రాజకీయ నాయకులు మనీలాండరింగ్ కు పాల్పడ్డారని, నేరపూరిత కుట్ర పన్నారని ఫిర్యాదులో ఆరోపించింది. కేసు తదుపరి విచారణను ఏప్రిల్ 25వ తేదీ చేపట్టనున్నట్లు స్పెషల్ కోర్టుతెలిపింది. ఈడీ చర్య పై కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా స్పందించింది. కేంద్రప్రభుత్వం కక్షపూరిత రాజకీయాలకు పాల్పడుతోందని పార్టీ సీనియర్ నేత జైరాం రమేశ్ ఆరోపించారు. ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షా ప్రతిపక్ష నాయకులను బెదిరించడానికి ప్రభుత్వ ఏజెన్సీలను వాడుకుంటున్నారని ఆయన దుయ్యబట్టారు. ఏప్రిల్ 11న ఈడీ ఢిల్లీ, ముంబై లక్నోలోని పలు ఆస్తుల రిజిస్ట్రార్‌లకు నోటీసులు జారీ చేసింది. అసోసియే ట్ జర్నల్స్ లిమిటెడ్‌కు చెందిన ఆస్తులు ఇవి. వీటిని యంగ్ ఇండియన్ లిమిటెడ్ సంస్థ సేకరించింది. ఈ కంపెనీ ముఖ్యంగా సోనియాగాంధీ, రాహుల్ గాంధీల యాజమాన్యంలో ఉంది. అసోసియేట్ జర్నల్స్ లిమిటెడ్ కు చెందిన ఈ ఆస్తుల విలువ 988 కోట్ల రూపాయలు. మనీలాండరింగ్ పాల్పడడం ద్వారా ఈ ఆస్తులు సేకరించినట్లు దర్యాప్తులో తేలిందని ఈడీ పేర్కొంది. కాగా ఒక అడ్జుడికేటింగ్ అథారిటీ ఆస్తుల అటాచ్ మెంట్ ను ధ్రువీకరించిన తర్వాత ఈడీ ఈ చర్యలు ప్రారంభించింది.

## ఢిల్లీ, ముంబయి రెడ్ జోన్‌లో ఉన్నాయి:

కాలుష్యం విషయంలో ఢిల్లీ, ముంబయి రెడ్ జోన్‌లో ఉన్నాయని, దేశ రాజధానిలో మూడు రోజుల ఉంటే అనారోగ్యం పాలవడం ఖాయమని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. పరిస్థితి ఇదేవిధంగా కొనసాగిత దేశ రాజధానిలో నివసించే ప్రజల ఆయుర్దాయం పది సంవత్సరాలు తగ్గుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలు ఇప్పటికైనా శిలాజ ఇంధనాల వాడకాన్ని తగ్గించాలని మంత్రిర సూచించారు. రాష్ట్రాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు, ఆర్థిక వ్యవస్థకుఇచ్చే ప్రాధాన్యాన్ని పర్యావరణానికి కూడా ఇవ్వాలనే అభిప్రాయాన్ని గడ్కరీ వ్యక్తం చేశారు. కాలుష్యానికి పెట్రోల్, డీజెల్ ప్రధాన కారణమని ఆయన అన్నారు. వాహనాల్లో ఉపయోగించే ఇంధనంలో మార్పు అవసరమని కేంద్ర మంత్రి ఉద్ఘాటించారు. భారత్ సుమారు రూ. 22 లక్షల కోట్లు విలువ చేసే శిలాజ ఇంధనాలను దిగుమతి చేసుకుంటున్నదని ఆయన గుర్తు చేశారు. వాటికి ప్రత్యామ్నాయ ఇంధనాలను వినియోగించవలసిన సమయం ఆసన్నమైందని గడ్కరీ అన్నారు. 5 ట్రిలియిన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యంగా భారత్ ముందుకు సాగుతోందని మంత్రి తెలిపారు.

## దారుణం.. వెంటిలేటర్‌పై ఉన్న ఎయిర్ హోస్టెస్‌పై లైంగిక దాడి

వెంటిలేటర్‌పై ఉన్న ఎయిర్ హోస్టెస్‌పై లైంగిక దాడి పాల్పడ్డ దారుణ సంఘటన హర్యానాలో చోటుచేసుకుంది. గురుగ్రామ్‌లోని ఒక ప్రైవేట్ ఆసుపత్రి సిబ్బంది.. ఐసియులో వెంటిలేటర్‌లో ఉన్న ఎయిర్ హోస్టెస్ పై లైంగిక దాడికి పాల్పడ్డారని పోలీసులు మంగళవారం తెలిపారు. 46 ఏళ్ల మహిళ తాను బస చేసిన హోటల్‌లోని స్విమ్మింగ్ పూల్ లో ఈత కొట్టిన తర్వాత అస్వస్థతకు గురవడంతో ఏప్రిల్ 5న బాధితురాలు గురుగ్రామ్ ఆసుపత్రిలో చేరిందని అధికారులు తెలిపారు. నిందితుడిని గుర్తించడానికి ఆసుపత్రిలోని సీసీటీవీ ఫుటేజ్‌లను పరిశీలిస్తున్నామని పోలీసులు తెలిపారు. ఏప్రిల్ 13వ తేదీ ఆదివారం డిశ్చార్జ్ అయిన బాధితురాలు తన భర్తకు జరిగిన విషయం చెప్పి పోలీసులకు ఫిర్యాదు చేసిది. "ఏప్రిల్ 6న, నేను వెంటిలేటర్‌లో ఉన్నప్పుడు కొంతమంది ఆసుపత్రి సిబ్బంది నాపై లైంగిక దాడి చేశారు" అని ఆమె ఫిర్యాదులో వెల్లడించింది. ఎయిర్ హోస్టెస్ ఫిర్యాదు ఆధారంగా.. సోమవారం ఈ ఘటనపై ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. దీనిపై గురుగ్రామ్ పోలీసు అధికారి మాట్లాడుతూ.. "బాధితురాలి వాంగ్మూలాన్ని కోర్టులో మేజిస్ట్రేట్ ముందు నమోదు చేశాము.

# నమ్ముకున్న సిద్ధాంతాన్ని వదులుకోవద్దు

- మీడియా వాస్తవాలను ప్రతిబింబించాలి
- షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"
- ఉత్తమ జర్నలిస్టు అవార్డులు అందుకున్న ఎండి ఖాజాపాషా (కేపీ), సత్యనారాయణలకు సన్మానం
- అవార్డులు షాద్ నగర్ కే గర్వకారణం
- ఎన్నో అక్రమ కేసులు ఎదుర్కొని జైలు పాలైనా కలాన్ని వీడని యోధులు
- జర్నలిస్టు కెపి, సత్యనారాయణ లను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుభాకాంక్షలు తెలిపిన శ్రేణులు
- జర్నలిస్ట్ శంకర్ రూపొందించిన ప్రత్యేక పాటలు ఆవిష్కరణ





మనం చేస్తున్న వృత్తిలో ఎన్ని అవంతరాలు ఇబ్బందులు ఎదురైనా నమ్ముకున్న సిద్ధాంతాలను విడనాడకూడదని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సూచించారు. గురువారం షాద్ నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్థానిక సీనియర్ జర్నలిస్టులు ఎండి ఖాజాపాషా (కేపీ), మిద్దెల సత్యనారాయణలు రాష్ట్రస్థాయి ఉత్తమ జర్నలిస్టు అవార్డులను సుప్రీంకోర్టు మాజీ చీఫ్ జస్టిస్ ఎన్వి రమణ చేతుల మీదుగా విజయవాడలో అందుకున్న సందర్భంగా వారిని ఎమ్మెల్యే శంకర్ ఘనంగా సన్మానించారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి శాలువాలతో సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ చేస్తున్న జర్నలిస్టు వృత్తిలో ఎన్నో అవంతరాలు ఎదురవుతాయని గతంలో ఎన్నో ఇబ్బందులు జర్నలిస్టుల సంబంధించి కళ్లారా చూసామని ఎమ్మెల్యే గుర్తు చేశారు. ఎన్ని అవంతరాలు ఎదురైనా సరే నమ్ముకున్న సిద్ధాంతాలను విడనాడకుండా సమాచారమే పరమావధిగా భావించి ప్రజలకు ఎన్నో రకాల సేవలు అందించిన ఘనత సీనియర్ జర్నలిస్టులు కేపీ, సత్యములదని అన్నారు. వృత్తి నిర్వహణలో భాగంగా ఎన్నో అక్రమ కేసులు, జైలు జీవితం కూడా జర్నలిస్టు అనుభవించారని అవేవీ నిలబడలేదని గుర్తు చేశారు. చేస్తున్న వృత్తిలో భాగంగా రాస్తున్న వాస్తవాలు కఠోర నిజాలు కొంతమంది జీర్ణించుకోలేరని ఆక్రమంలో అక్రమ కేసులు పెడతారని గుర్తు చేశారు. కొందరు పైసాచిగా ఆనందం కోసం జర్నలిస్టులపై ఇంకా అక్రమ కేసులు పెట్టుకుంటూనే ఉన్నారని వివరించారు. జర్నలిస్టులు వీటికి భయపడకుండా నిజాన్ని నమ్ముకుని పాత్రికేయ వృత్తిలో రాణిస్తూ ఈరోజు రాష్ట్ర స్థాయిలో ఉత్తమ జర్నలిస్టు అవార్డులు అందుకోవడం షాద్ నగర్ నియోజకవర్గానికి గర్వ కారణమని అన్నారు. ఉత్తమ పురస్కారాలు సాక్షాత్తు భారత సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి ఎన్వి రమణ ద్వారా తీసుకోవడం అభినందనీయమని కొనియాడారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీతలను ఘనంగా సన్మానించారు.

**జర్నలిస్ట్ శంకర్ రూపొందించిన పాటలు విడుదల**

షాద్ నగర్ జర్నలిస్ట్ దిర్సనం శంకర్ రూపొందించిన రెండు ప్రత్యేకమైన గీతాలను ఎమ్మెల్యే శంకర్ ఆవిష్కరించారు. సీనియర్ జర్నలిస్ట్ కెపి పై రూపొందించిన పాటతో పాటు ఎమ్మెల్యే శంకర్ పేరిట రూపొందించిన మరో గీతాన్ని కూడా ఆయన ప్రత్యేకంగా ల్యాప్టాప్ ద్వారా ఆవిష్కరించారు. పాటకు సాహిత్యం గొప్పగా రాశారని శంకర్ ను పలువురు అభినందించారు. జర్నలిస్టులుగా ఉంటూ సమాజసేవలో అక్షర సేవలు అందిస్తూ అందరికీ ఆదర్శప్రాయంగా ఉండే జర్నలిస్టులు తన ప్రాంతాల్లో ఉండడం గర్వకారణం అని ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, మాజీ మున్సిపల్ చైర్మన్ విశ్వం, పట్టణ పార్టీ అధ్యక్షుడు చెన్నయ్య, రఘునాయక్, మైనార్టీ నేత ఇబ్రహీం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాలరాజు గౌడ్, మాజీ ఎంపిటిసి భార్గవ్ కుమార్ రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందెమోహన్, జంగారి రవి, కొత్తపేట ఉస్మాన్, తుపాకుల శేఖర్, రాయికల్ శ్రీనివాస్, అనిల్ కుమార్, ముబారక్ ఖాన్, చిన్న, సయ్యద్ ఖదీర్, రంగాపూర్ మహేందర్, పెంటయ్య, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు..

## యాసంగి వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఏపీఎం నరేందర్ కుమార్ మరియు జిన్నారం మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు



జిన్నారం మండల కేంద్రంలో మరియు ఊట్ల గ్రామాల్లో యాసంగి వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు రైతుల పక్షాన నిలుస్తూ రైతులను రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలపాలనదే ప్రభుత్వ లక్ష్యంగా పెట్టుకుందని రైతులందరూ ఈవడ్ల కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్ గారు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దాసరి శ్రీకాంత్ రెడ్డి గారు మండల అధ్యక్షులు వడ్డే కృష్ణ గారు వైస్ ఎంపీపీ గంగు రమేష్. సీసీ సుజాత మేడం బేబీ.మేడం మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు రైతులు పాల్గొన్నారు

## ప్యారా నగర్ నల్లవల్లి డంప్ యార్డ్ కు వ్యతిరేకంగా రిలే నిరాహారదీక్షలు



రిలే నిరాహార దీక్షలో బొంతపల్లి సిజిఆర్ ట్రస్ట్ సభ్యులు ముద్దంగుల కృష్ణ, సత్తారపు శ్రీకాంత్,భయానోళ్ళ దాస్,కొలుకూరి పోచయ్య,ఉప్పరి ఏడుకొండలు రే నిరాహారదీక్షలో కూర్చున్నారు.

గుమ్మడిదల మండల పరిధిలోని ప్యారా నగర్-నల్లవల్లి ప్రాంతాల్లో ప్రతిపాదిత డంప్ యార్డ్ నిర్మాణానికి వ్యతిరేకంగా జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు ఆదివారంతో 71వ రోజుకు చేరుకున్నాయి. స్థానిక ప్రజలు, రైతులు, మహిళలు, యువత పెద్ద ఎత్తున ఈ దీక్షలలో పాల్గొంటూ తమ నిరసనను తెలిపుతున్నారు. నిరసన కార్యక్రమంలోచిమ్ముల గోవర్ధన్ రెడ్డి,కుమార్ గౌడ్, నరసింహారెడ్డి,భాస్కర్ రెడ్డి,మద్ది బాల్రెడ్డి, పోచుగారి మోహన్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, ఆకుల సత్యనారాయణ,ధర్మ రెడ్డి,మోహన్ రెడ్డి, సంజీవరెడ్డి,సూర్యనారాయణ, జె.బాల్ రెడ్డి,ఆంజనేయులు, ప్రతాపరెడ్డి,కే.బాల్ రెడ్డి,వేణుగోపాల్ రెడ్డి,నర్సింలు, రాంరెడ్డి, రాజిరెడ్డి మండల జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

# చేతికొచ్చిన పంట నేలరాలింది

- మామిడి కౌలు రైతు ఆశలు సమాధి
- గాలి వాన దుమారంతో నష్టపోయిన మామిడి రైతు
- దేవునిపల్లిలో 40 ఎకరాల్లో నష్టం
- రూ. 6 లక్షల దాకా నష్టం సంబంధించిన అంటూ మామిడి కౌలు రైతు ఆవేదన
- దేవునిపల్లి స్వప్న అంజన్న ఫామ్స్ లో ఘటన
- ప్రభుత్వం ఆదుకోవాలని ఆవేదన




అకాల నష్టంతో మామిడి రైతుకు అపార నష్టం సంభవించింది.. కోతకు వచ్చిన మామిడి పంట నేలరాలడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు.. చేతికొచ్చిన పంట నేల రాలటంతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజక వర్గం ఫరూక్ నగర్ మండలం దేవునిపల్లి గ్రామంలో నిన్న గాలివాన ద్వారానికి మామిడి రైతుకు పెద్ద నష్టమే సంభవించింది. స్థానికంగా ఉన్న స్వప్న అంజన్న ఫామ్స్ లో 40 ఎకరాల మామిడి తోటలో కాయలన్ని గాలి దుమారానికి నేల రాలిపోయాయని కౌలు రైతు శ్రీనివాస్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. అసలే ఈ ఏడాది తక్కువ పంట కాచిందని ఉన్న కాయలు కూడా మొత్తం నేల రాళ్ళడంతో సుమారు 6 లక్షల రూపాయల వరకు తాను నష్టపోయానని కౌలు రైతు శ్రీనివాస్ గౌడ్ లబోదిబోమంటున్నారు. ప్రకృతి వైపరీత్యం వల్ల జరిగిన ఈ అపార నష్టానికి ప్రభుత్వం కవులు రైతులు ఆదుకోవాలని శ్రీనివాస్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అప్పుసప్పుచేసి తోటను లీజుకు తీసుకున్నానని ఇప్పుడు ప్రకృతి వైపరీత్యాలతో కురిసిన అకాల వర్షాలు, ఈదురుగాలులతో ఆర్థిక నష్టం సంభవించిందని కాయలని నేలరాలిపోయాయని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు. ఉద్యానశాఖ అధికారులు వెంటనే నష్టపోయిన రైతుల వివరాలు సేకరించాలని కోరారు. నష్టపోయిన రైతులకు ప్రభుత్వం పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు..

## ఆడపడుచుల వివాహానికి పుస్తె మట్టెలు అందించడం జిన్నారం మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్



సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం వావిలాల గ్రామంలో బాగానీ లింగం ఇద్దరి కుమార్తెల వివాహాలకు పుస్తె మెట్టెలు అందించిన జిన్నారం మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్. ఆడపడుచుల వివాహాలకు తన తోచిన సహాయం ఎల్లవేళలా అందిస్తానని తెలిపారులిఈ కార్యక్రమంలో కర్ణాకర్ వెంకటేష్ రమేష్ ప్రవీణ్ పాల్గొన్నారు

## మృతి చెందిన కార్మికుడి కుటుంబానికి పరిశ్రమ యాజమాన్యం తో చర్చించి నష్టపరిహారం అందజేత



-ఆనంద్ కృష్ణారెడ్డి కి కృతజ్ఞతలు తెలిపిన కుటుంబ సభ్యులు

ఎంఎస్ ఎన్ పరిశ్రమలో పనిచేస్తూ ఏడాది క్రితం ప్రమాదవశాత్తు మృతి చెందిన శంకర్ రెడ్డి (32) కుటుంబానికి పరిశ్రమ యాజమాన్యం తో చర్చించి బొల్లారం బిజెపి పట్టణ శాఖ అధ్యక్షుడు కెజెఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి నష్టపరిహారం అందించారు. తమ కుటుంబ యజమాని మరణించడంతో నష్టపరిహారం కోసం పరిశ్రమ యాజమాన్యాన్ని సంప్రదించగా సరిగా స్పందించక పోవడంతో ఆరు నెలల క్రితం ఆనంద్ కృష్ణారెడ్డి ని ఆశ్రయించారు. దీంతో ఆయన పరిశ్రమ యాజమాన్యాన్ని ఒప్పించి నష్టపరిహారం కోసం ప్రయత్నం చేశారు. ఎట్టకేలకు యాజమాన్యం వద్ద నుండి 15 లక్షల రూపాయలు మృతుని భార్య సోనియాకు పరిశ్రమ యాజమాన్యం తో పాటు ఆనంద్ కృష్ణారెడ్డి అందజేశారు. ఆ మొత్తాన్ని 6నెలల పాపకు యాభై శాతం, మృతిని తల్లి వెంకటమ్మకు ఇరవై ఐదు శాతం,మృతుని భార్య కు ఇరవై ఐదు శాతం చొప్పున తీసుకునే విధంగా ఒప్పందంతో పరిహారం అందించారు. తమ కుటుంబ యజమాని మృతి చెందిన సంవత్సర కాలం తర్వాత యాజమాన్యంతో చర్చించి తమ కుటుంబానికి న్యాయం చేసిన కెజెఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి కి కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## అవసరాలను తీర్చకుండా ప్రజల్ని ఇబ్బంది పెడితే సహించేది లేదు : ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు.

తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి



కూకట్పల్లి నియోజకవర్గ ప్రజల్ని ఇబ్బంది పెడితే ఉపేక్షించేది లేద నీ కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హెచ్చరించారు. బుధవారం కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంప్ కార్యాలయానికి నియోజకవర్గానికి చెందిన మహిళలు వచ్చి తమ గోడు వెళ్ళబోసుకున్నారు. నియోజకవర్గంలో మంచినీరు అందక చాలా ఇబ్బంది పడుతున్నామని, గత పదేళ్ల కాలంలో మంచినీటికి ఎప్పుడు ఇబ్బంది పడిన దాఖలాలు లేవని, గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు బిందెలతో ఏ విధంగా ఎదురు చూడాల్సిన పరిస్థితి ఉందో ఇప్పుడు అలాగే ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం మంచినీరు సరఫరా చేయక పోగా, తామంతా బోర్లు వేసుకుంటే అవి కూడా తీసుకెళ్లిపోయి అక్రమంగా కేసులు పెట్టి వేధిస్తున్నారని తాము ఎలా బతకాలని విలపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ ప్రజలకు కనీసం మంచినీళ్లు కూడా అందనీయకుండా వారిపై ఈ విధంగా అక్రమంగా కేసులు పెట్టి వేధించడం ఎంతవరకు సమంజసమని వారికి మంచినీరు ఇవ్వక వారు వేసుకున్న బోర్లను తీసుకెళ్లిపోయి కేసులు పెట్టడం విచారకరమన్నారు. అధికారులు, కిందిస్థాయి సిబ్బంది మాత్రం నీళ్ల ట్యాంకులను బయటకు అమ్ముకుంటారని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదే పరంపర కొనసాగితే మంచినీటి సరఫరా కార్యాలయం ముందు పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేయాల్సిన పరిస్థితి వస్తుందని, తక్షణమే ఇటువంటి చర్యలు ఉపసంహరించుకోవాలని, ప్రజలకు ఏమాత్రం ఇబ్బంది కలిగినా ఊరుకునే ప్రసక్తే లేదని మాధవరం కృష్ణారావు హెచ్చరించారు.

## తల్లి తండ్రుల జ్ఞాపకార్థం గా చలివేంద్రం ఏర్పాటు



సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం కానుకుంట గ్రామంలో చలివేంద్రం ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు

తల్లి తండ్రులు కీ%ఌ%శే పోతురాజు నర్సమ్మ %ఌ% బాల నర్సయ్య గారి జ్ఞాపకార్థంగా వారి కుమారుడు సుధాకర్ చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది గత 15 సంవత్సరాలుగా ప్రతి వేసవి కాలంలో ప్రజల దాహార్తిని తీర్చడం జరుగుతుంది . ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పుట్ట నర్సింగ్ రావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జయశంకర్ గౌడ్, నరేందర్ రెడ్డి, బిక్షపతి , మహిపాల్ రెడ్డి,అంజాత్ ఖాన్, బేకు నీలమ్మ, బొడ్డు భవానీ,జుర్రు వెంకటేష్, నర్సింహా రెడ్డి, గడ్డం యాదగిరి, పెంట రెడ్డి, కుమ్మరి వెంకటేష్, రమేష్, గ్రామ పెద్దలు నక్క వెంకటేష్ గౌడ్,బాల్ రెడ్డి, భార్గవ చారి తదితరులు పాల్గొన్నారు

## బాధ్యతలు స్వీకరించిన ఎమ్మార్వో మల్లయ్య...

నిజామాబాద్ జిల్లా ఏర్గట్ల మండలంలోని బదిలీపై వచ్చిన ఎమ్మార్వో కు స్వాగతం పలికారు. ఆయనని శాలువాతో సత్కరించి ఆహ్వానం పలికారు. ఆయన చాంబర్లో బాధ్యతలు స్వీకరించిన తహసిల్దార్ జె మల్లయ్య గారిని ఎమ్మార్వో సహ ఉద్యోగులు శుభాకాంక్షలు తెలిపి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలోని ఎమ్మార్వో తో పాటు అధికారులు ఉన్నారు.



# అవసరాలను తీర్చకుండా ప్రజల్ని ఇబ్బంది పెడితే సహించేది లేదు

-ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు.



తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి

కూకట్పల్లి నియోజకవర్గ ప్రజల్ని ఇబ్బంది పెడితే ఉపేక్షించేది లేద నీ కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హెచ్చరించారు. బుధవారం కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంప్ కార్యాలయానికి నియోజకవర్గానికి చెందిన మహిళలు వచ్చి తమ గోడు వెళ్ళబోసుకున్నారు. నియోజకవర్గంలో మంచినీరు అందక చాలా ఇబ్బంది పడుతున్నామని, గత పదేళ్ల కాలంలో మంచినీటికి ఎప్పుడు ఇబ్బంది పడిన దాఖలాలు లేవని, గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు బిందెలతో ఏ విధంగా ఎదురు చూడాల్సిన పరిస్థితి ఉందో ఇప్పుడు అలాగే ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం మంచినీరు సరఫరా చేయక పోగా, తామంతా బోర్లు వేసుకుంటే అవి కూడా తీసుకెళ్లిపోయి అక్రమంగా కేసులు పెట్టి వేధిస్తున్నారని తాము ఎలా బతకాలని విలపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ ప్రజలకు కనీసం మంచినీళ్లు కూడా అందనీయకుండా వారిపై ఈ విధంగా అక్రమంగా కేసులు పెట్టి వేధించడం ఎంతవరకు సమంజసమని వారికి మంచినీరు ఇవ్వక వారు వేసుకున్న బోర్లను తీసుకెళ్లిపోయి కేసులు పెట్టడం విచారకరమన్నారు. అధికారులు, కిందిస్థాయి సిబ్బంది మాత్రం నీళ్ల ట్యాంకులను బయటకు అమ్ముకుంటారని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదే పరంపర కొనసాగితే మంచినీటి సరఫరా కార్యాలయం ముందు పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేయాల్సిన పరిస్థితి వస్తుందని, తక్షణమే ఇటువంటి చర్యలు ఉపసంహరించుకోవాలని, ప్రజలకు ఏమాత్రం ఇబ్బంది కలిగినా ఊరుకునే ప్రసక్తే లేదని మాధవరం కృష్ణారావు హెచ్చరించారు.

## ఆపన్న హస్తంలో ముఖ్యమంత్రి సహాయ నిధి... పీఏసీ ఛైర్మన్ అరికెపూడి గాంధీ



తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి

నిరుపేదలకు ఆపన్న హస్తంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ఆదుకుంటుందని పీఏసీ ఛైర్మన్ అరికెపూడి గాంధీ పేర్కొన్నారు. ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని మహంకాళి నగర్ కాలనీకి చెందిన మడపతి దివ్యకి అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకొనగా ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రెండు లక్షల డెబ్బై ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయానికి సంబందించిన మంజూరి పత్రాన్ని బాధిత కుటుంబానికి ఆరెకపూడి గాంధీ బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఛైర్మన్ గాంధీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు గొప్ప వరం అని ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటున్నదని, అనారోగ్యంకు గురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు , అభాగ్యులకు అండగా నిలుస్తూ ఆర్థిక భరోసా నిస్తుందని తెలియచేశార. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీను పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## రాందేవ్ ఆసుపత్రికి ఆదరణ ఫౌండేషన్ ఎక్సలెన్స్ అవార్డు ప్రధానం...





తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి

ఆదరణ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో 22వ వార్షికోత్సవ సందర్భంగా ఎక్సలెన్స్ అవార్డ్స్ లో భాగంగా రాందేవ్రావు ఆసుపత్రి మెడికల్ డైరెక్టర్ డాక్టర్ కె. కమలాకర్ ని ఈ సంవత్సరం ఎక్సలెన్స్ అవార్డును ఆదరణ ఫౌండేషన్ వారు ప్రకటించారు. ఈ అవార్డు కొరకు వ్యవస్థాపక అధ్యక్షులు రఘునాథ్ బాబు, రేఖి థెరపీ గ్రాండ్ మాస్టర్ లక్ష్మి కమలాకర్ ని, ఆసుపత్రి సీనియర్ మేనేజర్ కల్పనని ఈ అవార్డు ను ప్రధానం చేయడం చాలా ఆనందం గా ఉందని తెలిపారు. అత్యంత అనుభవం కలిగిన వైద్య రంగం లో 50 సంవత్సరాల అనుభవం కలిగిన,దేశ రక్షణ లో 30 సంవత్సరాల తమ జీవితాలను త్యాగం చేసిన కమలాకర్, ఆర్మీ నుండి రిటైర్ అయ్యాక రాందేవ్రావు చారిటబుల్ ఆసుపత్రి అభివృద్ధి లో తన అనుభవన్ని రంగరించి, రాందేవ్రావు ఆసుపత్రి ని మరింత ముందుకు తీసుకెళ్లడం లో, తద్వారా సమాజాన్ని సేవ చెయడం లో ముందుంటారు. నిరాడంబరుడు, వినయశీలి అత్యంత క్రమశిక్షణ కలిగిన, ఆదర్శవంతమైన నాయకున్ని సత్కరించుకోవడం ఆదరణ ఫౌండేషన్ భాగ్యంగా భావిస్తుంద నీ నిర్వాహకులు తెలియజేశారు.

## రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఫోటో నావెనుక భాగం ఆనించి కూర్చోవడం యాదృచ్ఛికంగా జరిగింది...

-దానికి క్షమాపణ చెప్పాలని కొందరు చోటా నాయకులు మాట్లాడడం బాధాకరం...

-భారతరత్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి ఘన నివాళి...

-కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్



తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి

అంబేద్కర్ జయంతి సందర్భంగా నిర్వహించిన ర్యాలీలో నేను అంబేద్కర్ ఫోటోకు నావెనుక భాగం ఆనించి కూర్చున్నానని దానికి క్షమాపణ చెప్పాలని కొందరు చోటా నాయకులు మాట్లాడుతున్నార నీ కానీ ఆసంఘటన కేవలం యాదృచ్ఛికంగా జరిగింది తప్ప కావాలని చేసింది కాదని కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ అన్నారు. అంబేద్కర్ అంటే మాకు చాలా గౌరవం ఆయన ప్రపంచ మేధావి ఆయన మీద మాకు ఎప్పుడు అంతటి గౌరవం ఉంటుం దన్నారు. కానీ ఏదో యాదృచ్ఛికంగా జరిగిన సంఘటనను కొందరు కావాలని రాజకీయ ప్రయోజనాల కోసం పెద్దది చేస్తున్నారనీ ఇది మంచి పద్ధతి కాదని పేర్కొన్నారు. అంబేద్కర్ పేరు చెప్పుకొని ప్రయోజనాలు పొందే ఈ చోటా నాయకులు అంబేద్కర్ గురించి గానీ, దళిత జాతి అభివృద్ధి గురించి గానీ చేసిన పనేంటో ఎవరికి తెలియదు, కేవలం అంబేద్కర్ పేరుతో మొసలి కన్నీరు కార్చడమే అన్నారు. గతంలో 2009లోనే నేను నా సొంత నిధులతో లింగంపల్లి నియోజకవర్గంలో అంబేద్కర్ విగ్రహాన్ని పూర్తిస్థాయిలో గొప్పగా ఏర్పాటు చేశాననీ దళిత సోదరులతో కలిసి విగ్రహాన్ని ఆవిష్కరించాననీ, అన్నిటికంటే మేము గత పది రోజులుగా మా పార్టీ తరఫున జై బాపు జైభీమ్ జై సంవిధాన్ అంటూ ఏఐసీసీ పిలుపుమేరకు దేశవ్యాప్తంగా అంబేద్కర్ విగ్రహాలతో ఊరువాడ ఆయన సిద్ధాంతాలను వెలుగెత్తి చాటుతున్నాం అని చెప్పారు. ఆయన రాసిన రాజ్యాంగాన్ని ఎట్టి పరిస్థితుల్లో మార్చబోనీయమని ప్రతిజ్ఞ చేస్తున్నామన్నారు. అంబేద్కర్ లాంటి మహోన్నత వ్యక్తికి క్షమాపణ చెప్పాల్సి వస్తే నేను ఎలాంటి భేషజాలకు వెళ్ళన నీ బండి రమేష్ పేర్కొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి రోజు అంబేద్కర్ నీ తీవ్రంగా అవమానించిన కూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ బండి రమేష్: బిఆర్ఎస్ నేత బొట్టు విష్ణు

తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి రోజు అంబేద్కర్ నీ తీవ్రంగా అవమానించిన కూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ బండి రమేష్ బెశరతుగా క్షమాపణ చెప్పాలని టిఆర్ఎస్ దళిత సంఘం నేత బొట్టు విష్ణు డిమాండ్ చేశారు. కూకట్పల్లి నియోజకవర్గం దయార్గూడ గ్రామంలో దేవుడిలా ప్రతిరోజూ పూజించే మాన్య డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ని కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ తీవ్రంగా అవమానించా రన్నారు. అంబేద్కర్ జయంతి నాడు దాయర్ గూడలో నిర్వహించిన బగ్గీ గుర్రపు బండిలో బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటం ఊరేగింపు చేయగా అక్కడి కాంగ్రెస్ నాయకుల అత్యుత్సాహం బండి రమేష్ అవివేకం తోడై ర్యాలీలోని గుర్రపు బగ్గీలో అంబేద్కర్ చిత్రపటం కనిపించకుండా ఆయన స్థానంలో బండి రమేష్ పెళ్లికొడుకు మాదిరిగా ఎక్కి కూర్చొని కాలుమీద కాలు వేసుకొని ఫోటోలు దిగడం నిస్సందేహంగా అంబేద్కర్ ని అవమానించడమే అని అన్నారు. అణగారిన వర్గాలకు ఆశాజ్యోతిగా నిలిచిన అంబేద్కర్ జయంతి నాడు జై భీమ్ ల సాక్షిగా ఓ అగ్రవర్ణ నాయకుడు దురహంకారంతో పెత్తందారీ పోకడలతో అవమానపరిచినా చూస్తూ ఫోటోలు తీస్తూ సంబరపడ్డ దళిత వర్గాల నాయకులు నిజంగా సిగ్గుతో తలదించుకోవాలనీ దుయ్యబట్టారు. దేశోద్ధారకుల పట్ల ఆయనకున్న అజ్ఞానానికి అద్దం పడుతుందనీ విష్ణు ధ్వజమెత్తారు. ఇంత ఘోర తప్పిదానికి పాల్పడిన బండి రమేష్ తక్షణమే క్షమాపణ చెప్పాలి అంటూ కూకట్పల్లి ఆల్ పార్టీ నాయకులు, దళిత ఐక్య వేదిక వారు కలిసి వచ్చి కూకట్పల్లి వై జంక్షన్ అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి వినతి పత్రాన్ని అందజేసి జరిగిన ఘోర అవమానానికి తక్షణమే బండి రమేష్ బేషరతుగా బహిరంగ క్షమాపణ చెప్పాలని అంత మాత్రమే కాకుండా రమేష్ కి సహకరిస్తూ వత్తాసు పలుకుతున్న దళిత నాయకులు కూడా క్షమాపణలు కోరాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దళిత ఐక్య వేదిక సెంట్రల్ కమిటీ ప్రెసిడెంట్ ఎడ్ల ప్రభాకర్, ఎంఐఎం నాయకులు మహంకాళి శంకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడ్ల కవిత, కూకట్పల్లి నియోజకవర్గ ఎస్సి సెల్ అధ్యక్షులు బొట్టు విష్ణు, బిజెపి నాయకులు శ్రీనివాస్ గౌడ్, ఎలగల సాయి, ఎమ్మార్పీఎస్ ఇంచార్జి ముత్యపాగా శ్రీనివాస్, మాల మహానాడు అధ్యక్షులు పబ్బతి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుపై చెత్త వేసిన వారికి జరిమానా విధించిన కార్పొరేటర్ దొడ్ల...



తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి

ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ ప్రధాన రహదారిలో రోడ్లపై చెత్త వేస్తున్న వారిని గుర్తించి జి.ఎచ్.ఎం.సి అధికారులతో జరిమానా విధించి, ఇంకోసారి చెత్తను రోడ్లపై వేయకూడదని హెచ్చరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ చెత్తను వీధుల్లోనూ, కాలువలోను, చెరువుల్లోనూ, రోడ్లమీద వేయకుండా తడి చెత్త పొడి చెత్త వేరు చేసి చెత్త సేకరించే ఆటోలలో మాత్రమే వేయాలని సూచించారు. కొంతమంది ఆటోలలో వచ్చి ఇక్కడ చెత్తను వేస్తున్నట్లు గుర్తించామని అట్టి వారికి కూడా జరిమానా వేసి మందలిస్తామని అన్నారు. పారిశుధ్య కార్మికులకు సహకరించి, మీ ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకుని రోగాల బారిన పడకుండా చూసుకోవాలని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో పోశెట్టిగౌడ్, మోజెస్, ఎస్.ఆర్.పి నాగేశ్వర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## షిరిడి సాయిబాబా వార్షికోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు



దేవరకద్ర నియోజకవర్గం ఆత్మకూరు శ్రీషిర్డీ సాయిబాబా దేవాలయం లో నిర్వహించిన 25వ వార్షికోత్సవ ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో దేవరకద్ర ఎమ్మెల్యే జి .మధుసూదన్ రెడ్డి సతి సమేతంగా పాల్గొని, స్వామి వారిని దర్శించుకునీ ప్రత్యేక పూజలు చేశారు అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే దంపతులకు శాలువాతో ఘనంగా సన్మానించారు. అర్చకులు స్వామివారి ఆశీర్వచనములు అందించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఛైర్మన్ సీతా దయాకర్ రెడ్డి , టిపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ అరవింద్ కుమార్ రెడ్డి , దేవరకద్ర మార్కెట్ కమిటీ ఛైర్మన్ కథలప్ప కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ అరవింద్ రెడ్డి పెళ్లి రోజు సందర్భంగా ఎమ్మెల్యే దంపతులు సీతా దయాకర్ రెడ్డి తదితర కాంగ్రెస్ నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఘనంగా శ్రీశ్రీ అంబాత్రయ క్షేత్ర పీఠాధిపతి డా.ఆదిత్య పరాశ్రీ స్వామీజీ జన్మదిన వేడుకలు



శ్రీ శ్రీ అంబాత్రయ క్షేత్ర పీఠాధిపతి డాక్టర్ ఆదిత్య పారాశ్రీ స్వామీజీ జన్మదిన వేడుకల సందర్భంగా బుధవారం రోజు మహబూబ్ నగర్ జిల్లా మాజీ మూడ సభ్యులు గురుస్వామి కర్ణం రాజు మరియు దేవరకద్ర మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఆంజనేయులు స్వామివారిని దర్శించుకుని వారికి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమం లో నవీన్ గౌడ్, కిశోర్ గౌడ్ తదితరులు స్వామీజీని ప్రత్యక్షంగా కలసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అంతకు ముందు భక్తులు ఉత్సాహంతో, ఆధ్యాత్మికతతో అంబాత్రయక్షేత్రంలో ప్రత్యేక పూజలు, హెూమాలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

## 28 మంది విద్యార్థులు, 18 మంది విద్యార్థులు గురుకులాకు ఎంపిక

-గురువుకి ఘన సన్మానం



ఒక యువకుని ఆలోచన... తనవంతుగా కొంత సమాజానికి సేవ చేయాలన్న తపన, ముందుకు సాగుదామన్న ఆర్థిక ఇబ్బందులు, తను సంపాదించిన జ్ఞానాన్ని పిల్లలకు అందించాలన్న కోరిక దీంతో ఆ యువకుడు గురుకులాల ప్రవేశ పరీక్షలకు సిద్ధపడుతున్న విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం మొదలుపెట్టారు. చిన్న ఇంటిలో 28 మంది విద్యార్థులు కోచింగ్ ప్రారంభించి, 28 మంది విద్యార్థులలో ఏకంగా 18 మంది విద్యార్థులకు గురుకులాలలో సీట్లు సంపాదించి పెట్టాడు ఆ యువకుడు. అది పెద్ద కోచింగ్ సెంటర్ కాదు, అయినా ఒకే సంవత్సరంలో 18 మంది విద్యార్థులకు గురుకులాలలో ప్రవేశాలు రావడంతో విద్యార్థులు తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ సంఘటన ఎక్కడో కాదు జోగులాంబ గద్వాల జిల్లా ధరూరు మండల కేంద్రం లోని మార్లబీడు గ్రామంలో జరిగింది. వసంత్ కుమార్ అనే యువకునికి కలిగిన ఈ ఆలోచన వల్ల దాదాపుగా 18 మంది విద్యార్థులలో వెలుగు కాంతులు విరజిమ్మయి. బుధవారం మార్లబీడు గ్రామంలోని అంబేద్కర్ చౌక్ దగ్గర లైన్మెన్ లావాన్, భాస్కర్ అనే యువకులు వసంత్ కుమార్ అనే యువకుని శాలువతో సన్మానించారు.

## అసెంబ్లీ ఎన్నికలలో బిజెపికి డిపాజిట్ దక్కదు : ఆర్ఎస్ భారతి



**విల్లివాకం న్యూస్:** నాయనార్ నాగేంద్రన్ ప్రసంగానికి డీఎంకే ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆర్ఎస్ భారతి ఖండన తెలిపారు. ఆయన విడుదల చేసిన ఓ ప్రకటనలో ఇలా పేర్కొన్నారు. మంగళవారం తమిళనాడు అసెంబ్లీలో ఆర్టికల్ 110 ప్రకారం రాష్ట్ర స్వయంప్రతిపత్తికి సంబంధించి ముఖ్యమంత్రి ఎం.కె.స్టాలిన్ కీలక ప్రకటన చేశారు. రాష్ట్ర సంక్షేమాన్ని పట్టించుకోకుండా ఏఐఏడీఎంకే, దాని మిత్రపక్షమైన బీజేపీ వాకౌట్ చేశాయి. దీని ద్వారా ఏఐఏడీఎంకే, బీజేపీ సభ్యులు తమను తాము ఢిల్లీ నియంతృత్వానికి బానిసలుగా చాటుకున్నారు. రాష్ట్ర సంక్షేమం, రాష్ట్ర స్వయంప్రతిపత్తి కోసం డీఎంకే పోరాడినప్పుడల్లా అన్నా కాలం నుంచి డీఎంకే వేర్పాటువాదం గురించి మాట్లాడుతోందని దుష్ప్రచారం చేసేవారు. ఇప్పుడు మోదీ అమిత్ షా తమిళనాడు కొత్త ఏజెంట్ నయనార్ నాగేంద్రన్ కూడా అదే దుష్ప్రచారం చేశారు. రాష్ట్రాలు విభజించాలి అంటూ ప్రధాని వేర్పాటువాదాన్ని ఉసిగొల్పుతున్నారు' అని నయనార్ నాగేంద్రన్ అప్పటి నుంచి ఆయన అన్నాడీఎంకేలో ఉండి అన్నా ప్రాథమిక సిద్ధాంతం కూడా తెలియక మతోన్మాద మనస్తత్వంలో ఉన్నారని తేలింది. రాష్ట్రాలకు అన్ని అధికారాలు ఉంటేనే రాష్ట్రాలు అభివృద్ధి చెందుతాయి.భారతదేశం కూడా బలపడుతుందని ముఖ్యమంత్రి ఎం.కె.స్టాలిన్ మంగళవారం అసెంబ్లీలో చెప్పారంటే ఆయన చిత్తశుద్ధి అర్థమవుతోంది. 2026 అసెంబ్లీ ఎన్నికలలో బిజెపికి డిపాజిట్ దక్కదని తెలిపారు.

## పుచ్చకాయలలో ఎలాంటి రసాయనాలు లేవు




**విల్లివాకం న్యూస్:** పుచ్చకాయలలో ఎలాంటి రసాయనాలు ఇంజెక్ట్ చేయలేదని తేలిందని తమిళనాడు ప్రభుత్వం తెలిపింది. పుచ్చకాయల రంగు, రుచిని మెరుగుపరిచేందుకు రసాయనాలు ఇంజెక్ట్ చేశారంటూ ఆహార భద్రత శాఖ అధికారిపై చర్యలు తీసుకోవాలని చెంగల్పట్టు రైతు సంక్షేమ సంఘం అధ్యక్షుడు వెంకటేషన్ చెన్నై హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అధికారుల తప్పుడు ప్రచారాల వల్ల పుచ్చకాయల విక్రయాలు దెబ్బతిన్నాయని, రైతులు చాలా నష్టపోయారని, తప్పుడు సమాచారం అందజేస్తున్న ఆహార భద్రత శాఖ అధికారి సతీష్‌కుమార్‌తోపాటు ఇతర అధికారులపై చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో కోరారు. ఈ కేసు హైకోర్టులో జస్టిస్ భరత చక్రవర్తి ఎదుట విచారణకు వచ్చింది. ఆ సమయంలో తమిళనాడు ప్రభుత్వం తరఫు న్యాయవాది వివరణ ఇస్తూ.. 'తమిళనాడులో పుచ్చకాయ పండ్లలో ఎలాంటి రసాయనాలు ఇంజెక్ట్ చేయలేదని తేలిందని.. దాని ఆధారంగా ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నామని' వివరించారు. దీనిని రికార్డు చేసిన న్యాయమూర్తి.. పిటిషనర్ చేసిన ఆరోపణలపై వివరణ ఇవ్వాలని ఫుడ్ సేఫ్టీ అధికారి సతీష్ కుమార్ ను ఆదేశిస్తూ.. కేసు విచారణను జూన్ 9కి వాయిదా వేశారు.

## టి.నగర్ కేసరి పాఠశాల విద్యార్థుల ప్రతిభ



**విల్లివాకం న్యూస్:** నేషనల్ మీన్స్ కమ్ - మెరిట్ స్కాలర్ షిప్ (ఎన్ఎంఎంఎస్) పరీక్షా ఫలితాలలో టి.నగర్ కేసరి పాఠశాల విద్యార్థులు ప్రతిభ సాధించారు. గత ఫిబ్రవరి మాసంలో నిర్వహించిన జాతీయ ప్రతిభ ఆధారిత ఉపకార వేతనాల కొరకు నిర్వహించిన పరీక్షలలో కేసరి మహోన్నత పాఠశాల, టి.నగర్ కు చెందిన విద్యార్థులు ఆరుగురు అర్హత సాధించారు. చెన్నై నగరంలో మొత్తం మీద సుమారు 200 ప్రభుత్వ, కార్పొరేషన్, ఎయిడెడ్ పాఠశాలలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు హాజరు అయినప్పటికి కేవలం చెన్నై జిల్లాలో 164 మంది మాత్రమే అర్హత సాధించారు. అందులో తమ పాఠశాల నుంచి ఆరుగురు విద్యార్థిని విద్యార్థులు అర్హత సాధించడం పాఠశాలకు ఎంతో గర్వకారణమని పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగుల గోపాలయ్య పేర్కొన్నారు. ఇందుకు ప్రత్యేకంగా ఒక ప్రణాళిక బద్ధంగా తర్ఫీదు నిచ్చిన ఉపాధ్యాయులు శారద, చందుమతి, లక్ష్మి మరియు శక్తిధర్ లను ప్రధానోపాధ్యాయులు, పాఠశాల కార్యదర్శి కెవస్సి ప్రసాద్ ప్రత్యేకంగా అభినందించారు. వారి కృషి పట్టుదలే ఈ విజయానికి తార్కాణమని పేర్కొన్నారు. అదేవిధంగా జానకి ఉచితంగా విద్యార్థులకు 'మెంటల్ యాటిట్యూడ్ న్యూమరాజికల్ ఎబిలిటీ' ఇత్యాది అంశాలపై చక్కగా ఉచితంగా బోధించడం ఒక నిదర్శనమని వారిని ప్రత్యేకంగా అభినందించారు. ఇందులో అర్హత సాధించిన విద్యార్థులకు ప్రతి సంవత్సరం నెలకి సాలీన రూ. 1,000 ప్రభుత్వం వారి ఉపకార వేతనాలను అందుకోనున్నారు. పరీక్షలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయ బృందము ప్రత్యేకంగా అభినందించారు.

## వైభవంగా గంగమ్మ ఆలయ మహా కుంభాభిషేకం



**వేలూరు న్యూస్:** వేలూరు జిల్లా ఆనకట్ట నియోజకవర్గం పరిధిలోని పోయిగై మోటూరు గ్రామంలో శ్రీ గంగమ్మ ఆలయ అష్ట బంధన మహా కుంభాభిషేకం బుధవారం ఉదయం అతి వైభవంగా జరిగింది ఏ సందర్భంగా ఆలయ నిర్వాహకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు దీపారాధన పుష్పాలంకరణ చేసి అమ్మవారి శిరస్సును విగ్రహంపై ఉంచి ప్రార్థనలు చేశారు జడ్పీ చైర్మన్ బాబు ఆలయ ధర్మకర్త మనోహర్ గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు మధ్యాహ్నం చేశారు

## తిరువళ్లూరు జిల్లా పొన్నేరి ప్రాంతంలో భారీ వర్షం

%-% పోలీసులు విధి నిర్వహణలో అప్రమత్తం



**పొన్నేరి న్యూస్:** తిరువళ్లూరు జిల్లా పొన్నేరి పట్టణంలో గంటకు పైగా ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. ఎండ వేడికి ఇబ్బంది పడుతున్న ప్రజలకు ఈ వర్షం ఊరటను ఇచ్చింది. వర్షం సమయంలో కూడ రోడ్లపైకి వచ్చి నావులను ఆనందంగా ఆస్వాదించారు. వర్షం తీవ్రంగా పడుతున్నప్పటికీ, పోలీసులు తమ విధులను నిర్వర్తించడంలో ఎలాంటి వెనుకడుగు వేయలేదు. ట్రాఫిక్ నియంత్రణతో పాటు ప్రజల భద్రతకు సంబంధించి అన్ని జాగ్రత్తలు తీసుకున్నారు. వారి సేవా మనోభావం స్థానిక ప్రజల్లో మెప్పు పొందింది.

## తారు రోడ్డుపేరు చెప్పి 18.79 లక్షల మోసం

%-% ప్రజలు అధికారులపై చర్యల డిమాండ్



**పొన్నేరి న్యూస్:** తిరువళ్లూరు జిల్లా పొన్నేరి సమీపంలోని అనుపంపట్టు పంచాయతీలో తారు రోడ్డు నిర్మించలేదని తెలిసినా, 18.79 లక్షల రూపాయలు ఖర్చుపెట్టినట్లు తప్పుడు నివేదిక ఇవ్వడం సంచలనం రేపుతోంది. 2019లో నిర్మించిన మట్టి రోడ్డే ఇప్పటికీ వినియోగంలో ఉండగా, అధికారులపై ప్రజలు ఫిర్యాదులు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రజలు డివిజనల్ కమిషనర్ కనిమొళికి ఫిర్యాదు చేశారు. ఎటువంటి చర్యలు తీసుకోకపోతే, ఏప్రిల్ 18న తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ పర్యటన సమయంలో బహిరంగంగా ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.

## గిన్నిస్ రికార్డు సాధించిన చెన్నై విద్యార్థి



**విల్లివాకం న్యూస్:** చెన్నై అన్నానూర్ కి చెందిన పసుమర్తి రవీంద్రబాబు, సుప్రియ దంపతుల ప్రథమ కుమారుడు పి. అశ్విన్ రితేష్, ఏడవ తరగతి సెంట్ వేరీన్ పాఠశాల, అత్తివట్టులో విద్య నభ్యసిస్తున్నాడు. ఈ విద్యార్థి గత సంవత్సరం 1డిసెంబర్, 2024న కీబోర్డ్ ద్వారా గంటలో 1,046 వీడియోలను ఇన్స్టాగ్రామ్ లో అప్లోడ్ చేయడం ద్వారా ఈ ఘనత సాధించారు. ఏప్రిల్ 14న హైదరాబాదులో జరిగిన గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ ప్రతినిధుల సమక్షంలో జోషువా బేతేల్ మ్యూజిక్ స్కూల్ వ్యవస్థాపకులు పాస్టర్ ఆగస్టీన్ దండింగి చేతుల మీదుగా గిన్నిస్ మెడల్, ధ్రువపత్రాన్ని అందుకున్నారు

## ఆరోగ్య రక్షకంగా మారుతున్న సీమ చింతకాయ

- డయాబెటిస్ నుంచి రక్తహీనత వరకు అద్భుత ప్రయోజనాలు!



**అన్నా నగర్ న్యూస్:** ఇప్పటికీ గ్రామాలకే పరిమితమైనట్లుగా భావించే సీమ చింతకాయ, ఇప్పుడు నగరాల్లో కూడా అందుబాటులోకి వచ్చింది. ప్రత్యేకంగా వేసవి కాలంలో మాత్రమే లభించే ఈ చింతకాయలు ఆరోగ్యానికి అమూల్యమైన ఫలంగా నిలుస్తున్నాయి. సీమ చింతకాయలో మెగ్నీషియం, ఐరన్, విటమిన్ %ఛ%, యాంటీ ఆక్సిడెంట్లు, పొటాషియం, ప్రోటీన్స్, కార్బోహైడ్రేట్స్ పుష్కలంగా ఉన్నాయి. వీటిలోని యాంటీ డయాబెటిక్ గుణాలు రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించడంలో సహాయపడతాయి. మధుమేహం ఉన్నవారికి ఇది మంచిది. పైగా, చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడంతో గుండె ఆరోగ్యాన్ని కూడా కాపాడుతుంది. ఇంతేకాదు, రక్తహీనతతో బాధపడేవారికి ఇది ఎంతో ఉపయోగకరంగా నిలుస్తుంది, ఎందుకంటే ఇందులో ఐరన్ మోతాదులు అధికంగా ఉంటాయి. రోజువారీ డైట్‌లో సీమ చింతకాయను చేర్చడం వల్ల ఇమ్యూనిటీ మెరుగవుతుంది, సీజనల్ జబ్బుల నుంచి రక్షణ లభిస్తుంది. తియ్యటి %-% పుల్లపుల్లగా ఉండే రుచి ఈ చింతకాయ ప్రత్యేకత. ఇది ఆరోగ్యానికి మాత్రమే కాదు, రుచికీ గుర్తుగా నిలుస్తోంది.

## "తమిళనాడులో సంకీర్ణ ప్రభుత్వం లేదు" - నైనార్ నాగేంద్రన్ స్పష్టం



**గిండీ న్యూస్:** తమిళనాడు బీజేపీ కొత్త అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన నైనార్ నాగేంద్రన్, మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో బీజేపీ-అన్నాడీఎంకే సంకీర్ణ ప్రభుత్వం లేదని తెలిపారు. కేంద్ర నాయకత్వం నిర్ణయాల మేరకే పొత్తులపై చర్చ జరుగుతుందని చెప్పారు. అన్నామలై తుఫాను అయితే, తాను గాలివాననని వ్యాఖ్యానించిన నాగేంద్రన్, కాంగ్రెస్‌పై భారీ అవినీతి ఆరోపణలు చేశారు. అలాగే, మంత్రి పొన్ముడిపై బీజేపీ మహిళా విభాగం నిరసనకు సిద్ధమవుతుందన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో డీఎంకే డిపాజిట్ కోల్పోతుందని కూడా వ్యాఖ్యానించారు. ఇక ఎడప్పాడి పళనిస్వామి మాత్రం, "బీజేపీతో పొత్తు ఉందని మాత్రమే చెప్పాం, సంకీర్ణం అన్న మాట చెప్పలేదు" అని స్పష్టం చేశారు.

## డీఎంకేను ఓడించేందుకు కూటమి



- తిరుప్పూర్‌లో ఏఐఏడీఎంకే-బీజేపీ నేతల సంయుక్త ప్రకటన

**గిండీ న్యూస్:** తిరుప్పూర్‌లో అన్నాడీఎంకే, బీజేపీ నేతలు సంయుక్తంగా మీడియాతో మాట్లాడుతూ, డీఎంకే ప్రభుత్వాన్ని ఓడించేందుకు కూటమి ఏర్పడిందని ప్రకటించారు. మాజీ ఎమ్మెల్యే గుణశేఖరన్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసన్‌లు మీడియాతో మాట్లాడుతూ, ముఖ్యంగా భయపెట్టే ప్రయత్నాలు అర్థంలేని దుష్ప్రచారం అని ఖండించారు. గుణశేఖరన్ మాట్లాడుతూ, వీడియోలను తప్పుగా ఉపయోగించి కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. ఎడప్పాడి పళనిస్వామిపై నమ్మకాన్ని వ్యక్తం చేస్తూ, ఈసారి కూటమి 200కి పైగా స్థానాలు గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

## గుడ్ ఫ్రైడే రోజున టాస్మాక్ దుకాణాలు మూసివేయాలి: ఎడప్పాడి పళనిస్వామి డిమాండ్



**గిండీ న్యూస్:** ఎఐఎడిఎంకె జనరల్ సెక్రటరీ ఎడప్పాడి పళనిస్వామి విడుదల చేసిన ప్రకటనలో ఇలా పేర్కొన్నారు:"గుడ్ ఫ్రైడే అనేది యేసు క్రీస్తు శిలువపై అనుభవించిన బాధలు మరియు మరణాన్ని జ్ఞాపకం చేసుకునే దినంగా ప్రపంచవ్యాప్తంగా క్రైస్తవులు ప్రతి సంవత్సరం ఈ రోజును సంతాప దినంగా పాటిస్తారు. ఈ సందర్భంగా క్రైస్తవులు చర్చిలలో ఉపవాసం ఉంటూ, ప్రార్థనలు చేస్తూ, యేసు అనుభవించిన బాధలను, సిలువపై ఆయన చేసిన త్యాగాన్ని స్మరిస్తారు. ఈ పవిత్ర రోజున రాష్ట్రంలోని మద్యం దుకాణాలను మూసివేయాలని క్రైస్తవ నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. ఈ ప్రభుత్వం వారి అభ్యర్థనను అంగీకరించి, ఏప్రిల్ 18న (శుక్రవారం) గుడ్ ఫ్రైడే సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా టాస్మాక్ (%జూూూపూజ%) దుకాణాలకు సెలవు ప్రకటించాలని నేను ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తున్నాను."

## ఎడప్పాడి పళనిస్వామి, టీటీవీ దినకరన్‌పై వేసిన కేసు ఉపసంహరణ



**అన్నా నగర్ న్యూస్:** అన్నాడీఎంకే మాజీ నేత టీటీవీ దినకరన్‌పై 2019లో వేసిన కేసును, పార్టీ ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిస్వామి అధికారికంగా వెనక్కి తీసుకున్నారు. 2017లో పార్టీ నుంచి బహిష్కరించబడిన దినకరన్, 2018లో 'అమ్మ మక్కల్ మున్నేట్ర కళగం' అనే కొత్త రాజకీయ పార్టీని స్థాపించారు. ఈ పార్టీ జెండాను నలుపు, తెలుపు, ఎరుపు రంగులతో ఉండి, జయలలిత చిత్రాన్ని ఉపయోగించడం అన్నాడీఎంకే గుర్తులకు సమానంగా ఉందని అభిప్రాయపడిన అప్పటి నాయకులు ఓ.పన్నీర్‌సెల్వం మరియు పళనిస్వామి, దీనిపై కేసు వేయించారు. అన్నాడీఎంకే గుర్తులను, జయలలిత చిత్రాన్ని అనుమతి లేకుండా వినియోగించడాన్ని నిలిపివేయాలని కోరుతూ, రూ. 25 లక్షల నష్టపరిహారం డిమాండ్ చేస్తూ చెన్నై 3వ అదనపు జిల్లా కోర్టులో పిటిషన్ దాఖలైంది. ఈ కేసు ఏడేళ్లుగా న్యాయపరంగా కొనసాగుతున్నప్పటికీ, తాజాగా ఎడప్పాడి పళనిస్వామి తరఫున న్యాయవాది గౌతమ్ కుమార్ ద్వారా కేసు ఉపసంహరణ పత్రాలు దాఖలు చేయడం జరిగింది. దినకరన్ తరఫున న్యాయవాది రాజా సెంథూర్ పాండియన్ హాజరయ్యారు. న్యాయమూర్తి ఆర్.కె.పి. తమిళరసు ఈ అభ్యర్థనను విచారించగా, కేసు అధ్యుతంగా పరిష్కార దశకు చేరుకుంది

## మార్డానీ స్పోర్ట్స్ అసోసియేషన్ యొక్క సాధారణ కమిటీ సమావేశం



**వేలూరు న్యూస్ :** మాజీ శాసనసభ్యుడు టికె రాజా మార్డానీ స్పోర్ట్స్ అసోసియేషన్ తిరుపత్తూర్ జిల్లా స్థాయి జనరల్ కమిటీ సమావేశం. నాయకత్వంలో. మరియు %ఆ.ఖ.=%. కృష్ణన్ సమక్షంలో జరిగింది. తిరుప్పత్తూర్ జిల్లా మార్డాని స్పోర్ట్స్ అసోసియేషన్ జిల్లా అసోసియేషన్ అధిపతిగా %ఆ. =%. జివ్. మోహన్. సలహాదారు. ఆగస్త్య కన్నన్. రాధాకృష్ణన్ జిల్లా కార్యదర్శిగా. జిల్లా కోశాధికారిగా బాలాసుబ్రమణి. మణి జిల్లా ఉపాధ్యక్షుడిగా. జిల్లా డిప్యూటీ సెక్రటరీగా దినేష్. సి. సి. ఎ. పురుషోత్తమన్. ఆర్‌సి చైర్మన్‌గా అరుణ్ కుమార్. జిల్లా సాంకేతిక డైరెక్టర్‌గా మానికందన్. పూవెండన్ మరియు వీరపత్రన్లను జిల్లా బీఫ్గా నియమించారు మహిళల విభాగంలో మార్డాని జిల్లా వైస్ -ఛాన్సలర్‌గా హేమవతి. రుద్ర. ప్రియదర్శిని. దివ్య భారతి. బాధ్యత వహిస్తారు. ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యుడు అబిరామి, అరవిందాన్, శరత్కుమార్ తిరుపత్తూర్ జిల్లాలో మార్డానీ ఆటలకు కోచింగ్ క్యాంప్ వచ్చే నెలలో షెడ్యూల్ చేయబడింది. తీర్మానాలను ఆమోదించడానికి మరియు విద్యార్థులకు శిక్షణ ఇవ్వడానికి ఏర్పాట్లు జరిగాయి

# బాల్కొండలో బడిబాట ప్రారంభం ,



బాల్కొండ ప్రతినిధి
బడిబాట కార్యక్రమంలో భాగంగా బుదవారం బాల్కొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల , ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు బాల్కొండ లోని ఉపాధి హామీ కార్మికులు పనిచేసే చోట మండల విద్యాశాఖ అధికారి బట్టు రాజేశ్వర్ ప్రారంభించారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే అన్ని వసతులు ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్‌కు దీటుగా అన్నిరకాల వసతులు కల్పిస్తున్నదనీ, ప్రైవేట్ పాఠశాలలకు ఆకర్షితులు కావొద్దని, ప్రభుత్వం ప్రతి పేదింటి బిడ్డకూ కార్పొరేట్ విద్యను అందించాలనే లక్ష్యంతో పని చేస్తున్నదనీ ప్రభుత్వం అందిస్తున్నటువంటి విద్యా మౌలిక సదుపాయాలను ఉపయోగించుకోవాలని మండల విద్యాశాఖ అధికారి బట్టు రాజేశ్వర్ తెలిపారు , నేటి నుండి బడిబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, విద్యార్థుల తల్లిదండ్రుల సహకారంతో బడిబాటను విజయవంతం చేస్తామని,ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు కలిగే ప్రయోజనాలను, ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను, తల్లిదండ్రులకు వివరించి అవగాహన కల్పించడం జరిగిందన్నారు , ఈ కార్యక్రమంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు,

# కెసిఆర్,బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం

వేల్పూర్, ప్రతినిధి
నిజామాబాద్ జిల్లా వేల్పూర్ మండల కేంద్రం నుండి పచ్చల నడుకుడ గ్రామం వరకు డబుల్ బీటీ రోడ్డు పనులు పూర్తి కావడంతో మాజీ రోడ్ల భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డికి, మాజీ సీఎం కేసీఆర్ కు టిఆర్ఎస్ నాయకులు క్షీరాభిషేకం చేశారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల శాఖ కార్యదర్శి,ఆర్థిక ఎగ్జిక్యూటివ్ మెంబర్ రేగుల్ల రాములు మాట్లాడుతూ గతంలో గత టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అప్పటి రోడ్లు భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి వేల్పూర్ మండల కేంద్రం నుండి పచ్చాల నడుకుడ వరకు ఉన్న సింగిల్ బీటీ రోడ్డును డబుల్ బిటి రోడ్డు గా 5కోట్ల 88 లక్షల రూపాయలతో మంజూరు ఇప్పించడం జరిగిందని అన్నారు. అప్పట్లోనే రోడ్డు పనులు ప్రారంభించినప్పటికీ ఎలక్షన్లు రావడంతో ఆగిపోయిన రోడ్డు పనులు బుధవారం పూర్తి చేసుకున్నందుకు మంజూరు ఇప్పించిన మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డికి, మాజీ సీఎం కేసీఆర్ కు వేల్పూర్ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాలాభిషేకం చేయడం జరిగిందని అన్నారు. గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో బాల్కొండ నియోజకవర్గంలో కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగిందని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 16 నెలలు గడుస్తున్న బాల్కొండ నియోజకవర్గం లో ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం లేదని అన్నారు. ఇప్పటికైనా గతంలో మాజీ మంత్రి ప్రశాంత్ రెడ్డి కుల సంఘ భవనాలకు ఎస్డిఎఫ్ ద్వారా మంజూరు ఇచ్చిన నిధులను రద్దు చేయడం జరిగిందని ఆ కుల సంఘ సభ్యులు కాంగ్రెస్,టిఆర్ఎస్ అన్ని పార్టీలకు చెందిన వారు ఉంటారని వారికి వెంటనే నిధులు మంజూరు ఇప్పించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు బబ్బూర్ ప్రతాప్, ఆర్థిక ఎగ్జిక్యూటివ్ మెంబర్ రేగుల రాములు, మాజీ ఎంపీటీసీ మొండి మహేష్, తాజా మాజీ కో ఆప్షన్ అజీజ్, నోముల రవీందర్,బి ఆర్ ఎస్ నాయకులు నరేష్ రెడ్డి, సుంకరి రాము, భోజన్న, ప్రసాద్, కమలేష్ తదితరులు పాల్గొన్నారు.



# దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకరరెడ్డి పై బాల్కొండ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు



బాల్కొండ ప్రతినిధి
ఎమ్మెల్యే కొత్త ప్రభాకరరెడ్డి ని అరెస్ట్ చేసి విచారణ జరిపి ఎమ్మెల్యే లను కొనుగోలు చేసి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చాలన్న పారిశ్రామిక వేత్తలు %డ% బిల్డర్ల ను గుర్తించి చట్ట ప్రకారం శిక్షించాలని బుధవారం రోజు బాల్కొండ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన బాల్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గున్నాల వెంకటేష్ గౌడ్, ఈ కార్యక్రమంలో ఈయన తోపాటు జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ చిట్యాల శ్రీనివాస్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# అకాల వర్షం పంట నష్టం

-కన్నీరు పెట్టుకున్న రైతన్న
-రైతులు ఆధైర్య పడద్దంటున్న ఏవో భాస్కర్



ఓదెల ప్రతినిధి
పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం లోని పోత్కపల్లి, శానగొండ, ఇందుర్తి, గూడెం రెవెన్యూ గ్రామ ల పరిధి లో మంగళవారం కురిసిన వర్షానికి వరి పంట నష్టం జరిగినట్లు మండల వ్యవసాయ అధికారి తెలిపారు. బుధవారం మండల వ్యవసాయ అధికారి భాస్కర్ ,వ్యవసాయ విస్తరణ అధికారులు ఆయా గ్రామాల్లో క్షేత్ర స్థాయిలో పర్యటన చేసి రైతులు అధైర్య పడొద్దని , పంట నష్ట రిపోర్ట్ ప్రభుత్వానికి నివేదిక ఇస్తామని తెలిపారు. క్షేత్ర స్థాయి లో వ్యవసాయ విస్తరణ అధికారులు నష్ట పోయిన పంటల ను సందర్శించి ఉన్నత అధికారులకు నివేదిక ఇస్తారని తెలిపారు.

# ఓదెలు శరీర దానం,ప్రతిమ మెడికల్ కాలేజీ కి అప్పగింత

-అభినందనలు తెలిపిన కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత నలిమెల భాస్కర్
ఓదెల ప్రతినిధి



ప్రతిమ మెడికల్ కాలేజీ డీన్,సిఇఒ, ఎనాటమీ హెడ్ సదాశివ ఫౌండేషన్ ప్రతినిధులు వివరాల్లోకి వెళ్తే పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం కొలనూరు గ్రామ నివాసి జీగురు ఓదెలు అనారోగ్యంతో మంగళవారం మరణించారు . తండ్రి ఆశయం మేరకు కుటుంబ సభ్యులు పార్థివ దేహాన్ని ప్రతిమ మెడికల్ కాలేజీ, కరీంనగర్ కు అప్పగింత కు నిర్ణయం తీసుకున్నారు.వారి పార్థీవ దేహాన్ని వారి నివాసంలో సదాశయ ఫౌండేషన్ ,లయన్స్ క్లబ్ సుల్తానాబాద్ ఆధ్వర్యంలో ప్రతిమ మెడికల్ కాలేజీ, కరీంనగర్ వారికి అప్పగించారు. గత కొద్ది కాలం క్రితం కీ.శే జీగురు ఓదెలు,భార్య కనకలక్ష్మి దంపతులు శరీర దానానికి ముందుకు రావడం జరిగింది.వారి ఆశయం మేరకు కుటుంబ సభ్యులు ఏకమై తీసుకున్న ఈ నిర్ణయం స్ఫూర్తి దాయకమని ,ఇట్టి సత్కార్యానికి తోడ్పడిన భార్య.కనకలక్ష్మి, కుమారులు కోడండ్లు అభినందనలు తెలుపుతూ కొలనూరు గ్రామ మాజీ సర్పంచ్ డిల్లీ శంకర్,గ్రామ యాదవ సంఘ అధ్యక్షులు జంగం కొంరయ్య, టీచర్ తోట రాజు,,పెద్దలు బైరి రవి,కుర్మ సంఘం అధ్యక్షుడు జీగురు రవీందర్, హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు యేసుదాసు, ఉపాధ్యాయులు, ప్రతిమ మెడికల్ కాలేజీ వారు డాక్టర్ వివేకానంద(డీన్) డాక్టర్ రాంచందర్ రావు , డాక్టర్ కిషన్ రెడ్డి (ఎనాటమీ హెడ్) ప్రసాదరావు (రిజిస్ట్రార్) డాక్టర్ ప్రణయ్ కుమార్ లయన్స్ క్లబ్ సుల్తానాబాద్ లయన్ వలస నీలయ్య (జిల్లా చీఫ్ కో ఆర్డినేటర్)లయన్ పూసాల సాంబమూర్తి, లయన్ మాటేటి శ్రీనివాస్,లయన్ మాటేటి సంజీవ్. సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, జిల్లా గౌరవ అధ్యక్షులు తాడూరి కరుణాకర్ (జర్నలిస్టు సంఘం రాష్ట్ర నాయకులు)కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి ఓదెల బాధ్యులు క్యాతం మల్లేశం అభినందనలు ధన్యవాదాలు తెలపడం జరిగింది.

# ముఖ్య మంత్రి సహాయ నిధి చెక్కును పంపిణీ చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం,



ప్రతినిధి బాల్కొండ
బాల్కొండ మండల పరిధిలోని జలాల్పూర్ గ్రామంలో బుధవారం రోజున ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి కి, రాష్ట్ర కో ఆపరేటివ్ యూనియన్ లిమిటెడ్ చైర్మన్ శ్రీ మానాల మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వేల్పూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ క్యాతం కిషన్ గౌడ్, గ్రామ కాంగ్రెస్ సీనియర్ కార్యకర్తలు రంజిత్ కుమార్ కత్తి, అచ్చుల సంజీవరెడ్డి,%జుఞ ష్రీజు% రాటం సాగర్, అనంత్ రెడ్డి, గుండు రాజేందర్, షేక్ హైమద్, ఖ్యాతం చిట్టి గౌడ్,కుంట చిన్న చిన్నయ్య, గాండ్ల మహేష్,తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది ,

# పేదింటి ఆడబిడ్డకు పుస్తె మట్టెలు అందజేత

-జిల్లా అధ్యక్షులు రంగు శ్రీనివాసాచారి



ఓదెల ప్రతినిధి
పెద్దపల్లి జిల్లా ఓదెల మండల కేంద్రంలో బతుకుదెరువు కోసం ఓదెల గ్రామానికి వచ్చిన నిరుపేద కుటుంబం రుద్రోజు రవీంద్ర చారి సరస్వతి ల మూడవ కుమార్తె వివాహానికి పెద్దపల్లి జిల్లా స్వర్ణకార సంఘం తరపున పుస్తె మట్టె లు ,అందజేసినారు అధ్యక్షులు రంగు శ్రీనివాసాచారి ప్రధాన కార్యదర్శి శ్రీరామోజు రాజు చారి రామగుండం కార్పొరేటర్ ఏరియా అధ్యక్షులు కొండపర్తి నరహరిచారి,రంగు శ్రీనివాస్ సంజయ్ ఓదెల మండల స్వర్ణకార సంఘం అధ్యక్షులు వెలిశోజు రవీంద్ర చారి ప్రధాన కార్యదర్శి వెలిశోజు శ్రీధర్ చారి కోశాధికారి కొండపాక నరసింహాచారి వెలిశో జు శ్రీనివాస్ చారి శ్రీనివాస్ చారి దేవరకొండ సతీష్ చారి తదితరులు పాల్గొన్నారు.

# వడగళ్ళవాన తో రైతులకు ఎంతో న ష్టం

-రైతులకు ధైర్యం చెప్పిన బిజెపి జిల్లా అధ్యక్షులు కర్రే సంజీవరెడ్డి
ఓదెల ప్రతినిధి



వడగళ్ళ వాన ప్రభావం తో దెబ్బతిన్న పంటను పరిశీలించి రైతులకు ధైర్యం చెప్పిన పెద్దపల్లి జిల్లా బీజేపీ అధ్యక్షులు కర్రే సంజీవ రెడ్డి.. పెద్దపల్లి జిల్లా ఓదెల మండల కేంద్రంలో ని జీలకుంట పోత్కపల్లి శానగొండ బయమ్మపల్లి ఇందుర్తి గ్రామాల్లో మంగళవారం రాత్రి కురిసిన వడగళ్ళ వాన ప్రభావం తో నష్ట పోయిన వరి మొక్కజొన్న పంటలను సమీక్షించిన బీజేపీ జిల్లా అధ్యక్షులు కర్రే సంజీవ రెడ్డి అనంతరం వారు మాట్లాడుతూ రైతులు ఆరుకాలం కష్టపడి ప%శీ%డించిన పంట అకాల వర్షం తో నేలపాలు అయింది పంట చేతికి వచ్చే దశలో ఈవిధంగా వర్షం పడి రైతుల కు చేటుకొచ్చిన పంట నష్టపోవడం దురదృష్టకారం అన్నారు తక్షణమే నష్ట పోయిన పంటలకు ప్రభుత్వం నష్ట పరిహారం ఇవ్వాలనివారు డిమాండ్ చేశారు మండలం లోని ఏ.వో , ఏ .ఈ. ఓ ల తో మాట్లాడిన సంజీవ రెడ్డి దాదాపు 500 వందల ఎకరాల్లో పంట నష్ట జరిగిందని ఈ యొక్క వడగళ్ళ వానతో సీడ్ పంటలు వేసినటువంటి రైతులకు ఆదిలాబాద్ జిల్లా లో సీడ్ ఆర్గనైజర్స్ ఎకరానికి యాభై వెల రూపాయలు ఇప్పన్న విధంగా పెద్దపల్లి జిల్లాలోని ఓదెల మండలం తోపాటు అన్ని మండలాల్లో ఇవ్వాలని కోరడమైనది లోకల్ వరిపంటలు ఇంకా చాలా రకాల పంటలు దెబ్బతినడం జరిగిందని నష్టపోయిన ప్రతి ఒక్క రైతు వివరాలు సేకరించి వెంటనే ప్రభుత్వానికి పంపి వారికి నష్ట పరిహారం వచ్చే విధంగా చూడాలని డిమాండ్ చేయడం జరిగింది అలాగే కొంతమంది రైతుల పంటలు కోసి కొనుగోలు కేంద్రాలలో ఎదురు చూస్తున్నారని ఇంకా ఐకేపీ సెంటర్ లు ప్రారంభం చేయలేదని కాబట్టి వెంటనే ఐకేపీ సెంటర్ లో ఓపెన్ చేసి వడ్ల కొనుగోలు చేయాలనీ డిమాండ్ చేశారు . ఈకార్యక్రమంలో లో బీజేపీ నాయకులు దాత రాజేష్ పటేల్ ఎర్రబెల్లి అనిల్ రావు పుల్లూరి పృథ్వి రాజ్ వర్ణపల్లి రాజు తక్ ల ద్రీస్ పుల్ల సదయ్య భూషణవేణి సత్యం రవీందర్ బిక్షపతి రమేష్ నరసింహా చారి భాస్కర్ రెడ్డి అగ్గి శ్రీనివాస్ కుక్కల మహేందర్ మధునయ్య బలయ్య పులి కొమురయ్య మీడుదుల రాజు రాజా మనోహర్ సతీష్ వినయ్ సాయి కృష్ణ అనిల్ తదితరులు పాల్గొన్నారు

# ప్రకృతి విపత్తులకు గురైన వారిని ఆదుకోవాలి



నెక్కొండ ఏప్రిల్ 16
గాలి ,వాన దుమారం తో యావత్ తెలంగాణలో కొన్ని ప్రాంతాలలో ప్రకృతి విపత్తితో పంట పొలాలతోపాటు గుడిసెలు, రేకుల ఇండ్లు కొట్టుకుపోవడం తో రైతులు నిరుపేద గుడిశవాసుల బాధలు వర్ణాతీతం అని ఈరోజు నక్కలగుట్ట తండాలో నిరుపేద కూలి అయిన బాదావత్ బిల్యా ఇల్లు చూసి సామాజిక జాతీయ భావం గల ఉద్యమ నేత, నర్సంపేట కాంటెస్ట్ ఎమ్మెల్యే అభ్యర్థి తెలంగాణ శ్రీనివాస్ నాయక్ చలించి పోయారు భీల్యా భార్య చనిపోవడంతో ఉన్న కుమారుడు కూడా వికలాంగుడు అని, తక్షణమే మానవత దృక్పథంతో ఆ కుటుంబాలను ఆదుకోవాలని విన్నవించారు ఈ నిరుపేదలు ఇందిరమ్మ ఇండ్ల అర్హులుగా ఉన్నారని వీరిని పరిగణలకు తీసుకోవడంలో స్థానిక శాసనసభ్యులు శ్రీ దొంతి మాధవ రెడ్డి గారు చొరవ చూపాలని తెలంగాణ శ్రీనివాస్ నాయక్ విన్నవించారు

# గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లో పెద్దపల్లి వాసికి చోటు.

పెద్దపల్లి జిల్లాస్టాఫ్ రిపోర్టర్



సంగీత వాయిద్యమైన కీబోర్డ్ లో అత్యుత్తమ ప్రతిభను కనబరిచి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ లో బోయిని ప్రసాద్ స్థానాన్ని దక్కించుకున్నాడు. ఈ సందర్భంగా భవిష్యత్తులో మరెన్నో ప్రపంచ రికార్డులు అందుకోవాలని పలువురు సంగీత అభిమానులు కోరారు.గత ఏడాది డిసెంబర్ 14 తేదీన హలేల్ సంగీత పాఠశాల ద్వారా ప్రపంచ స్థాయిలో గిన్నిస్ వరల్డ్ రికార్డ్ మ్యూజిక్ ప్రదర్శన జరిగింది. ఆన్లైన్ మ్యాజిక్ ప్రదర్శనలో పాల్గొన్న 1046 మంది విద్యార్థులు గంట సమయంలో కీబోర్డు వాయించి తమ ప్రతిభను కనబరచుకొని గిన్నిస్ వరల్డ్ రికార్డులో స్థానం దక్కించుకోగా.. అందులో పెద్దపల్లి ప్రాంతానికి చెందిన భూం నగర్ నివాసి బోయిని ప్రసాద్ కూడా ఉన్నారు. ప్రపంచ రికార్డు నెలకొల్పిన ఈ బృందంలో వీరి ప్రతిభను గుర్తించిన వరల్డ్ రికార్డు ప్రతినిధులు ఆనంద్ రాజన్, హలేలు మ్యూజిక్ పాఠశాల వ్యవస్థాపకులు అగస్టీన్ దండింగి ఏప్రిల్ 14 న సర్టిఫికేట్ తో పాటు మెడల్ అందించారు. ఈ ఘనత సాధించిన బోయిని ప్రసాద్ ను కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు, తదితరులు అభినందించి , భవిష్యత్తులో అత్యుత్తమ సంగీత ప్రతిభను ప్రదర్శించి, ప్రపంచ రికార్డులు మరిన్ని పొందాలని దీవించారు.

# పక్కనున్న సర్వే నంబర్ తో ప్రభుత్వ భూమి కబ్జా చేసి రిజిస్ట్రేషన్ చేసిన వారిపై కేసు వేయాలని పిర్యాదు ,

బాల్కొండ ప్రతినిధి
బాల్కొండ గ్రామంలో గతంలో 1333 ప్రభుత్వ భూమి గురించి సయ్యద్ రియాజుద్దీన్ మరియు నర్సింగ్ రావు గారు జిల్లా కలెక్టర్ గారికి ఫిర్యాదు ఇవ్వడం జరిగింది సర్వేనెంబర్ 1333 ప్రభుత్వ భూమి గురించి కొంతమంది భూకబ్జాదారులు పక్కకు ఉన్న సర్వే నెంబర్ చేసి ఫేక్ రిజిస్ట్రేషన్ చేసి కొన్ని కోట్ల రూపాయలు దోచుకున్నారు. అయితే జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు నిజామాబాద్ నుండి వచ్చిన సర్వేర్ మరి బాల్కొండ లో గతంలో ఉన్న సర్వేర్ మరియు కొంతమంది అధికారులు అందరు కుమ్మక్కై లంచాలకు పాల్పడి సరైన రిపోర్ట్ ఇవ్వకుండా చేశారు దానివల్ల బాల్కొండకు చెందిన సయ్యద్ రియాజుద్దీన్ మరియు నర్సింగ్ రావు గారు ప్రజా పాలన హైదరాబాద్కు వెళ్లి ఫిర్యాదు ఇవ్వటం జరిగింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీఎం గారు నుండి ఆదేశాలు వచ్చాయి దానివల్ల సరియైన సర్వే చేసి భూకబ్జాదారులు పైన కేసులు నమోదు చేసి రిపోర్టు పంపాలని కోరారు. కబ్జైన భూమి దగ్గరికి వెళ్లిన తర్వాత మేము మొత్తం కూపెట్టిన 100% సరైన రిపోర్టు పంపుతామని బాల్కొండ సర్వేర్ జూనియర్ అసిస్టెంట్ మాకు చెప్పడం జరిగింది. గత బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు భూమిని కొందరు కబ్జా చేశాదని రియాజ్ ఉద్దీన్ ఫిర్యాదు చేయడం జరిగింది దానికి బిఆర్ఎస్ కొందరు లోకల్ నాయకులు అతనిపై కేసులు నమోదు చేయించి చిత్రహింసలకు గురి చేయడం జరిగింది. కావున ఇప్పటికైనా బాల్కొండలో కబ్జాకు గురైన భూమిని రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసి ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన వారిపై కేసులు నమోదు చేయాలని రియాజ్ మరియు నర్సింగ్ రావు బాల్కొండ ప్రజలు కోరుతున్నారు.

# కెసిఆర్, ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం



బాల్కొండ నియోజకవర్గం వేల్పూర్ మండల కేంద్రం నుండి పచ్చల నడుకూడ గ్రామం వరకు డబుల్ బీటీ రోడ్డు పనులు పూర్తి కావడంతో మాజీ రోడ్ల భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డికి, మాజీ సీఎం కేసీఆర్ కు టిఆర్ఎస్ నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ మండల శాఖ కార్యదర్శి ఆర్టిఏ ఎగ్జిక్యూటివ్ మెంబర్ రేగుల రాములు మాట్లాడుతూ గతంలో గత టిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో అప్పటి రోడ్లు భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి వేల్పూర్ మండల కేంద్రం నుండి పచ్చాల నడుకుడ వరకు ఉన్న సింగిల్ బీటీ రోడ్డును డబుల్ బిటి రోడ్డు గా 5కోట్ల 88 లక్షల రూపాయలతో మంజూరు ఇప్పించడం జరిగిందని అన్నారు. అప్పట్లోనే రోడ్డు పనులు ప్రారంభించినప్పటికీ ఎలక్షన్లు రావడంతో ఆగిపోయిన రోడ్డు పనులు ఈరోజు పూర్తి చేసుకున్నందుకు మంజూరు ఇప్పించిన మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డికి,మాజీ సీఎం కేసీఆర్ కు వేల్పూర్ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాలాభిషేకం చేయడం జరిగిందని అన్నారు. గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో బాల్కొండ నియోజకవర్గంలో కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగిందని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 16 నెలలు గడుస్తున్న బాల్కొండ నియోజకవర్గం లో ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం లేదని అన్నారు. ఇప్పటికైనా గతంలో మాజీ మంత్రి ప్రశాంత్ రెడ్డి కుల సంఘ భవనాలకు ఎస్డిఎఫ్ ద్వారా మంజూరు ఇచ్చిన నిధులను రద్దు చేయడం జరిగిందని ఆ కుల సంఘ సభ్యులు కాంగ్రెస్, టిఆర్ఎస్ అన్ని పార్టీలకు చెందిన వారు ఉంటారని వారికి వెంటనే నిధులు మంజూరు ఇప్పించలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు బబ్బుర్ ప్రతాప్, మాజీ ఎంపీటీసీ మొండి మహేష్, తాజా మాజీ కో ఆప్షన్ అజీజ్, నోముల రవీందర్,బి ఆర్ ఎస్ నాయకులు నరేష్ రెడ్డి, సుంకరి రాము, భోజన్న, ప్రసాద్, కములేష్ తదితరులు పాల్గొన్నారు.

## భాగ్యలక్ష్మి ఐ.ఏ.ఎస ఇన్స్టిట్యూట్ం విజయం మీ చేతుల్లో!




టి.జి.పి.ఎస్.సి గ్రూప్-1లో 70వ ర్యాంకు సాధించిన గోపీ కృష్ణ భాగ్యలక్ష్మి ఐ.ఏ.స్ ఇన్స్టిట్యూట్ విద్యార్థి

ఒకే లక్ష్యం... ఒకే దిశ... విజయం ఖాయం!

గ్రూప్-1 పరీక్షలో 70వ ర్యాంకును సాధించిన గోపీ కృష్ణ గారు, భాగ్యలక్ష్మి ఐ.ఏ.స్ ఇన్స్టిట్యూట్ ద్వారా ఆన్లైన్ కోర్సులో చేరి ఈ ఘనతను అందుకున్నారు. ఇది మా సంస్థకు గర్వకారణం.

**గోపీ కృష్ణ గారి మాటల్లోనే:**

"ఈ సంస్థలో అందించే శిక్షణ అద్భుతంగా ఉంటుంది. భాగ్యలక్ష్మి మేడం అందించే సూచనలు, సలహాలు విద్యార్థులకు స్పష్టతను ఇస్తాయి. ఈ ర్యాంక్ రావడం నాకెంతో సంతోషం. భవిష్యత్తులో ఐ ఏ ఎస్ కలను నెరవేర్చుకోవాలనుకునే వారు ఈ ఇన్స్టిట్యూట్ ద్వారా తప్పకుండా విజయాన్ని సాధించగలరు."

మీ ప్రయాణానికి మొదటి అడుగు భాగ్యలక్ష్మి ఐ ఏ ఎస్ ఇన్స్టిట్యూట్‌తో!

ఆన్లైన్ తరగతులు అందుబాటులో ఉన్నాయి

గ్రూప్-1 ఎ గ్రూప్-2 ఎ అన్ని రకాల పోటీ పరీక్షల కోచింగ్

అత్యుత్తమ శిక్షణ ఎ పర్సనలైజ్డ్ గైడెన్స్

**వివరాలకు సంప్రదించండి:**

**?? 9618273181**

## ఇందుర్తిలో అకాల వర్షానికి కూలిన పెంకుటిల్లు



పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం ఇందుర్తి గ్రామంలో మంగళవారం రాత్రి అకాల వర్షం కారణంగా తోడేటి శ్రీనివాసు పెంకుటిల్లు కూలింది ఇంటిలోని వారు ఉదయం కూలి పని కి వెళ్లి వచ్చేసరికి ఇల్లు కూలి ఉన్నది పెంకుటిల్లు కావడంతో రాత్రి కురిసిన వర్షానికి వాసాలు విరిగి,పెంకలు పగిలి ఇంటిలో పడ్డాయి సమయానికి ఇంట్లో ఎవరు లేకపోవడంతో ప్రమాదం తప్పింది ప్రభుత్వపరంగా వారి నీ ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## అంబేద్కర్ జాతీయ ప్రతిభ పురస్కార అవార్డు గ్రహీతలకు అభినందన సభ



రంగారెడ్డి జిల్లా హైదర్శకోట మండలం గండిపేట మండలం లో పరిణామం ఫౌండేషన్ మరియు ఎస్.పి.ఎల్.టి.ఓ అధ్వర్యంలో గుంటూరులో సౌత్రన్ ప్రైవేటు లెక్చరర్స్ మరియు టీచర్స్ ఆర్గనైజేషన్ లో జరిగిన అంబేద్కర్ జాతీయ ప్రతిభ పురస్కార అవార్డు గ్రహీతలు శ్రీమతి దుర్గ భవాని (హ్యూమన్ రైట్స్, ఉజ్వల పత్రిక ఇన్చార్జి, ఎస్బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ సీనియర్ ఫైనాన్సియల్ కన్సల్టెంట్), డా. ధనుశ్రీ నాయుడు (వైస్ ప్రెసిడెంట్ ఆఫ్ ఐ ఎం ఏ సిటీ బ్రాంచ్ హైదారాబాద్), డా. భవాని శంకర్ (శ్రీ శేష సాయి చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ అండ్ ఛైర్మన్), దాసరి సరళ రెడ్డి (అడ్మిన్ కౌన్సిలర్ మల్లారెడ్డి యూనివర్సిటీ), డా. డబ్ల్యూ. సంధ్య మనోహర్ (పాథాలజిస్ట్), జెన్ను మహంతి శ్రీనివాస్ (పరిణామం ఫౌండేషన్ ఫౌండర్ అండ్ ఛైర్మన్) లకు గుట్ట జ్యోత్స్న (సోషల్ సర్వీసెస్)అభినందన సభ నిర్వహించారు. వారు చేసే సేవా కార్యక్రమాలు సమాజానికి ఉపయోగకరం గా ఉన్నాయి అన్నారు. భవిష్యత్తులో వీరు ఎన్నో సేవా కార్యక్రమాలను చేయాలని ఆశీర్వదించారు.

## మంత్రి జూపల్లి కి వినతి పత్రం అందజేసిన ఎమ్మెల్యే వేముల



బాల్కొండ నియోజకవర్గానికి చెందిన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ, షాది ముబారక్ చెక్ లను పంపిణీ చేయడానికి భీంగల్ పట్టణంలోనీకి విచ్చేసిన జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు కి స్వాగతం పలికి శాలువాతో సత్కరించిన మాజీ మంత్రి స్థానిక ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి. ఈ సందర్భంగా నియోజకవర్గ సమస్యలపై, అలాగని లింబాద్రి గుట్ట అభివృద్ధి కొరకు నిధులు మంజూరు చేయాలని వినతి పత్రం అందజేశారు. త్వరితగతిన వాటిపై చర్యలు తీసుకొని పనులన్నీ పూర్తి అయ్యేలా చూడాలని మంత్రి ని ఎమ్మెల్యే వేముల కోరారు

## మద్దికల్ గ్రామంలో నకిలీ పత్తి విత్తనాల పై అవగాహన కార్యక్రమం.



భీమారం మండలంలోని మద్ది కల్ గ్రామంలో నకిలీ పత్తి విత్తనాలు పై వ్యవసాయ, రెవెన్యూ మరియు పోలీస్ శాఖల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులు హెచ్ టి కాటన్ సీడ్ సాగు చేయవద్దని విత్తనాలు కొనుగోలు సమయంలో లైసెన్సు కలిగిన డీలర్ వద్ద మాత్రమే కొనుగోలు చేయాలని అలాగే అట్టి కొనుగోలు సంబంధించిన రసీదు డీలర్ వద్ద తీసుకొనిపంటకాలం అయిపోయింత వరకు భద్రపరుచుకోవాలని తెలియజేయడం జరిగింది, ఎవరైనా నకిలీ విత్తనాలు విత్తనాలు అమ్మడానికి వచ్చిన దళారులు యొక్క వివరాలు వ్యవసాయ, లేదా పోలీస్ శాఖకు తెలియజేయాలని అటువంటి వారిపైన కఠిన చర్యలు తీసుకుంటామని రైతులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అత్తె సుధాకర్, ఎస్సై కె. శ్వేత, రెవెన్యూ అధికారులను మరియు ప్రజలు పాల్గొన్నారు.

## గుడిసెల హక్కులే మానవ హక్కులు గుర్తించి హక్కులు కల్పించాలి : ఉద్యమకారులు

**-23వ రోజు కుచేరిన గరీబ్ బస్తి రిలే నిరాహార దీక్షలు**

23వ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్షలు దళితరత్న కల్లపల్లి ప్రణయ్ దీక్షలు ఉద్దేశించి మాట్లాడుతూ గడిచిన నాలుగు సంవత్సరాలు సుదీర్ఘ భూ పోరాటం గుడిసెల ప్రజల పక్షాన ఉద్యమం కొనసాగుతుంది. నర్సంపేట పట్టణం 813 సర్వేనెంబర్ ప్రభుత్వ భూమిలో నిలువ నీడలేనినర్సంపేట నియోజకవర్గంలోని. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ అగ్రకుల నిరుపేదలు గూడు లేని వారికి గూడు కోసం 813 సర్వే నెంబర్ల ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసినారు. వారి పక్షాన ఎంఎస్పీపార్టీ డి పి టి పి ఎస్ ఉద్యమం చేస్తుంది.. నాలుగు సంవత్సరాలుగా గుడిసెల కోసం భూ పోరాట ఉద్యమం ప్రయాణంలో. అడ్డంకులు అవరోధాలు కష్టాలు, నష్టాలు నిందలు ఎన్ని ఎదురైనా వాటన్నిటిని తట్టుకొని గుడిసెల హక్కులే మానవ హక్కులను నిల్వ నీడలేని ప్రజలకోసం గుడిసెల పోరాటం పేదల అంబేద్కర్ నగరంలోని గరీబ్ బస్తి ప్రజల కోసం హక్కుల కోసం రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి.

అంబేద్కర్ నగర్ గరీబబస్తి కి కరెంట్ ఇంటి నెంబర్లు రోడ్లు నీళ్లు సౌకర్యం కల్పించారు గుడిసెలు వేసుకున్న వారికి ఇందిరమ్మ ఇండ్లు కట్టించాలివారికి పట్టాలి అనే డిమాండ్స్ తో నర్సంపేట పాతఎంఆర్ఓ ఆఫీస్ ఆవరణలో 23 రోజులు రిలే నిరాహార దీక్ష కొనసాగించడం జరుగుతుంది. దీక్షలకు సంఘీభావం ప్రజా సంఘాలు వామపక్ష పార్టీలు %మీా% పార్టీలు రాజకీయ పార్టీలు సంపూర్ణ మద్దతు తెలియజేశారు. గుడిసె వాసులహక్కులే మానవ హక్కులను గుర్తించి హక్కులు కల్పించాలి ఈ దీక్షకు సభధ్యక్షుడిగా మునిగ యయాకోబ దీక్షలో కూర్చున్న ఉద్యమ ప్రతినిధులు పాలు చారి లావణ్య ఆరోగ్యం సదన్న. రత్నం. సుధాకర బిక్షపతి. యాకోబు. చారి గుంపుల మాలతి లత ప్రమీల లలిత విజయ సారమ్మాలభాగ్యమ్మ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## అకాల వర్షంతో నేలకొరిగిన వరి మొక్కజొన్న పంటలు



వరంగల్ జిల్లా నల్లబెల్లి లో మంగళవారం రాత్రి ఉరుములు మెరుపులతో వీచిన ఈదురు గాలులతో కూడిన అకాల వర్షానికి మండలంలో అపారంగా రైతులకు తీరని నష్టం వాటిల్లింది. గ్రామాల్లో విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. కల్లాల్లో రోడ్లపై ఆరబోసిన మొక్కజొన్న, మిర్చి పంటలు తడిసి ముద్దయ్యాయి. రోడ్లకు అడ్డంగా చెట్లు నేలకూలడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన వరి, మొక్కజొన్న పంట చేతికి అంది వచ్చినట్టే వచ్చి గాలి దుమారం వానలతో తీవ్ర నష్టం వాటిల్లిందని రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయితే తడిసిన ధాన్యాన్ని పంటలను సంబంధిత అధికారులు పరిశీలించి ప్రభుత్వం కొనుగోలు చేసేలా చర్యలు చేపట్టాలని, అలాగే గాలి దుమారానికి రేకుల ఇండ్లు ధ్వంసమయ్యాయి. పలుచోట్ల విద్యుత్ స్తంభాలు నేలకూలడంతో మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల ప్రజలు మంగళవారం రాత్రంతా చీకటి లో నే గడిపారు.

## 37 నంబర్ గేట్ యాదవిధిగా కొనసాగాలని వినతి పత్రం అందించిన కొత్తపల్లి గ్రామ యువకులు.



పెద్దపల్లి మండలం కొత్తపల్లి గ్రామం లో అండర్ గ్రౌండ్ పూర్తి అయ్యి నందున 37 నెంబర్ గేట్ తొలగించే నిర్ణయం రైల్వే తీసుకున్నందున ఆ నిర్ణయం కి వ్యతిరేకంగా గేటు ముసివేత నిలిపి వేయాలని కొత్తపల్లి గ్రామ ప్రజలందరూ గ్రామ పంచాయతీ తీర్మానం చేసి కాపీ రైల్వే డిపార్ట్మెంట్ కి పంపాలని ఈరోజు గ్రామ కార్యదర్శి కి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ 37 గేటు మూయడం ద్వారా పాఠశాలల విద్యార్థులకు మరియు గ్రామస్తులకు వ్యవసాయ పనుల నిమిత్తం వచ్చే వారికి వ్యాపారవేత్తలకు తీవ్ర ఇబ్బంది ఉంటుందని గేటు మూసివేసే కార్యక్రమాన్ని నిలిపివేసి యధావిదంగా గేటు తెరవాలని గ్రామస్తులు కోరారు. ఈ కార్యక్రమంలో బాలసాని క్రాంతి లెనిన్ పల్లె సదానందం ఎలబోతారం శంకర్ సబ్బు సతీష్ నెత్తెట్ల బాపు మెట్టు రాజేందర్ ఈరవేణి రాజేందర్ కుమార్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## డా. అంబేద్కర్ జాతీయ ప్రతిభ పురస్కారం అందుకున్న దుర్గ భవాని




కూకట్పల్లి శ్రీమతి పారువెల్లి అంక విజయ దుర్గ భవాని కి హ్యూమన్ రైట్స్ మరియు ఒక ప్రముఖ పత్రిక ఇన్చార్జి గా, ఎస్బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ సీనియర్ ఫైనాన్సియల్ కన్సల్టెంట్ గా అందించిన సేవలకుగాను,గుంటూరు ఆంధ్ర క్రిస్టియన్ కాలేజ్ లో,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జాతీయ ప్రతిభా పురస్కార అవార్డును అందుకున్నారు. ఈ అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమంలో మాజీ విద్యాశాఖమంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్,మాజీ ఎమ్మెల్సీ కే.ఎస్.లక్ష్మణరావు,గుంటూరు తూర్పు,పశ్చిమ ఎమ్మెల్యేలునజీర్ అహ్మద్,గల్లా మాధవి, సదరన్ ప్రైవేట్ టీచర్స్ లెక్చరర్స్ ఆర్గనైజేషన్ నేషనల్ ఫౌండర్ డాక్టర్ పి.నాగయ్య ఆమెను సన్మా నించి అవార్డుప్రధానం చేశారు. "భీమా కేవలం డబ్బు కాదు – అది భవిష్యత్తుపై పెట్టే ప్రేమ, బాధ్యత అని ప్రజలకు ఎన్నో అవగాహన కార్యక్రమాలు ఆమె చేపట్టారు. ఎన్నో కుటుంబాలకు భీమా భద్రత ను కల్పించారు. భవిష్యత్తు లో మరెన్నో కుటుంబాలకు భీమా భద్రత కల్పిస్తాను అని చెప్పారు. ఈ అవార్డు రావడం చాలా సంతోషం గా ఉందని అన్నారు. కుటుంబ సభ్యులు మరియు మిత్రులు అభినందనలు తెలిపారు.

## బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన నారాయణ్ రావు పటేల్



లోకేశ్వరం మండలం రాయాపూర్ కాండ్లి గ్రామనికి చెందిన కాంగ్రెస్ పార్టీ లోకేశ్వరం మండల అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి తండ్రి ఇటీవల స్వర్గస్తులు ఆయినారు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపినా ముధోల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే బోస్లే నారాయణ్ రావు పటేల్ వారితో పాటు ఈ కార్యక్రమం లో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శంకర్ చేంద్రే, ముత్యం రెడ్డి, కాంగ్రెస్ పార్టీ తాలూకా యూత్ అధ్యక్షులు మామ్మద్ షఫీ, సేవాదళ్ అధ్యక్షులు సుధీర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ నారాయణ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అర్ష ప్రసాద్, సోషల్ మీడియా కన్వీనర్ సాయి ప్రసాద్, బంక బాబు, వివేక్, ప్రేమ్నాథ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేట ఆర్.టీ.సి బస్టాండ్ లో నూతన త్రాగునీటి రిఫ్రిజిరేటర్ ను బహుకరించిన డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి.



వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలోని ఆర్.టీ.సి బస్టాండ్ లో ప్రయాణికుల సౌకర్యార్థం బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రానా ప్రతాప్ రెడ్డి తల్లి గోగుల జయశ్రీ జ్ఞాపకార్థంగా నూతన త్రాగునీటి రిఫ్రిజిరేటర్ ను బహుకరించి కుటుంబ సభ్యులతో మరియు ఆర్.టీ.సి %ఊ.వీ% కే.ప్రసన్న లక్ష్మి తో కలిసి నూతన త్రాగునీటి రిఫ్రిజిరేటర్ ను ప్రారంభించిన బీజేపీ జిల్లా నాయకులు డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో వికలాంగులకు రిజర్వేషన్ కల్పించాలి

-వికలాంగుల జాతీయ అధ్యక్షులు తుదుం రాజేందర్



జాతీయ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఎలక్షన్ ల సందర్భంగా మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం తెలంగాణ రాష్ట్రంలోని అన్ని స్థానిక సంస్థల్లో పంచాయితీ, %వీఁజ, ౖాజ%, మున్సిపాలిటి, మున్సిపల్ కార్పొరేషన్ లలో వికలాంగులకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని %చీ=ణ ×చీణ×ూ% జాతీయ అధ్యక్షులు తుదుం రాజేందర్, రాష్ట్ర అధ్యక్షులు దైనంపల్లి మల్లికార్జున్ లు డిమాండ్ చేశారు. ఈ రోజు %చీ=ణ ×చీ-ణ×ూ% స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ లాసాని నర్సింగ రావు, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్ చార్జ్ బత్తుల వెంకన్న, వరంగల్ జిల్లా అధ్యక్షులు అడ్ల రాజు, హన్మకొండ జిల్లా అధ్యక్షులు సుదమళ్ళ ప్రశాంత్, భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు గుండెబోయిన నీలంబరం, జనగామ నియోజకవర్గం అధ్యక్షులు జెర్రిపోతుల నర్సింహ, వరంగల్ గ్రేటర్ మున్సిపాలిటీ నాయకులు రమేష్, జిల్లా ఉపాధ్యాయులు రమేష్, భూక్యా రాజు, కాకతీయ యూనివర్సిటీ నాయకులు డా.సంజీవ్, పరకాల నియోజకవర్గం నాయకులు పెండెల భిక్షపతి, సొరం సంగీత్, నర్సంపేట నియోజకవర్గం ఉపాధ్యక్షులు చింత కుమారస్వామి లతో కలసి సంఘం జాతీయ అధ్యక్షులు తుదుం రాజేందర్, రాష్ట్ర అధ్యక్షులు దైనంపల్లి మల్లికార్జున్ లు హన్మకొండ ప్రెస్ క్లబ్ లో ప్రెస్ మీట్ నిర్వహించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ కాంగ్రెస్ పార్టీ (%ూ×జజ% ) గత పార్లమెంట్ ఎలక్షన్ ల సందర్భంగా దేశ వ్యాప్తంగా వికలాంగులకు స్థానిక సంస్థ ల్లో రిజర్వేషన్ లు కల్పిస్తామని మ్యానిఫెస్టోలో హామీ ఇచ్చింది. కాంగ్రెస్ పార్టీ గతంలో అధికారంలో ఉన్న ఛత్తీస్గఢ్ లో 2019 లో రాజస్థాన్ లో 2021 లో వికలాంగులకు స్థానిక సంస్థలలో కో-ఆప్షన్ సభ్యులుగా రాజకీయ అవకాశాలు కల్పించారు. ప్రస్తుతం తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలో ఉన్నందున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రస్తుతం రాబోయే స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ లు కల్పించాలని మంత్రివర్గ సమావేశంలో తీర్మానం చేయాలని, రాహుల్ గాంధీ వికలాంగులకు ఇచ్చిన హామీని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. త్వరలోనే అన్ని రాజకీయ పార్టీల మద్దతు కోరుతూ హైదరాబాద్ లో రాష్ట్ర స్థాయి సదస్సు నిర్వహిస్తామని తెలిపారు.

# జైపూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సమీక్ష సమావేశం.



జైపూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గౌరవ మండల ప్రత్యేక అధికారి,రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాస్ ఆదేశముల మేరకు అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అన్ని శాఖల గ్రీవెన్స్ గురించి, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, రాజీవ్ యువ వికాసం యొక్క వచ్చిన ఆన్లైన్ దరఖాస్తు లను ఈ నెల తేది:- 30/04/2025. వరకు పరిశీలించాలి అని, అంగన్వాడి కేంద్రాల నిర్మాణం మరియు ఇతర సౌకర్యాలు గురించి, పాఠశాలల్లో,హాస్టళ్లలో పారిశుద్ధ్యం, త్రాగునీరు ఇతర సౌకర్యాలు, త్రాగునీటి సరఫరా, పారిశుద్ధ్యం, ఉపాధి హామీ పథకం, రేషన్ కార్డుల పరిశీలన, గ్రామ పంచాయతీ భవనం ల నిర్మాణం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నిర్వహణ,స్కూల్,అంగన్వాడి కేంద్రాల లో పోషణ పక్వాడ్ తేది 15/04/2025 నుండి 23/04/2025 వరకు జరుప బడుతుంది ప్రతి అంగన్వాడి కేంద్రాల్లో పరిశీలన చేయాలని, గ్రామాల్లో అనాథ పిల్లల సంఖ్య గుర్తించి తేది 21/04/2025 వరకు లిస్టు ఎంపీడీఓ కార్యాలయం లో అందించాలని, 0 నుండి 5వ తరగతి వరకు చదివే పిల్లను గుర్తించి రిపోర్టు ఎంపీడీఓ కార్యాలయం లో అందించాలని, ప్రధాన మంత్రి విశ్వ కర్మ ఆన్లైన్ లో వచ్చిన దరఖాస్తుల పరిశీలించి తగు చర్యలు తీసుకోనుట గురించి అన్ని శాఖల వారిగా పురోగతి పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో సత్యనారాయణ, ఎమ్మార్వో వనజ రెడ్డి, ఎంపీ ఓ శ్రీపతి బాపూ రావు ఎంఈఓ బి.శ్రీనివాస్, డాక్టర్ వెంకటేష్ పశువైద్య అధికారి, డాక్టర్ ముస్తఫా, మెడికల్ అధికారి, అఖిల, ఏఈఈ ఇరిగేషన్, బి.రాజ్ కుమార్ ఏఈఈ పి ఆర్, బి.బాలయ్య ఏపీవో, సరిత సీసీ సెర్ప్, కవిత, ఐసిడిఎస్ సూపర్వైజర్, డి.తిరుపతి, గిర్దావర్, అపర్ణ దేవి, గిర్దావర్ 2, మనోహర్ ఏఈ ఎలక్ట్రిసిటీ, ప్రణీత, ఏఈఓ ఇందారం, మరియు సమస్త పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# వన్ డే ఈ - కామర్స్ అండ్ డిజిటల్ ట్రైనింగ్



యూ బి యూ న్ టి యూ ( కన్సర్టియమ్ ఆఫ్ ఉమెన్ ఎంటర్ప్రెనేర్స్ అసోసియేషన్ ) ఆధ్వర్యంలో ఈ కామర్స్ అండ్ డిజిటల్ మార్కెటింగ్ ట్రైనింగ్ ప్రోగ్రాం వి.న్.ఆర్ విజ్ఞాన్ జ్యోతి ఇంజనీరింగ్ కాలేజీ లో ఘనంగా నిర్వహించడం జరిగింది. మహిళా శక్తి, మహిళా సాధికారత సాధించే ఉద్దేశం తో అసోసియేషన్ ఆఫ్ లేడీ ఎంటర్ప్రెనేర్స్ ఆఫ్ ఇండియా సంయుక్తంగా నిర్వహించిన ప్రోగ్రాం కి వందలాది మహిళా ఎంటర్ప్రెనేర్స్, మహిళ సోషల్ లైఫేర్, శ్వాశక్తి మహిళలు, రిషి ఉమెన్స్ కాలేజీ విద్యార్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీమతి కే. రత్న ప్రభ మాజీ చీఫ్ సెక్రటరీ కర్ణాటక మరియు యూ.బి.యూ.న్.టి.యూ ప్రెసిడెంట్ ముఖ్య అతిథులు గా హాజరయ్యారు. వారు మాట్లాడుతూ నేటి ప్రపంచికరణలో మహిళల భాగస్వామ్యం అనివార్యమని, అందుకు తగ్గట్టుగా మహిళలు తమ నైపుణ్యలను మెరుగుపరుచుకోవాలని గుర్తుచేసారు.నేటి ఆధునిక ప్రపంచికరణకు అనుగుణంగా వచ్చే అవకాశాలని మొదటివరుసలోనే అందిపుచ్చుకోవాలని అందుకుతగ్గట్టుగ మహిళలు తమ నైపుణ్యలను ఇలాంటి ప్రోగ్రామ్ ల ద్వారా అందిపుచ్చుకోవాలి సూచించారు.ఇప్పుడు వ్యాపారాలు అన్ని చాలావరకు డిజిటల్ మార్కెటింగ్ లోనే జరుగుతున్నాయి, అందుకు తగ్గ పరిజ్ఞానం ఉండాలని చెప్పారు. ఈ ప్రోగామ్ సక్సెస్ అవ్వడానికి తమవంతుగా లైఫ్ ట్రాన్స్ఫర్మేషన్ కోచ్ మరియు డిజిటల్ మార్కెటింగ్ ట్రైనర్ దివ్య తన ప్రసంగం ద్వారా ఎంతో మంచి సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్.బి.ఐ లైఫ్ ఇన్సూరెన్స్ సీనియర్ ఫైనాన్షియల్ కన్సల్టెంట్ మరియు హ్యూమన్ రైట్స్ ఉమెన్ వింగ్ వైస్ చైర్మన్, పత్రిక ఇంచార్జి శ్రీమతి దుర్గాభవాని కి ప్రశంసాపత్రం అందచేశారు. ఈ సందర్భంగా శ్రీమతి బి. కవిత రాజేష్ ( సెక్రటరీ సి. ఇ. డి ), అన్నల్ ఖేరా ( వి. పి మెంబెర్ అసోసియేషన్ మార్కెటింగ్ ట్రైడ్ ఇండియా ) మరియు శ్రీ.మీకీకో తనాకా ( ఇ. స్. సి ఇ. పి - న్ స్ డబ్ల్యు ఏ ) హెడ్ పాల్గొన్నారు.

# వేములవాడ , కొండగట్టు, ఇల్లందకుంట ప్రాంతాల అభివృద్ధికి...

-ప్రత్యేక సాయం అందించండి
-సిరిసిల్ల లేదా సిద్దిపేట జిల్లాలో సైనిక్ స్కూల్ ను ఏర్పాటు చేయండి
-కేంద్ర మంత్రులు రాజ్ నాథ్ సింగ్, గజేంద్రసింగ్ షెకావత్ లకు బండి సంజయ్ వినతి
-సానుకూలంగా స్పందించిన మంత్రులు
-తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశం



కరీంనగర్: వేములవాడ, కొండగట్టు, ఇల్లందకుంట ప్రాంతాలను ఆధ్యాత్మిక విశ్రాంతి కేంద్రాలుగా అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక సాయం అందించాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ ను కోరారు. రాష్ట్రాలకు మూలధన పెట్టుబడి కోసం ప్రత్యేక సహాయ (%ూూజ×%) పథకం కింద నిధులను మంజూరు చేయాలని విజప్తి చేశారు. అట్లాగే సిరిసిల్ల లేదా సిద్దిపేట జిల్లాలో సైనిక్ స్కూల్ ను ఏర్పాటు చేయాలని కోరుతూ కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈరోజు సాయంత్రం బండి సంజయ్ కుమార్ న్యూఢిల్లీలో రాజ్ నాథ్ సింగ్, గజేంద్రసింగ్ షెకావత్ లను వేర్వేరుగా కలిసి ఈ మేరకు వినతి పత్రాలు అందజేశారు.

తెలంగాణ రాష్ట్రంలో పర్యాటకాన్ని అత్యవసరంగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. రాష్ట్రాలకు మూలధన పెట్టుబడి కోసం ప్రత్యేక సహాయ (%ూూజ×%) పథకం కింద ఆయా ప్రాంతాలకు నిధులను మంజూరు చేయాలని విజప్తి చేశారు. బండి సంజయ్ విజ్ఞప్తిపట్ల గజేంద్రసింగ్ షెకావత్ సానుకూలంగా స్పందించారు. ఈ విషయంపై పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రాజ్ నాథ్ సింగ్ ను కలిసిన సందర్భంగా సైనిక్ స్కూల్ ఏర్పాటుపై వినతి పత్రం అందించారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలోని సిరిసిల్ల పట్టణం లేదా సిద్దిపేట జిల్లాలోని హుస్నాబాద్ పట్టణంలో సైనిక్ పాఠశాల లేని విషయాన్ని గుర్తు చేశారు. స్థానిక యువత భారత సాయుధ దళాల్లో చేరాలన్న ఆసక్తి గణనీయంగా పెరిగినప్పటికీ, ఈ జిల్లాల్లో సైనిక విద్యకు అవసరమైన అవకాశాలు లేవని చెప్పారు. "సైనిక్ పాఠశాలలు శిష్టాచారంతో, ప్రేరణతో, సేవాభావంతో కూడిన యువతను తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తాయి. ఈ సైనిక్ స్కూల్లో చేరిన విద్యార్థులు భవిష్యత్తులో భారత సాయుధ దళాల్లో చేరి గౌరవంగా దేశానికి సేవ చేస్తారు. సిరిసిల్ల లేదా హుస్నాబాద్లో ఇలాంటి పాఠశాల ఏర్పాటు చేయడం ద్వారా స్థానిక విద్యార్థులకు నాణ్యమైన విద్య, నాయకత్వ శిక్షణ అందే అవకాశం కలుగుతుంది. దీంతోపాటు గ్రామీణ ప్రాంతాల్లో దేశ జాతీయ ఐక్యత, దేశభక్తి భావనను పెంపొందించే అవకాశాలున్నాయి"అని పేర్కొన్నారు. కేంద్రం సైనిక స్కూల్ ను మంజూరు చేస్తే భూమి, మౌలిక సదుపాయాల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. బండి సంజయ్ వినతిపట్ల సానుకూలంగా స్పందించిన రాజ్ నాథ్ సింగ్ సిరిసిల్ల లేదా హుస్నాబాద్ పట్టణంలో సైనిక్ స్కూల్ ఏర్పాటు అవకాశాలపై తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

# తులం బంగారం ఎప్పుడిస్తారని అడిగితే లాఠీ చార్జ్ చేయిస్తారా... బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి

నిజామాబాద్ జిల్లాలోని భీంగల్ కు మంత్రి జూపల్లి కృష్ణారావు కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి బుధవారం విచ్చేశారు. స్థానిక బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి మంత్రిగారిని సాధారణంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మంత్రి గారిని ప్రశాంత్ రెడ్డి తులం బంగారం గురించి ప్రస్తావన తేగా, సభ కాస్త రస బసగా మారింది. ఈ సందర్భంగా వేముల ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ భీంగల్ లో కళ్యాణ లక్ష్మీ చెక్ ల పంపిణీ కార్యక్రమానికి వచ్చిన ఇంచార్జ్ మినిస్టర్ జూపల్లి కృష్ణారావు ఈ ప్రాంత ఎమ్మెల్యేగా బాధ్యతగా సాదర స్వాగతం పలికాను.



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఎన్నికలప్పుడు ఇప్పుడైతే లక్ష వచ్చే నెల ఇందిరమ్మ రాజ్యం వచ్చాక లక్ష తో పాటు తులం బంగారం అని హామీ ఇచ్చాడు. 16 నెలలు అయ్యింది ఇప్పటి వరకు ఇచ్చిన కళ్యాణ లక్ష్మీతో పాటు ఒక్కరికి కూడా తులం బంగారం ఇవ్వలేదు. 2500 ప్రతి మహిళలకు, 4000 రూపాయల పెన్షన్ అమలు చేయలేదు. ఋణమాఫీ ఈ నియోజకవర్గంలో 50 వేల పైన రైతులు ఉంటే 20 వేల మందికి అయ్యింది.ఇంకా 30 వేల రైతులకు కాలేదు. రైతు బంధు మార్చ్ 31 కళ్ళ టకీ టకీ మని పడుతుంది అన్నారు. ఇప్పటి వరకు అమలు కాలేదు. ప్రజల పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలపై అడిగితే మంత్రి అప్పులయినాయి, పిండి కొద్దీ రొట్టె అంటూ నిరాధార ఆరోపణలు చేస్తూ తప్పించుకొని ప్రయత్నం చేసాడు. అప్పులు ఎంత అయిన సంగతి గత ప్రభుత్వం ప్రతి సంవత్సరం అసెంబ్లీలో బడ్జెట్ సమావేశాల్లో పెట్టింది. ఇవన్నీ తెలిసి కూడా కాంగ్రెస్ పార్టీ,రేవంత్ రెడ్డి బట్టి విక్రమార్క అధికారము కోసం ఎన్నికల్లో అనేక హామీలు ఇచ్చింది. హామీలు అమలు చేయమని ప్రజల పక్షాన మా కార్యకర్తలు బయట ప్రశ్నిస్తే పోలీసులతో లాఠీ ఛార్జ్ చేపించారు. పోలీసు లాఠీ ఛార్జ్ లకు ,ఉద్యమ బెదిరింపులకు ఇక్కడ ఎవడు భయపడే వాడు లేడు. మేమంతా కేసీఆర్ పార్టీ సైనికులం.భయపడే వాళ్ళము కాదు. భీంగల్ సి.ఐ , పోలీసులు కావాలని కాంగ్రెస్ పార్టీ కనుసన్నల్లో పని చేస్తూ, మా %దీ=ూ% పార్టీ నాయకులపై ఇష్టారీతిగా లాఠీ ఛార్జ్ చేశారని అన్నారు. ప్రతి రోజు సండే కాదు.ప్రతి ఒక్కరి పేరు బుక్ లో రాసుకుంటాం. ఎవరైతే చట్టాన్ని అతిక్రమించి మా వాళ్లపై లాఠీ ఛార్జ్ చేశారో ఆ అధికారి సంగతి తప్పకుండా చూస్తాం. ఇప్పటి వరకు హుందాగా రాజకీయాలు చేసాను. కానీ కాంగ్రెస్ పార్టీ నీచ రాజకీయాలు చేస్తుంది. వారికి తగిన మూల్యం తప్పదు అని అన్నారు

# వందశాతం ఉత్తీర్ణత సాధించాలి : కలెక్టర్ పమేలా సత్పతి



. కరీంనగర్: జిల్లాలో ఓపెన్ స్కూల్ ద్వారా పదో తరగతి, ఇంటర్ పరీక్షలు రాస్తున్న వారంతా శ్రద్ధతో చదివి వందశాతం ఉత్తీర్ణత సాధించాలని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. కలెక్టరేట్ ఆడిటోరియంలో విద్యార్థులతో సన్నద్ధత సమావేశం నిర్వహించారు. అనారోగ్యం, వివాహం, కుటుంబ పరిస్థితులు వంటి వివిధ కారణాల చేత చాలా మంది పాఠశాల విద్యను మధ్యలోనే ఆపేస్తున్నారని, వారంతా ఓపెన్ స్కూల్లో చేరాలని సూచించారు.

# ఫైర్ వారోత్సవాలలో భాగంగా కిసాన్ నగర్ లో కరపత్రాల పంపిణీ ,

మండలంలోని ఫైర్ వారోత్సవాలు సందర్భంగా బుధవారం బాల్కొండ మండల కేంద్రంలోని కిసాన్ నగర్ %ూఋజ% ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కరపత్రాల పంపిణీ , మరియు అగ్నిప్రమాదల నివారణ అగ్ని ప్రమాదాల పట్ల జాగ్రత్తలతో కూడిన అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఇందులో ఇంచార్జ్ ఫైర్ ఆఫీసర్ బి శేఖర్ మరియు సిబ్బంది ఫైర్ స్టేషన్ బాల్కొండ వారు మరియు డా :స్రవంతి మెడికల్ ఆఫీసర్ మరియు సిబ్బంది పి హెచ్ సి కిసాన్ నగర్ పాల్గొనడం జరిగింది ,

# సీపీ గౌస్ ఆలంని మర్యాదపూర్వకంగా కలిసిన నరేందర్ రెడ్డి



కరీంనగర్: కరీంనగర్ లో శాంతిభద్రతల విషయంలో ఆహర్నిశలు కృషి చేస్తూ సమాజానికి దిక్సూచిగా నిలుస్తున్న గౌరవనీయులు %ఒ% గౌస్ ఆలం, ఐపిఎస్ గారిని స్థానిక కరీంనగర్ లోని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన వి.ఎన్.ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు "ఆల్ఫోర్స్ "డా.వి.నరేందర్ రెడ్డి.

# అయిజ పట్టణానికి నూతన ప్రభుత్వ ఏటిసి(అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్) వృత్తి విద్యా కళాశాలను మంజూరు చేయాలి




అయిజ పట్టణంలో పత్రిక విలేకరుల సమావేశం సందర్భంగా రామచంద్రారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 16 నెలల కాలంలో సుమారు 16 ప్రభుత్వ ఏ టి సీ ప్రభుత్వ ఐటిఐ వృత్తి విద్యా కళాశాలలు రాష్ట్రంలో వివిధ నియోజకవర్గాలకు మంజూరు చేయటం జరిగింది.తెలంగాణ రాష్ట్రంలో దక్షిణాన చిట్ట చివరి ఆంధ్ర,కర్ణాటక, తెలంగాణ సరిహద్దులతో కూడిన పట్టణం అయినా అయిజ పట్టణానికి ప్రభుత్వ ఐటిఐ/ఏటీసీ వృత్తి విద్య కళాశాల అవసరం లేదా? ఇక్కడ ప్రజలకు వృత్తివిద్య కళాశాల ఏర్పాటు కావడం ద్వారా ఉపాధి అవకాశాలు పెరగడం ఇష్టం లేదా? ఇక్కడి ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ మరియు అధికార పార్టీ నాయకులు ముఖ్యమంత్రి ని అడగడం లేదా? 2026 నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా అయిజ నియోజకవర్గము ఏర్పాటు అయినట్లయితే మీరు ఇక్కడ పోటీ చేయరా? అయిజ పట్టణానికి సంబంధించి అవసరమైన విద్య సంస్థల ఏర్పాటుపై పూర్తి నిర్లక్ష్య ధోరణితో అధికార పార్టీ నాయకులు %ు% ఎమ్మెల్యే ఎంపీ ఎమ్మెల్సీ లు ఉన్నారు. ఇక్కడ ప్రజలకు వారి పిల్లలకు ఉన్నత విద్య అవసరం లేదా? ఇక్కడ ప్రజలతో ఓట్లు వేయించుకొని ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయ కుండా ప్రజలను మోసం చేస్తున్నారు? ముఖ్యమంత్రి దృష్టికి అయిజ పట్టణ అభివృద్ధి గురించి ఎమ్మెల్యే,ఎమ్మెల్సీ, ఎంపీ, మాజీ ఎమ్మెల్యే ఎప్పుడైన తీసుకెళ్లారా? అయిజ పట్టణానికి అవసరమైన ఉన్నత విద్యాసంస్థల ఏర్పాటు పై రాష్ట్ర ప్రభుత్వం దగ్గర ఏమైనా ప్రణాళికలు ఉన్నాయా? ఇప్పటికైనా అయిజ పట్టణానికి అవసరమైన ఉన్నత విద్యాసంస్థల ఏర్పాటుకై అధికార,ప్రతిపక్ష నాయకులు ముఖ్యమంత్రి ని కలవండి మంజూరు చేయించండి లేని పక్షంలో అయిజ పట్టణ మండల ప్రజలతో కలిసి విద్యాసంస్థల ఏర్పాటుకై ఉద్యమ కార్యాచరణను రూపొందిస్తామని అన్నారు ఈ కార్యక్రమం లో కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడికొండ భీమ్ సేన్ రావు, వీరయ్య ఆచారి, లక్ష్మణ్ ఆచారి, నర్సింహా ముదిరాజ్, రఘు, రాజు, నర్సింలు తదితరులు పాలుగోన్నారు.....

# మిషన్ భగీరథ పైపు జాయింట్ ఊడిపోవడంతో భారీగా రోడ్డు మీద కి వరద నీరు.



.ములుగు జిల్లా వాజేడు మండలంలోని జగన్నాధపురం సమీపంలోని రాజీవ్ నగర్ కాలనీలోని ఫోర్ వే లైన్ రహదారి ప్రకన మిషన్ భగీరథ పైపు జాయింట్ విడిపోవడంతో అందులో నుంచి నీరు బారీగా రోడ్ల మీదికి చేరి ఓ చిన్న పాటి కెనాల్ కాలువని తలపించింది. వెంటనే గ్రామపంచాయతీ సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో అటువైపు వెళ్లే గేటు వాల్ని ఆపేయడంతో నీటి ప్రభావం తగ్గింది. వెంటనే జెసిపి సహాయంతో ఇళ్లలోకి నీరు చేర కుండ. ఫోర్ వే లైన్ లో భాగంగా కాలవ తీయడంతో అందులో నీటినీ నిలువ చేశారు.

# త్వరలో తాండూరుకు మరో మూడు డీసీసీబీ బ్యాంకులు ప్రారంభిస్తాం

-ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి



తాండూర్ నియోజకవర్గం పరిదిలో.యాలాల్ మండలం లక్ష్మీ నారాయణపూర్ గ్రామంలో త్వరలో తాండూరుకు మరో ముడు డిసిసిబి బ్యాంకులు ప్రారంభీస్తాం హైదరాబాద్ జిల్లా సహకర కేంద్ర బ్యాంకు(ఎచ్ డిసిసిబి) లక్ష్మీనారాయణపూర్ నూతనశాఖప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై, ప్రారంభించిన తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో డీసీసీబీ బ్యాంకులు పట్టణాలకే పరిమితం అయ్యేవి.నేను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత మారుమూల గ్రామాల రైతులకు లబ్ది చేకూర్చాలని నాబార్డ్ వారిని సంప్రదించి, లక్ష్మీనారాయణపూర్ కు బ్యాంకు తీసుకురావడం జరిగింది.తాండూరులో రైతుల డిమాండ్ మేరకు త్వరలో మండలానికి ఒకటి చొప్పున డీసీసీబీ బ్యాంకును ప్రారంభించే విధంగా కృషి చేస్తాం.బ్యాంకు సబ్సిడీ ద్వారా వ్యాపారాలు, వ్యవసాయ అభివృద్ధికి, రైతులకు ఎంతో మేలు జరుగుతుంది. రైతులు ప్రైవేటు బ్యాంకులను సంప్రదించకుండా,డీసీసీబీ బ్యాంకులను సద్వినియోగం చేసుకొవాలి.రైస్,దాల్ మిల్లులు నిర్మించుకునే వారికి సబ్సిడీ ఋణాలు అందిస్తాం ఈకార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ సత్యయ్య ,డీసీసీబీ డైరెక్టర్ లు, సొసైటీ చైర్మన్ లు, మార్కెట్ కమిటీ చైర్మన్ లు, ప్రజాప్రతినిధులు నాయకులు, అధికారులు ఉన్నారు..

# సీఎం సహాయ నిధి 42,000 రూపాయల చెక్కును లబ్ధిదారులకు అందజేసిన ఎమ్మెల్యే



గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గట్ట మండల పరిధిలోని గొర్లఖాన్ దొడ్డి గ్రామానికి చెందిన జయలక్ష్మి కు చికిత్స నిమిత్తం గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి చేతుల మీదుగా సీఎంహాసహాయం నిధి క్రింద 42,000 వేల రూపాయల చెక్కును వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ తిమ్మప్ప, మాజీ వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు, మాజీ జెడ్పికో ఆప్షన్ మెంబెర్ ఇమామ్ సాబ్, అహ్మద్, నారాయణ, నర్సింహులు, సిద్దప్ప నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విశ్వసనామ సంవత్సరం చైత్రమాసం సంకష్టహార చతుర్థి వేడుకలు

-ముఖ్య అతిథులుగా మాజీ మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్



షాద్ నగర్ నియోజవర్గం పట్టణ కేంద్రంలో గణేష్ దేవాలయంలో విశ్వసనామ సంవత్సరం చైత్రమాసం చతుర్థి వేడుకల సందర్భంగా 20 వ వార్డు వినాయక గంజ్ లోని గణేష్ దేవాలయం లో పట్టణ సాయి మిత్ర యూత్ అసోసియేషన్ అధ్యక్షులు మలగారి సత్యనారాయణ ఆధ్వర్యంలో సోమవారం చైత్ర మాసం సంకష్ట హర చతుర్థి పూజలు చేసినారు. తదనంతరం శివయ్యకు ప్రత్యేక పూజ అర్చన నిర్వహించారు.ఇట్టి పూజ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా షాద్ నగర్ పట్టణ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కొందూటి నరేందర్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. బిఆర్ఎస్ నాయకుడు నందకిషోర్ పుట్టిన రోజు సందర్భంగా మాజీ చైర్మన్ కొందూటి నరేందర్, మలగారి సత్యనారాయణ మిత్ర బృందం ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈరోజు అన్న ప్రసాద వితరణ దాత మరోటియా గజానంద్.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు యుగంధర్, నందకిషోర్,13వ వార్డు మాజీ కౌన్సిలర్ కానుగు అనంతయ్య,అంతటి కోటి లింగం గౌడ్, అభిలాష్, గోపాల్, ఏ సాగర్, అమరలింగేశ్వర ప్రవీణ్, శ్రీధర్, బిక్కుమల్ల శ్రీనివాస్ దంపతులు,ఆగిరు కృష్ణయ్య దంపతులు, సాయి ఈశ్వర్ రెడ్డి దంపతులు,శేఖర్ రెడ్డి దంపతులు,కలకొండ గోపాల్,కాంగ్రెస్ నాయకుడు కత్తి శేఖరప్ప,నందు, శ్రీనివాస్,కుమార్ గౌడ్, ఆలయ ట్రస్ట్ సభ్యులు శంకర్ లాల్ లాహెూటి, గోవింద్,మహావీర్,భరత్, రాజేష్ మాలాని,ఆలయ పూజారి పండిట్ రాజన్ శాస్త్రి,విష్ణు శాస్త్రి, అర్చకులు మహిళలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కారమవ్వాలి

-పెండింగ్ పనులు పూర్తవ్వాలి
-రైల్వేశాఖ రివ్యూలో అధికారులకు
-ఎంపీ డికె. అరుణ దిశానిర్దేశం



మహబూబ్ నగర్ జిల్లా పట్టణ కెంద్రంలో సమస్యలు పరిష్కారంమవ్వాలి పెండింగ్ పనులను పూర్తిచేయాలి క్యాంప్ కార్యాలయంలో రైల్వేశాఖ రివ్యూలో అధికారులతో ఎంపీ డికె. అరుణ ఉన్నత స్థాయి సమీక్ష పార్లమెంట్ పరిధిలో పెండింగ్ లో ఉన్న రైల్వే పనులు,రోబు,రుబు ల నిర్మాణం,పురోగతిపై రివ్యూ ముఖ్యంగా మహబూబ్ నగర్ లో వెూతినగర్,న్యూ గంజ్,టిడిగుట్ట,వీరన్నపేట, పోలిటెక్నిక్ కాలేజీ వరకు డబ్లింగ్ పనులు,భూసేకరణ ఇబ్బందులపై చర్చ పార్లమెంట్ పరిధిలోని మహబూబ్ నగర్, దేవరకద్రలలో రోబ్,డబ్లింగ్ పనుల కోసం భూసేకరణ ఇబ్బందులు,మరి ముఖ్యనంగా తిమ్మసాని పల్లి,బొక్కలోనిపల్లి ప్రాంతాల్లో రైల్వే గేట్ ఇబ్బందులు,రూబు ఏర్పాటు పై చర్చఅటు మక్తల్ పరిధిలోని దేవరపల్లిలో రైల్వే ట్రాక్ కింద నుంచి పైప్ లైన్ ఏర్పాటుదేవరకద్రలో రుబ్ %ు% కౌకుంట్ల వద్ద రూభ్,రైల్వే ట్రాక్ పరిధిలోని ఇతర సమస్యలపై కీలక చర్చలుడోకూరు రూభ్ పనుల్లో జాప్యం పై ఆరా స్థానిక ప్రజల ఇబ్బందులను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం మార్గాలపై చర్చమా దృష్టికి వచ్చిన రైల్వే సమస్యలకు సాధ్యమైనంత త్వరగా పరిష్కారం చూపుతామన్న రైల్వే శాఖ అధికారులు ఈ రివ్యూ లో పాల్గొన్న అర్ డిఓ మున్సిపల్ కమీషనర్, రైల్వే శాఖ అధికారులు ఈ కార్యక్రమం లో రైల్వే శాఖ అధికారులు సంజయ్ కుమార్,డి జగదీష్, ఎమ్ ఎన్ ఎస్ రాజు తోపాటు మహబూబ్‌నగర్ ఆర్డీవో ఎనుముల.నవీన్, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి,డిప్యూటీ ఈఈ దిలీప్ కుమార్, ఏఈఈ రొక్కేందర్ రెడ్డి, డీఈఈ జైపాల్ రెడ్డి,ఏఈఈ శివానంద్,సర్వేయర్ పి.రాఘవేందర్ తో పాటు పలువురు రైల్వేశాఖ అధికారులు,ఇంజినీర్లు పాల్గొన్నారు.

# చెట్లు నరికే పై అనుమతులు తీసుకున్నారా? లేదా?

- ప్రభుత్వ వ్యవహారంపై సుప్రీంకోర్టు సీరియస్



హైదరాబాద్ పట్టణ కేంద్రంలో చెట్లు నరికే పై అనుమతులు తీసుకున్నారా? లేదా? ప్రభుత్వం వ్యవహారంపై సుప్రీంకోర్టు సీరియస్ సెంట్రల్ యూనివర్సిటీ కంచ గచ్చిబౌలి భూముల వివాదంపై సుప్రీంకోర్టు లో విచారణ ముగిసింది. మొత్తం పరిణామాలపై రాష్ట్ర ప్రభుత్వంతో పాటు ఎంపవర్డ్ కమిటీని అఫిడ విట్ దాఖలు చేయాలని ధర్మాసనం ఆదేశించగా ఈ మేరకు ఇవాళ జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ అగస్టీన్ జార్జ్ మసీహ్‌తో ద్విసభ్య ధర్మాసనం మరో సారి విచారణ చేపట్టింది. అయితే,విచారణ సందర్భంగా కంచ గచ్చిబౌలి భూముల్లో చెట్ల నరికివేతపై చెట్ల నరికివేతపై కోర్టు మరోసారి సీరియస్ అయింది.ఇష్టానుసారంగా చెట్లను నరికి సమర్ధించుకోవడం ఏంటని జస్టిస్ బీఆర్ గవాయి ఆగ్రహం వ్యక్తం చేశారు.చెట్ల పునరుద్ధర ణపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఓ ప్రణాళికతో రావాలని సూచించింది. పర్యవరణ పరిరక్షణలో తాము ఎట్టి పరిస్థితుల్లో రాజీ పడే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు.ఈ విషయంలో రాష్ట్ర సీఎస్‌ను కాపాడాలను కుంటే.. విధ్వంసం సృష్టిం చిన 100 ఎకరాలను ఎలా పునరుద్ధరిస్తారో చెప్పాలని కోర్టు ప్రభుత్వం తరపు న్యాయవాదిని ప్రశ్నించింది. ఈ క్రమంలోనే ప్రభుత్వ తరపు న్యాయవాది బదులిస్తూఫేక్ వీడియోలతో విపక్షాలు ప్రభుత్వంపై దుష్ప్రచారం చేశాయని ధర్మాసనానికి తెలిపారు.మినహాయింపునకు లోబడే చెట్లను తొలగించామని అన్నారు.ఆ భూముల్లో ప్రస్తుతం అన్ని పనులు నిలిపివేశామని పేర్కొన్నా రు.భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరా వృతవం కానివ్వబోమని ప్రభుత్వం తరపు లాయర్ కోర్టుకువిన్నవించారు.వాదోపవాదాలు విన్న ధర్మాసనం తీర్పు విషయం లో స్టేటస్ కో కొనసాగుతుం దని పేర్కొంది.అదేవిధంగా తదుపరి విచారణను మే 15కు వాయిదా వేసింది. అదేవిధంగా భూముల్లో పర్యవరణాన్ని ఎలా పునరుద్ధరిస్తారు.. ఎంతకాలంలో చేస్తారు, జంతువులను ఎలా సంరక్షిస్తారో చెబుతూ 4 వారాల్లో ప్రణాళికను ఫైల్ చేయాలని మధ్యంతర ఉత్తర్వులు కూడా కోర్టు జారీ చేసింది.

# అంగన్వాడీ సెక్టార్ లో పోషక పక్షం అవగాహన కార్యక్రమం

-ముఖ్య అతిథిగా ఎంపిఓ జగదీష్, సిడిపిఓ రాధికా



మహబూబ్ నగర్ జిల్లా పట్టణ పరిదిలో హన్వద మండలం సెక్టర్ లో టంకర కొత్తపేట గ్రామ పంచాయతీ స్థాయిలో అంగన్వాడీ సెంటర్ లో పోషణ పక్షం ప్రోగ్రాం నిర్వహించడం జరిగిందిఈ కార్యక్రమానికి గ్రామంలో గల గర్భిణీ స్త్రీలు బాలింతలు అంగన్వాడీ చిన్నారులకు పోషకాహారం యొక్క విశిష్ట తను గురించి అవగాహన కల్పించడం జరిగింది. అనంతరం పోషణ ఆహారం అభియాన్ కార్యక్రమంలో1000డేస్ మరియు గర్భిణీ జాగ్రత్త లు పోషకా హారమ్ గురించి చర్చించారు.ఎంపిఓ జగదీష్.సిడిపిఓ రాధికా మాట్లాడుతూ గుడ్లు పంపు దినుసులు ఆకు కూరలు కూరగాయలు తీసుకోవాలిఅన్నారు.ఎల్ సీడీఎస్ సూపర్వైజర్ యాదమ్మ.ఆశ అంగన్వాడీ టీచర్స్ తల్లులు బాలికలు మహిళాలు తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ వ్యాపార సంస్థల్లో ఈడీ సోదాలు

-ఈడీ అధికారుల పర్యటన



హైదరాబాద్ పట్టణ కెంద్రంలో వ్యాపార సంస్థ ల్లో ఈడీ అధికారుల పర్యటన తెలంగాణలో మరోసారి ఈడీ అధికారుల సోదాలు తీవ్ర కలకలం సృష్టించాయి, సురానా ఇండస్ట్రీతో పాటు సాయి సూర్య డెవలపర్స్ కంపెనీల పై ఈడీ సోదాలు నిర్వహిస్తుంది,సురానా కి అనుబంధంగా సాయి సూర్య డెవలపర్స్ పనిచేస్తుందని సమాచారం. ఈ నేపథ్యంలో బోయిన్‌పల్లి, సికింద్రాబాద్, జూబ్లీ హిల్స్,మాదాపూర్ ప్రాంత ల్లో ఈడి అధికారులు సోదాలు చేస్తున్నారు.చెన్నై నుంచి వచ్చిన ప్రత్యేక ఈడి బృందాలు నాలుగు ప్రాంతాల్లో ఈ సోదాలను నిర్వహిస్తున్నాయి.ఈ దర్యాప్తులో సంస్థల చైర్మన్‌లు,మేనేజింగ్ డైరెక్టర్లు ప్రధానంగా విచారణ ఎదురుకోనున్నా రు.సురానా గ్రూప్ చెన్నై లోని ప్రముఖ బ్యాంకు నుం డి వేల కోట్ల రూపాయల రుణాలను పొందినట్టు సమాచారంఅయితే, ఆ రుణాలను తిరిగి చెల్లించకుండా ఎగ్గొట్టినట్లుగా అధికారులు అనుమానిస్తున్నారు. ఇదివరకే సురానా గ్రూపుపై సీబీఐ కేసు కూడా నమోదు అయింది. ఇక సురానా గ్రూపుకు అనుబంధంగా ఉన్న సాయి సూర్య డెవలపర్స్ సంస్థపై కూడా అనుమానాలు వ్యక్తం కావడంతో,ఈడీ సోదాలు అక్కడి కార్యాలయాల్లోను కొనసాగుతున్నాయి.ఈ రెండు సంస్థల మధ్య ఆర్థిక లావాదేవీలు,రుణ వినియోగంపై లోతుగా పరిశీలన జరుపుతోంది ఈడి. ఈ సోదాల నేపథ్యంలో హైదరాబాద్ వ్యాపార వర్గాల్లో కలకలం రేగింది.

# హనుమాన్ విగ్రహాన్ని నిర్మించేందుకు భూమి పూజ.

ములుగు జిల్లా వాజేడు మండలంలోని జగన్నాపురం గ్రామంలోని ఆంజనేయ స్వామి విగ్రహాన్ని నిర్మించేందుకు భూమి పూజ చేశారు .ఇది గతంలో జగన్నాధపురం బస్టాండ్ అవల్లలో ఉంది. నూతన %శ% గా చేపట్టిన ఫోర్ వె లైన్ లో భాగంగా. హనుమాన్ విగ్రహన్ని తొలగించాడం జరిగింది. ఇప్పుడు ముత్యాలమ్మ దేవత ప్రక్కన మంగళవారం రోజున పురోహితుడు వేదమంత్రాలు చదివి కొబ్బరికాయ కొట్టి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గ్రామస్తులు యువకులు పాల్గొన్నారు.



# గుంట్టిపల్లి గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటు

గుంట్టిపల్లి గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటు కోసం గ్రామస్తులు రూపాయలు 1,06,000/-, అక్షరాల (ఒక లక్ష ఆరు వేల రూపాయలను) చందాలు వసూలు చేసి సీసీ కెమెరాల టెక్నీషియన్ అభినవ్ కి అందజేయడం జరిగింది. నేర రహిత సమాజ నిర్మాణంలో సీసీ కెమెరాల పాత్ర కీలకమని ఆత్మకూరు ఎస్సై నరేందర్ అన్నారు.

సీసీ కెమెరాలు వల్ల ఉపయోగాలు.

1. సీసీ కెమెరాల ఏర్పాటు ద్వారా నేరాల నియంత్రణ, జరిగిన నేరాలను చేదించుటకు ఉపయోగపడతాయని అన్నారు.

3. అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయవచ్చన్నారు.

4. దొంగతనాలు జరిగిన సందర్భాలలో నేరస్తులను గుర్తించుటకు మరియు పట్టుకోవడంలో సీసీ కెమెరాలు సహాయపడతాయని తెలిపారు.

5. గ్రామాల్లోకి లేదా పట్టణాలలోకి అపరిచిత వ్యక్తులు లేదా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులు వచ్చినట్లయితే వాళ్ల ఉనికిని కనిపెట్టడానికి సీసీ కెమెరాలు ఉపయోగపడతాయి.




6. ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం.

ఇట్టి కార్యక్రమంలో గుంటుపల్లి గ్రామ సర్పంచ్ ప్రకాష్ ఉప సర్పంచ్ మనోహర్, వార్డ్ మెంబర్ రవి, వెంకటన్న, ఎల్లన్న, చిన్న మాసన్న, బండాలన్న, కే రాములు మొదలగు గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగింది.

ఈ సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాలలో సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రజలు ముందుకు రావాలని కోరడం జరిగింది.

ఇట్లు,
ఎస్ఐ నరేందర్ ఆత్మకూరు పోలీస్ స్టేషన్.

## నంచర్ల గ్రామంలో ఐకెపి వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం

-ముఖ్య అతిథులు గా మండల అధ్యక్షులు కెయం నారాయణ. పిఎసిఎస్ చైర్మన్ లక్ష్మీనారాయణ




మహబూబ్ నగర్ జిల్లా పట్టణ పరిధిలో మహమ్మదాబాద్ మండలం నంచర్ల గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం సందర్భంగా అనంతరం మండల అధ్యక్షులు కేం నారాయణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు మెచ్చిన కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వం అనేక పథకాలు ప్రజల ముందుకు తీసుకువస్తుంది ముఖ్యంగా రైతులకు రుణమాఫీ 500 రూపాయలు బోనస్ వడ్ల కొనుగోలు కేంద్రాలలో రైతులకు క్వింటాలుకు ఎక్కువ ధర కల్పించడం రైతుల ప్రభుత్వంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని ప్రతి పేదవాడి ఇంటిలో సన్న బియ్యం తినాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కళ నెరవేరిందని సీఎం సహాయనిధి చెక్కులను బాధితులకు ఇవ్వడం జరిగిందని ఇకముందు కూడా ఎన్నో పథకాలు తేనుందని రైతులను ఆదుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమానికి పిఎసిఎస్ చైర్మన్ గిరమోని లక్ష్మీనారాయణ. సిఈఓ ఆషన్న. ఎఓ నరేందర్. మాజీ ఎఈఓ మమత. కోఆప్షన్ నెంబర్ ఈసా బస్రవి జిల్లా నాయకులు గంగారం లక్ష్మి కాంత్ రెడ్డి యూత్ కాంగ్రెస్ లీడర్ నింగణ పల్లి మాదు. గాదిర్యాల్ చేంద్రయ్య. ఐకెపి బృద్దం సినియర్ నాయకులు కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ సెక్టార్ లో పోషక పక్షం అవగాహన సదస్సు

-ఎల్ సిడిఎస్ సూపర్ వేజర్ భాగ్యలక్ష్మి



నారాయణపేట జిల్లా పట్టణ పరిదిలో కోయిల్ కోండా మండలం కోత్లాబాద్ సెక్టర్ లో సెరివేంకటపూర్ గ్రామ పంచాయతీ స్తాయిలో అంగన్వాడీ సెంటర్ లో పోషకాఆహరం పక్షం ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి గ్రామంలో గల గర్భిణీ స్త్రీలు బాలింతలు అంగన్వాడీ చిన్నారులకు మహిళా పోషకాహారం యొక్క విశిష్ట తను గురించి ప్రతేకంగా అవగాహన కల్పించడం జరిగింది. అనంతరం పోషణ అభియాన్ కార్యక్రమంలో భాగ్యలక్ష్మి మాట్లాడుతూ గుడ్లు పంపు దినుసులు ఆకు కూరలు తీసుకోవాలి ఎల్ సీడీఎస్ సూపర్వైజర్ భాగ్యలక్ష్మి డాక్టర్ సాదాణ పిఎస్ హెచ్ మ్. ఎన్ మ్. ఆశ అంగన్వాడీ టీచర్స్ జ్ఞానేశ్వరి రాజేశ్వరి తల్లులు కిషోరా బాలికలు మహిళాలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి గ్రామంలో పోషక పక్షంపై అవగాహన కల్పించాలి

-ఎంపీడీవో శ్రీనివాసరావు




దేవరకద్ర మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం లో బుధవారం పోషణ పక్షం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతితులుగా ఎంపీడీవో శ్రీనివాసరావు,వైద్యాధికారి శరత్ చంద్ర,డిస్టిక్ కో ఆర్డినేటర్ నరేందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు ఆకుకూరలు,గుడ్డు, పాలు లాంటి పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా పోషక విలువలు కలిగిన ఆహారం అందించడం జరుగుతుంది. కావున గర్భిణీలు బాలింతలు సద్వినియోగం చేసుకోమన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ పరాంకుశం, సూపర్వైజర్లు అరుణ, కమల, గీత కుమారి, వెంకటేశ్వరమ్మ, జ్యోతి, సుశీల గర్భిణీలు బాధితులు పాల్గొన్నారు.

## సిసిఈ మార్కులు ఆన్ లైన్ లో నమోదు చేయాలి

- విద్యాధికారి యం. బలరాం



ప్రాథమిక పాఠశాలల్లో సమ్మేటివ్ 2 పరీక్షలు ముగిసిన నేపథ్యంలో సి సి ఈ మార్కులను సత్వరమే తెలంగాణ స్కూల్ ఎడ్యుకేషన్ వెబ్సైట్ లో నమోదు చేయాలని దేవరకద్ర మండలం విద్యాధికారి యం. బలరాం ఉపాధ్యాయులకు సూచించారు. దేవరకద్ర మండలం చౌదర్ పల్లి ప్రాథమిక పాఠశాల ను బుధవారం యం ఈ ఓ బలరాం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులతో యం ఈ ఓ సమీక్ష నిర్వహించి పరీక్షల నిర్వహణ పూర్తి అయిన నేపథ్యంలో తక్షణ బాధ్యతగా సిసిఈ మార్కులను ఆన్ లైన్ లో నమోదు చేసి విద్యార్థుల ప్రగతి పత్రాలను సిద్ధం చేయాలని కోరారు. ఈ విద్యా సంవత్సరం ముగింపు సందర్భంగా ఈ నెల 23న పాఠశాలల్లో విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం ( పి టి యం ) ను నిర్వహించాలని కోరారు. ప్రతి విద్యార్థికి ప్రగతి పత్రం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో పాఠశాల హెచ్ యం విజయ లక్ష్మీ, ఉపాధ్యాయులు, సుధాకర్ రెడ్డి, భారతి, వీరమహేందర్ , ఎస్ ఎస్ ఈ ఉద్యోగి చంద్ర శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## చలో వరంగల్ బీఆర్ఎస్ రజతోత్సవ సభకు కార్యకర్తల సమాయత్తం



ఈ నెల 27 న ఛలో వరంగల్ సభను ఘనవిజయంగా నిర్వహించేందుకు దేవరకద్ర నియోజకవర్గకేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు జెట్టి నరసింహా రెడ్డి ఆధ్వర్యంలో మండల స్థాయి విస్తృత సమావేశం నిర్వహించబడింది. ఈ సందర్భంగా జెట్టి నరసింహ రెడ్డి మాట్లాడుతూ ప్రతి గ్రామం నుంచి కార్యకర్తలు భారీగా తరలివచ్చేందుకు గ్రామ పార్టీ అధ్యక్షులు కృషి చేయాలని సభను విజయవంతం చేయడంలో మీ పాత్ర ఎంతో కీలకమని వారు అన్నారు. కార్యకర్తలతో సమావేశం అనంతరం ఛలో వరంగల్ పోస్టర్ ను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు , మండలంలోని ఆయా గ్రామాల పార్టీ అధ్యక్షులు మరియు మాజీ సర్పంచ్ లు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాది హామీలో భాగంగా బాలల సంరక్షణపై అవగాహన కార్యక్రమం.




బింగిదొడ్డి గ్రామం ఐజ మండలంలో బాలల సంరక్షణ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంను ఉద్దేశించి డీసీపీవో నరసింహ గారు మాట్లాడుతూ 1098 అను నెంబర్ బాలలకు గల సమస్యలను పరిష్కరించడం కోసం 24 గంటలు అందుబాటులో ఉ ంటుంది. కాబట్టి మన జిల్లాలో ఎక్కడైనా బాల్యవివాహాలు కానీ బాల కార్మికులుగా పనిచేస్తున్న పిల్లలు గానీ భిక్షాటన చేస్తున్న పిల్లలుగాని తల్లిదండ్రులు లేని పిల్లలు గాని మొదలైన వారిని ఎక్కడైనా గమనించినట్లయితే 1098 కి సమాచారం అందించగలరు. అలాగే బాల్యవివాహాలు చేయడం వలన ఆడపిల్లలు అనేక రకాలైన సమస్యలను ఎదుర్కోవడం జరుగుతుంది. ముఖ్యంగా 18 సంవత్సరాలు నిండకముందు ఆడపిల్లలకు శరీర అవయవాలలో ఎదుగుదల ఉండదు కాబట్టి బాల్యవివాహాలను నిషేధించడం జరిగింది. అలాగే బాలలు ప్రతిరోజు స్కూల్ కి వచ్చి శ్రద్ధగా చదువుకోవాలి. చదువు పట్ల శ్రద్ధ వహించినప్పుడు తల్లిదండ్రులు కూడా బాల కార్మికులుగా మార్చే ప్రమాదం ఉంది. అలాగే బాల్యవివాహాలు చేసే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి, డీసీపీవో, ఓ ర్ డబ్ల్యూ, ఫీల్డ్ అసిస్టెంట్, టెక్నికల్ ఆఫీసర్, చైల్డ్ హెల్ప్ లైన్ కేసు వర్కర్ నవీన్, సోషల్ వర్కర్ పద్మ మేడం గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

## శ్రీ శ్రీ అనంత పద్మనాభ స్వామి వారి ఆలయ కమిటి పాలకవర్గ సభ్యుల ప్రమాణ సికారం

-ముఖ్య అదితిగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్ నగర్ నియోజకవర్గం పరిదిలో కోత్తూరు మండలం పెంజర్ల గ్రామ పంచాయతీ శివారులో పెంజర్ల శ్రీశ్రీఅనంతపద్మనాభ స్వామి ఆలయ కమిటీ పాలకవర్గ ప్రమాణ స్వీకారంలో పాల్గొన్న ఎమ్మెల్యే రెండోసారి ఆలయ నూతన చైర్మన్ గా బెజవాడ అనిత రెడ్డి మాజీ జెడ్పిటిసి మామిడి శ్యామ్ సుందర్ రెడ్డి సహకారంతో అబ్బురపడేలా ఆలయం తెలంగాణలోనే ఒక ప్రాముఖ్యత గల ఆలయంగాతీర్చిదిద్దుతామని చెప్పినఆలయ కమిటీ చైర్మన్ బెజవాడ అనిత రెడ్డి దైవచింతనతో మానసిక ప్రశాంతత ఏర్పడుతుందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. కొత్తూరు మండల పరిధిలోని పెంజర్ల అనంతపద్మనాభ స్వామి ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌల్లపల్లి ప్రతాపరెడ్డి, మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్ ముఖ్యఅతిథిగాహాజరయ్యారు. అనంతరం ఎండోమెంట్ అధికారులు పాలకవర్గంతో ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అనంత పద్మనాభ స్వామి ఆలయం రాష్ట్రంలో అరుదుగా ఉ న్నాయనిచెప్పారు. పెంజర్ల లోని అనంత పద్మనాభ స్వామి ఆలయం చూడచక్కగా తీర్చిదిద్దారని కితాబునిచ్చారు. ఇక్కడికి వచ్చిన భక్తులకు ఈ ప్రకృతి తో పులకించి పోతారని చెప్పారు. పెంజర్ల ఆలయ కమిటీ చైర్మన్ గా బెజవాడ అనిత రెడ్డి పెంజర్ల అనంత పద్మనాభ స్వామి ఆలయ కమిటీ చైర్మన్గా బెజవాడ అనితారెడ్డి,డైరెక్టర్ గా కుమ్మరి రమేష్,మామిడి పద్మా రెడ్డి,శంకర్ యాదవ్, దేశాల రమేష్ లను ఎండోమెంట్ అధికారులు ప్రమాణ స్వీకారం చేయించారు. మాజీ జెడ్పిటిసి మామిడి శ్యాంసుందర్ రెడ్డి సహకారం మరువలేనిది. అనంత పద్మనాభ స్వామి ఆలయాన్ని



సుందరంగా తీర్చిదిద్దడంలో మాజీ జెడ్పిటిసి మామిడి శ్యాంసుందర్ రెడ్డి సహకారం మరువలేనిదని గ్రామస్తులు, యువకులు,ఆలయ కమిటీ నూతన చైర్మన్ బెజవాడ అనితారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా చేర్మెన్ మాట్లాడుతూ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తో మాట్లాడి సీసీ రోడ్డు వేసేందుకు మాజీ జెడ్పిటిసి శ్యాంసుందర్ రెడ్డి ఎంతో కృషి చేశారని ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ విశ్వం,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గొంగళ్ల హరినాథ్ రెడ్డి,మున్సిపాలిటీ అధ్యక్షుడు జాండగూడెం సుదర్శన్ గౌడ్,రఘు,బాబర్ ఖాన్,మాజీ సర్పంచ్ అంబటి ప్రభాకర్,నందిగామ మండల అధ్యక్షుడు జంగ నరసింహ,మాజీ ఎంపీటీసీలు చంద్రపాల్ రెడ్డి, కుమారస్వామి గౌడ్,కొమ్ము కృష్ణ,దయ్యాల మల్లేష్,యువ నాయకుడు నవీన్ చారి, బోకుల రాజు,దేశాల జైపాల్, మాజీ కమిటీ సభ్యుడు నందిగామ సుధాకర్,మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దేశాల భీమయ్య,కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిబంధనాలకు విరుద్ధంగా నడుపుతున్న ప్రవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో ఎంఈఓ శ్రీనివాస్ గౌడ్ కి మండల విద్యాశాఖ అధికారి కి వినతిపత్రం ఈ సందర్భంగా యూఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి వామన్ పల్లి రంగస్వామి పిడిఎస్ యూ జిల్లా అధ్యక్షులు హలీం పాషా లు మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో ప్రభుత్వ నిబంధనాల ప్రకారం ప్రైవేటు పాఠశాలలో ఒంటి పూట బడులు మధ్యాహ్నం వరకే నిర్వహించాలని నిబంధనలో ఉన్న ప్రైవేటు పాఠశాల యాజమాన్యం ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతూ ఉదయం నుంచి సాయంత్రం వరకు పాఠశాలలు నడుపుతున్నారు. ప్రైవేటు స్కూల్ యాజమాన్యల ఆగడాలకు అడ్డు అదుపు లేకుండా పోతుంది ఫీజుల విషయంలో తల్లిదండ్రులను అడగకుండా క్లాస్ రూమ్ లో విద్యార్థులను నిలబెట్టి తోటి విద్యార్థుల ముందు విద్యార్థిలను అవమానించి మానసిక ఇబ్బందికి గురి చేస్తున్నారు. ఫీజులు కట్టని తల్లిదండ్రుల పిల్లలకు లెటర్లు రాసి ఇంటి దగ్గర మీ తల్లిదండ్రులకు చూపెట్టండి అనీ నోటీసులు జారీ చేస్తున్నారు. రోజురోజుకు ప్రైవేటు స్కూల్ యాజమాన్యం దోపిడీ మితిమీరిపోతుందని అన్నారు ఏ అధికారి మాకు




ఎదురు రాలేదని అహంకారంతో రెచ్చిపోతున్న ప్రైవేటు స్కూల్ యాజమాన్య చర్యలు తీసుకోవాలి. జిల్లా విద్యాశాఖ అధికారి ఉన్న ప్రైవేటు స్కూల్లో దోపిడిని చూసి చూడనట్టుగా వివరిస్తున్నారు అనీ అన్నాను. జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో నూతన విద్యా సంవత్సరం 2025-2026 ముందస్తు అడ్మిషన్లు తీసుకుంటున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి. అలాగే గద్వాల పట్టణ కేంద్రంలో ఉన్నటువంటి ప్రైవేట్ పాఠశాలలు మౌలిక వసతులు లేనటువంటి పాఠశాలలపై ఆట స్థలాలు ఫైర్ సేఫ్టీ లేని పాఠశాలను 2026 విద్యా సంవత్సరానికి అనుమతులు ఇవ్వకుండా రద్దు చేయాలని గద్వాల పట్టణ కేంద్రంలో ఫ్లెక్సీలతో హోల్డింగ్లతో ప్రైవేట్ పాఠశాలలు ప్రచారాలను అడ్డుకోవాలని విద్యార్థి సంఘం నాయకులు ఎంఈఓ కి వినతి పత్రం అందజేశారు

# వ్యాగన్ ఆర్ నయా ఎడిషన్..

## ప్రత్యేకతలు తెలిస్తే షాక్




భారతదేశంలోని ప్రజలకు సొంత కారు అనేది ఓ ఎమోషన్. ముఖ్యంగా మధ్యతరగతి ప్రజలు కారు కొనుగోలు చేయాలని ఆశపడుతూ ఉంటారు. ఈ నేపథ్యంలో ప్రముఖ కంపెనీ మారుతీ సుజుకీ బడ్జెట్ ఫ్రెండ్లీ కార్లను రిలీజ్ చేస్తూ ఉంటుంది. ముఖ్యంగా మారుతీ సుజుకీ అంటే మధ్యతరగతి ప్రజలకు ప్రత్యేక అభిమానం. అయితే ఇటీవల బడ్జెట్ ఫ్రెండ్లీ కారు అయిన మారుతీ సుజుకీ వ్యాగన్ ఆర్‌ను ఆ కంపెనీ అప్‌డేట్ చేసింది. మారుతి సుజుకి వ్యాగన్‌ఆర్ చాలా కాలంగా భారతీయ కార్ల కొనుగోలుదారులను ఆకర్షిస్తుంది. ముఖ్యంగా కొత్త అప్‌డేట్స్, స్థిరమైన అమ్మకాల పనితీరుతో ఈ కారు ఇతర బడ్జెట్ కార్లకు గట్టి పోటీనిస్తుంది. తాజా అప్‌డేట్‌లో మారుతి సుజుకి వ్యాగన్‌ఆర్ కారులో ఆరు ఎయిర్‌బ్యాగ్స్‌ను సెట్ చేసి ప్రయాణికుల భద్రతకు కీలక చర్యలు తీసుకున్నారు. హార్టెక్ట్ ప్లాట్ ఫామ్, హై టెన్సైల్ స్టీల్ నిర్మాణంతో వచ్చే వ్యాగన్‌ఆర్ ఇప్పుడు క్రాష్ జరిగినప్పుడు మెరుగైన రక్షణను అందించేలా రూపొందించారు. వరుసగా నాలుగు ఆర్థిక సంవత్సరాలుగా అంటే 2022, 2023, 2024, 2025 సంవత్సరాల్లో వ్యాగన్‌ఆర్ భారతదేశంలో అత్యధికంగా అమ్ముడైన కారుగా నిలిచింది. తాజా ఆర్థిక సంవత్సరంలోనే 1,98,451 యూనిట్లు అమ్ముడయ్యాయి. ఇప్పటి వరకు 3.37 మిలియన్లకు పైగా యూనిట్లు అమ్ముడయ్యాయి. వ్యాగన్‌ఆర్ భారతీయ వినియోగదారుల హృదయాల్లో ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉంది. వ్యాగన్ ఆర్ కారు ఇది 65 బీహెచ్‌పీ, 89 ఎన్ఎం టార్క్ ఉత్పత్తి చేసే 1.0 లీటర్ పెట్రోల్ ఇంజిన్, 88 బీహెచ్‌పీ, 113 ఎన్ఎం అందించే 1.2 లీటర్ పెట్రోల్ ఇంజిన్, 56 బీహెచ్‌పీ, 82 ఎన్ఎం ఉత్పత్తి చేసే సీఎన్‌జీ వేరియంట్‌లో అందుబాటులో ఉంది. పెట్రోల్ ఇంజిన్లను 5 స్పీడ్ మాన్యువల్ లేదా 5 స్పీడ్ ఏఎంటీ జత చేయవచ్చు. అయితే సీఎన్‌జీ వేరియంట్‌ను మాన్యువల్ గేర్బాక్స్ మాత్రమే అందిస్తారు. సీఎన్‌జీ పవర్ ట్రెయిన్ కొనుగోలుదారుల్లో అత్యంత ప్రజాదరణ పొందింది. వ్యాగన్‌ఆర్ రోజువారీ సౌలభ్యం, సౌకర్యాన్ని పెంచే లక్షణాలతో నిండి ఉంది. ఇది సౌకర్యవంతమైన నిల్వ కోసం 60:40 స్ప్లిట్ సీట్లు, స్టైలిష్ క్యాబిన్ అనుభూతి కోసం డ్యూయల్-టోన్ ఇంటీరియర్స్, డ్రైవింగ్ సౌలభ్యం కోసం టిల్ట్ స్టీరింగ్, డ్రైవర్‌కు సమాచారం అందించడానికి మల్టీ-ఇన్ఫర్మేషన్ డిస్ప్లేను అందిస్తుంది. ఇతర ఉపయోగకరమైన చేర్పుల్లో వెనుక పార్శిల్ ట్రే, హీటర్తో ఎయిర్ కండిషనింగ్, ఆండ్రాయిడ్ ఆటో, ఆపిల్ కార్ ప్లేకు మద్దతు ఇచ్చే 17.78 సెం.మీ టచ్ స్క్రీన్ ఇన్ఫోటైన్మెంట్ సిస్టమ్ ఉన్నాయి. 25 సంవత్సరాల క్రితం ప్రవేశ పెట్టిన వ్యాగన్‌ఆర్, టాటా ఇండికా, దేవూ మాటిజ్, హ్యుందాయ్ శాంట్రో వంటి చాలా కార్ల ఉత్పత్తిని నిలిపేశారు.

# ఇకపై కదిలే రైళ్లలోనూ ఏటీఎం సేవలు..!



ఇండియన్ రైల్వే సరికొత్త ప్రయోగం చేపట్టింది. ఇకపై కదిలే రైళ్లల్లో కూడా ఎటిఎం సర్వీసును సెంట్రల్ రైల్వే ప్రయాణీకులకు అందుబాటులోకి తెచ్చింది. ఇప్పటికే పంచవటి ఎక్స్‌ప్రెస్‌లో ప్రయోగాత్మకంగా ఎటిఎం సర్వీసును ఏర్పాటు చేశారు. ట్రయల్ రన్‌ను అధికారులు పరిశీలించారు. ఈ ప్రయోగం విజయవంతమైతే దేశ వ్యాప్తంగా అన్ని రైళ్లలో ఎటిఎం సర్వీసులు రానున్నాయి. రైల్వే అధికారులు మాట్లాడుతూ %ొ% మొదటిసారిగా ముంబయిమన్మాడ్ పంచవటి ఎక్స్‌ప్రెస్‌లో ప్రయోగాత్మకంగా ఏటీఎంను ఏర్పాటు చేశామన్నారు. ప్రతిరోజూ నడిచే ఈ ఎక్స్‌ప్రెస్‌లో ఓ ప్రైవేట్ బ్యాంకుకు చెందిన ఎటీఎంను ఏసీ ఛైర్‌కార్ కోచ్‌లో ఏర్పాటు చేశామన్నారు. త్వరలో పూర్తిస్థాయిలో ఈ సదుపాయాన్ని ప్రయాణ ీకులందరికీ అందుబాటులోకి తీసుకొస్తామని చెప్పారు. పంచవటి ఎక్స్‌ప్రెస్‌లో ప్రయోగాత్మకంగా దీన్ని ఏర్పాటు చేశామని, సెంట్రల్ రైల్వే చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫిసర్ స్వప్నిల్ నీలా తెలిపారు. కోచ్‌లో గతంలో తాత్కాలిక ప్యాంట్రీగా వినియోగించిన స్థలంలోనే ఏటీఎం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అలాగే రైలు ముందుకు వెళేటప్పుడు భద్రతా పరంగా ఇబ్బందులు లేకుండా షట్టర్ డోర్ అమర్చారనీ, దీనికి సంబంధించిన కోచ్‌లో కూడా అవసరమైన మార్పులు మన్మాడ్ వర్క్‌షాప్‌లో చేశామని స్పష్టం చేశారు. అయితే ముంబయిలోని ఛత్రపతి శివాజీ మహారాజ్ టర్మినల్ నుంచి మన్మాడ్ జంక్షన్ వరకు ప్రతిరోజూ పంచవటి ఎక్స్‌ప్రెస్ వెళుతుంది. దాదాపు 4 గంటల 30 నిముషాల్లో గమ్యస్థానానికి చేరుకునే ఈ రైలు ఆ మార్గంలో కీలకంగా ఉంది. అందుకే ముందుగా ఈ రైల్లో ప్రయోగాత్మకంగా ఏటీఎం సేవలను అధికారులు అందుబాటులోకి తీసుకొచ్చారు. త్వరలోనే మిగతా మార్గాల్లో కూడా రైళ్లలో ఏటీఎం సేవలు అందించే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# ఎగిసిన వాణిజ్య లోటు

## మార్చిలో 21.5 బిలియన్లకు చేరిక



ప్రపంచ మార్కెట్‌లో భారత ఎగుమతులు డీలా పడటంతో మరోవైపు దిగుమతులు పెరగడంతో దేశ వాణిజ్య లోటు రికార్డ్ స్థాయిలో పెరుగుతోంది. ఈ ఏడాది ఫిబ్రవరిలో వాణిజ్యలోటు 14.05 బిలియన్ డాలర్లతో మూడు ఏళ్ల కనిష్ట స్థాయి వద్ద నమోదు కాగా.. తిరిగి మార్చిలో ఏకంగా 21.54 బిలియన్లకు ఎగిసింది. ఒక్కసారిగా దిగుమతులు పెరగడమే ఇందుకు ప్రధాన కారణం. గడిచిన మార్చిలో భారత సరుకుల దిగుమతులు 11.3 శాతం పెరిగి 64.51 బిలియన్ డాలర్లకు పెరిగాయని వాణిజ్య మంత్రిత్వ శాఖ మంగళవారం వెల్లడించింది. ఇవి ఫిబ్రవరిలో 50.96 బిలియన్లుగా నమోదయ్యాయి. 2025 మార్చిలో సరుకుల ఎగుమతులు మాత్రం 0.7 శాతం పెరిగి 41.97 బిలియన్ డాలర్లుగా చోటు చేసుకున్నాయి. గడిచిన ఆర్థిక సంవత్సరం 2024-25లో స్థూల భారత ఎగుమతులు స్వల్పంగా 0.08 శాతం పెరిగి 437.42 బిలియన్ డాలర్లుగా నమోదయ్యింది. మరోవైపు దిగుమతులు 6.62 శాతం పెరిగి రూ.720.24 బిలియన్ డాలర్లకు ఎగిశాయి. "గతేడాది సరుకుల ఎగుమతుల్లో పెరుగుదలను సాధించాము. ముఖ్యంగా పెట్రోలియంయేతర ఎగుమతులు ఎక్కువగా చోటు చేసుకున్నాయి. ఈ రంగం ఏకంగా 6 శాతం వృద్ధిని కనబర్చింది.'' అని వాణిజ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. 2024-25లో బంగారం దిగుమతులు 58.01 బిలియన్ డాలర్లకు పెరిగాయి. ఇంతక్రితం ఏడాది 45.54 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి.




# కాగ్నిజెంట్‌తో సిటిజన్స్

## ఫైనాన్సియల్ భాగస్వామ్యం

అమెరికా కేంద్రంగా పని చేస్తోన్న ప్రముఖ ఆర్థిక సేవల సంస్థ సిటిజన్స్ ఫైనాన్సియల్ గ్రూప్ తమ ఆవిష్కరణల వేగవంగానికి కాగ్నిజెంట్‌లో భాగస్వామ్యం కుదుర్చుకుంది. ఆ సంస్థ ఎంటర్‌ప్రైజ్ టెక్నాలజీ వ్యూహాన్ని అమలు చేయడానికి వీలుగా హైదరాబాద్‌లో గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్ (జీసీసీ)ను ఏర్పాటు చేసినట్టు ప్రకటించింది. మంగళవారం దీనిని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు లాంచనంగా ప్రారంబించారు. ఇది భారత్‌లోనే తన మొట్టమొదటి జీసీసీ అని సిటిజన్స్ ఫైనాన్సియల్ వెల్లడించింది. దీని ద్వారా 1,000 కంటే ఎక్కువ ఉద్యోగాలు లభిస్తాయని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. కాగ్నిజెంట్ కొత్త జీసీసీ సెంటర్ ద్వారా ఎంటర్‌ప్రైజ్ టెక్ సామర్థ్యాలు, కస్టమర్ ఎక్స్‌పీరియన్స్ ప్లాట్‌ఫామ్‌లు, డేటా అనలైజ్, ఉత్పత్తి ఆవిష్కరణలను వేగవంతం చేయడానికి ఉపయోగపడుతుందన్నారు. నిజానికి ఇదొక ఇన్నోవేషన్ హబ్ మాదిరిగా పనిచేస్తుందన్నారు. సిటిజన్స్ బ్యాంక్, కాగ్నిజెంట్ చేతులు కలపడంతో, భారతదేశ జీడీపీకి 1 ట్రిలియన్ డాలర్లు అందించే మొదటి రాష్ట్రంగా అవతరించే లక్ష్యానికి తెలంగాణ దగ్గరగా ఉందని మంత్రి అన్నారు.

# పసిడి ప్రియులకు అలర్ట్..

## తగ్గిన బంగారం..



బంగారం ధరలు పరుగులు పెడుతున్నాయి.. అంతర్జాతీయంగా ఆర్థిక ఉద్రిక్తతలతో పసిడి ధర చుక్కలనంటుతోంది. అమెరికా, చైనాల మధ్య సుంకాల పోరు రోజు రోజుకూ తీవ్రమవుతున్న నేపథ్యంలో పసిడి ధర రికార్డు స్థాయికి చేరింది. ప్రస్తుతం బులియన్ మార్కెట్‌లో పసిడి ధర 96వేల మార్క్‌కు చేరుకుంది. వాస్తవానికి మార్కెట్‌లో పసిడి, వెండికి ఎప్పుడూ డిమాండే ఉంటుంది. అయితే.. గత కొంతకాలం నుంచి పెరుగుతున్న ధరలతో వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు. కాగా.. తాజాగా బంగారం, వెండి ధరలు స్వల్పంగా తగ్గాయి.. 16 ఏప్రిల్ 2025 బుధవారం ఉదయం ఆరు గంటల వరకు పలు వెబ్‌సైట్లలో నమోదైన ధరల ప్రకారం.. దేశీయంగా 22 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.87,190, 24 క్యారెట్ల పది గ్రాముల గోల్డ్ ధర రూ.95,170 గా ఉంది. వెండి కిలో ధర రూ.99,700 లుగా ఉంది. కాగా.. బంగారం పది గ్రాములపై రూ.10 మేర, వెండి కిలోపై రూ.100 మేర ధరలు తగ్గాయి. కాగా.. ప్రాంతాల వారీగా బంగారం, వెండి ధరల్లో వ్యత్యాసం ఉంటుంది.

హైదరాబాద్‌లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.87,190, 24 క్యారెట్ల ధర రూ.95,170 గా ఉంది.విశాఖపట్నం, విజయవాడ నగరాల్లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.87,190, 24 క్యారెట్ల ధర రూ.95,170గా ఉంది.ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర రూ.87,340, 24 క్యారెట్ల ధర రూ.95,320 గా ఉంది.ముంబైలో 22 క్యారెట్ల ధర రూ.87,190, 24 క్యారెట్ల ధర రూ.95,170 గా ఉంది.చెన్నైలో 22 క్యారెట్ల ధర రూ.87,190, 24 క్యారెట్ల రేటు రూ.95,170 గా ఉంది.బెంగళూరులో 22 క్యారెట్ల ధర రూ.87,190, 24 క్యారెట్ల ధర రూ.95,170 గా ఉంది.

# 67 నెలల కనిష్ట స్థాయికి ద్రవ్యోల్బణం

ఓ వైపు ప్రపంచ ఆర్థికవ్యవస్థలో కీలక మార్పులు వస్తున్న వేళ.. భారతదేశంలో ద్రవ్యోల్బణం రేటు రికార్డ్ స్థాయిలో 67 నెలల కనిష్ట స్థాయికి చేరుకుంది. ఈ క్రమంలో మార్చి 2025లో రిటైల్ ద్రవ్యోల్బణం 3.34%గా నమోదైంది. ఇది అనేక మంది సాధారణ ప్రజలకు ఉపశమనం కలిగించే విషయమని చెప్పవచ్చు. ఇదే సమయంలో ఆహార పదార్థాల ధరలు కూడా తగ్గడం కూడా దేశంలో ద్రవ్యోల్బణం క్రమంగా తగ్గడానికి ప్రభావితం అయినట్లు తెలుస్తోంది. ఈ పరిణామాలతో భారత రిజర్వ్ బ్యాంక్ ద్రవ్య విధానాన్ని సమీక్షించుకుంటూ తదుపరి వడ్డీ రేట్లపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. 2025 మార్చి నెలలో భారతదేశంలో రిటైల్ ద్రవ్యోల్బణం 3.34%కి పడిపోయింది. ఇది గత 67 నెలలలోనే కనిష్ట స్థాయికి చేరింది. ఫిబ్రవరిలో 3.61%గా ఉన్న ద్రవ్యోల్బణం, మార్చిలో 3.34%కి చేరుకుంది. ఇది R.B.I లక్ష్యంగా ఉండే 4% ద్రవ్యోల్బణం రేటు కంటే 0.66% మేర తక్కువగా ఉండటం విశేషం. దీంతో రాబోయే నెలల్లో భారతీయ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధికి అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. ద్రవ్యోల్బణం తగ్గడం వల్ల ప్రజలకు రాబోయే సమయాలలో మరింత ఆర్థిక ఉపశమనం కలుగుతుంది. ప్రత్యేకంగా ఆహార పదార్థాల ధరలు కూడా ఈ సమయంలో తగ్గుతున్నాయి. ఫిబ్రవరి 2025లో ఆహార ద్రవ్యోల్బణం 3.75% గా ఉండగా, మార్చిలో 2.69%కి పడిపోయింది. ఇది ప్రజలకు అనుకూలంగా మారుతూ, వారి ఖర్చులపై పెద్దమొత్తం ప్రభావం చూపిస్తుంది. ఆహార ధరలు తగ్గినట్లయితే, సామాన్య ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయి.

# బొప్పాయిని పరగడుపున

## ఒక్కసారి తిని చూడండి..!



బొప్పాయి పండు మన ఆరోగ్యానికి చాలా లాభాలు అందించే ఒక అద్భుతమైన పండు. ఇది జీర్ణవ్యవస్థను మెరుగుపరచడం, చర్మ ఆరోగ్యం పెంచడం, బరువు తగ్గించడం, గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడం వంటి అనేక ప్రయోజనాలను కలిగి ఉంటుంది. ప్రతి రోజు ఖాళీ కడుపుతో బొప్పాయి తినడం ద్వారా ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. బొప్పాయి పండు అన్ని సీజన్లలో దొరుకుతుంది. దీని రుచి అద్భుతంగా ఉండటమే కాకుండా.. ఆరోగ్య ప్రయోజనాలు కూడా చాలా ఉంటాయి. బొప్పాయి తినడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి అందరికీ తెలిసిందే. కానీ ముఖ్యంగా ఖాళీ కడుపుతో బొప్పాయి తినడం అనేది ఎంతో ప్రయోజనకరం. ఇందులో ఉన్న పోషకాలు శరీరాన్ని శక్తివంతం చేయడంలో జీర్ణక్రియను మెరుగుపరచడంలో ఇంకా ఇతర అనేక సమస్యలను తొలగించడంలో సహాయపడతాయి. బొప్పాయిలో పాపైన్ అనే ఎంజైమ్ ఉండడం వల్ల అది జీర్ణక్రియను సజావుగా చేయడానికి సహాయపడుతుంది. ఉదయం ఖాళీ కడుపుతో బొప్పాయి తినడం వలన అజీర్తి, గ్యాస్, కడుపు ఉబ్బరం వంటి సమస్యలు తొలగిపోతాయి. దీనిలో ఉన్న ఫైబర్ కూడా జీర్ణవ్యవస్థను సమర్ధవంతంగా పనిచేయించడంలో బాగా సహాయపడుతుంది. బొప్పాయి తినడం వల్ల శరీరంలోని మలినాలు తొలగిపోతాయి. ఇది కాలేయం పనితీరును మెరుగుపరచడంలో సహాయపడుతుంది. దీనిలోని ముఖ్యమైన పోషకాలు లివర్ డిటాక్సిఫికేషన్‌ను ప్రోత్సహిస్తాయి. కాలేయం శుభ్రంగా ఉండటం ద్వారా జీర్ణ వ్యవస్థ కూడా క్రమబద్ధంగా పనిచేస్తుంది. ఈ విధంగా బొప్పాయి తినడం ద్వారా ఆరోగ్యకరమైన జీవక్రియను పెంపొందించవచ్చు. బొప్పాయిలో విటమిన్ S చాలా అధికంగా ఉంటుంది. ఇది చర్మానికి చాలా లాభకరమైనది. ప్రతిరోజు బొప్పాయి తినడం వలన ముఖం ప్రకాశవంతంగా మారుతుంది. యాంటీ ఆక్సిడెంట్లతో కూడిన ఈ పండు చర్మంలోని నలుపును, ముడతలను తగ్గించడంలో, చర్మం పదిలంగా ఉండటంలో సహాయపడుతుంది. దీనిని తినడం వలన చర్మం మరింత కాంతివంతంగా మారుతుంది. బొప్పాయి తినడం వల్ల బరువు తగ్గడం చాలా సులభం. ఇందులో క్యాలరీలు తక్కువగా ఉంటాయి. కానీ ఫైబర్ అధికంగా ఉంటుంది. ఈ కారణంగా బొప్పాయి తినడం వలన మీకు ఎక్కువసేపు ఆకలి వేయదు. దీనితో బరువు నియంత్రణ సాధించడం చాలా సులభం అవుతుంది. మరొక ముఖ్యమైన అంశం బొప్పాయిలో నీటి శాతం కూడా ఎక్కువగా ఉండడం వల్ల జీర్ణవ్యవస్థ మెరుగ్గా పనిచేస్తుంది. బొప్పాయిలో నీటి శాతం, ఫైబర్ అధికంగా ఉండటం వల్ల మలబద్ధకం సమస్యను తగ్గించడంలో ముఖ్యపాత్ర పోషిస్తుంది.

మలబద్ధకంతో బాధపడే వారు ఈ పండును నిత్యం తినడం వల్ల శరీరంలోని అవశేషాలు సులభంగా బయటకు వెళ్లిపోతాయి. దీనివల్ల జీర్ణక్రియ సజావుగా కొనసాగుతుంది. బొప్పాయిలో ఉండే యాంటీ ఇంఫ్లమేటరీ గుణాలు కీళ్ల నొప్పులు తగ్గించడంలో సహాయపడతాయి. ప్రత్యేకంగా ఆర్థరైటిస్ బాధితులకు ఇది ఎంతో ఉపయోగకరమైనది. బొప్పాయి గుండెకు, కీళ్ల ఆరోగ్యానికి కూడా అనుకూలంగా ఉంటుంది. బొప్పాయిలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు హృదయ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ముఖ్యమైనవి. ఇది రక్త ప్రసరణను బాగా మెరుగుపరుస్తుంది. గుండె సంబంధిత సమస్యలు నివారించడంలో, రక్తపోటును నియంత్రించడంలో బొప్పాయి చాలా కీలక పాత్ర పోషిస్తుంది. ఖాళీ కడుపుతో బొప్పాయి తినడం వల్ల అనేక ప్రయోజనాలను అందిస్తుంది.

# కొలెస్ట్రాల్ ఉన్న వారు నెయ్యి తినవచ్చా..?



నెయ్యి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. నెయ్యిలో పోషకాలతో పాటు ఔషధ గుణాలు పుష్కలంగా దాగున్నాయి.. నెయ్యి తీసుకోవడం వల్ల శరీరానికి అనేక ఆరోగ్య ప్రయోజనాలు చేకూరుతాయని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. నెయ్యిలో అనేక విటమిన్లు, కాల్షియం, పొటాషియం ఉన్నాయి. ఇది కాకుండా, నెయ్యిలో ఆరోగ్యకరమైన కొవ్వులు కూడా ఉన్నాయి. నెయ్యి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. నెయ్యిలో పోషకాలతో పాటు ఔషధ గుణాలు పుష్కలంగా దాగున్నాయి.. నెయ్యి తీసుకోవడం వల్ల శరీరానికి అనేక ఆరోగ్య ప్రయోజనాలు చేకూరుతాయని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. నెయ్యిలో అనేక విటమిన్లు, కాల్షియం, పొటాషియం ఉన్నాయి. ఇది కాకుండా, నెయ్యిలో ఆరోగ్యకరమైన కొవ్వులు కూడా ఉన్నాయి. శరీరానికి శక్తి రావాలంటే నెయ్యి తినాలని నిపుణులు చెబుతున్నారు. నెయ్యి జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది.. చర్మం, జుట్టు సమస్యలను కూడా నయం చేస్తుంది. నెయ్యి పోషకాలకు పవర్ హౌస్‌గా పేర్కొంటారు. శరీరానికి ఎంతో అవసరమైన విటమిన్-ఎ, విటమిన్-ఇ, విటమిన్-బి విటమిన్ కే తోపాటు విటమిన్ డి పుష్కలంగా ఉంటాయి.. అంతేకాకుండా.. ఒమేగా -3, ఒమేగా-6 వంటి ఫ్యాటీ యాసిడ్స్, యాంటీ ఆక్సిడెంట్లు, లినోలిక్, బ్యుటిరిక్ యాసిడ్స్ వంటి పోషకాలు ఉన్నాయి. నెయ్యిలో ఉండే ఆరోగ్యకరమైన కొవ్వులు గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయని నిపుణులు చెబుతున్నారు. అయితే, ప్రస్తుత కాలంలో కొలెస్ట్రాల్‌తోపాటు ఎన్నో అనారోగ్య సమస్యలు వెంటాడుతున్నాయి.. ఇలాంటి పరిస్థితుల్లో కొలెస్ట్రాల్ సమస్యలు ఉన్నవారు నెయ్యిని తినవచ్చా.. లేదా..? తింటే ఏమవుతుంది..? ఒకవేళ తింటే ఎంత తినాలి.. అనే ప్రశ్నలు సాధారణంగా ప్రతి ఒక్కరినీ వెంటాడుతున్నాయి. ఆయుర్వేదంలో ఔషధ వినియోగం: నెయ్యిలోని పోషకాలు, విశిష్ట లక్షణాల కారణంగా ఆయుర్వేదంలో ఔషధంగా ఉపయోగిస్తారు. నెయ్యి శరీరంలో మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతూ చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుందని పేర్కొంటున్నారు ఆయుర్వేద నిపుణులు..

కొలెస్ట్రాల్ సమస్య ఉన్నవారు కూడా నెయ్యి తినవచ్చని వైద్య నిపుణులు చెబుతున్నారు.. అయితే.. రోజుకు కేవలం 2 నుంచి 3 స్పూన్లు నెయ్యి మాత్రమే తీసుకోవడం మంచిది.. అంతకు మించి నెయ్యి తీసుకోకూడదని పేర్కొంటున్నారు. కాబట్టి శరీరంలో చెడు కొలెస్ట్రాల్ పెరగకుండా జాగ్రత్తపడాలి. చెడు కొలెస్ట్రాల్ పెరగడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయని పేర్కొంటున్నారు.. కొలెస్ట్రాల్ ఉన్నవారు ముందుగా వైద్యులను సంప్రదించి పరీక్షలు చేయించుకుని.. వారి సూచనల ప్రకారం.. నెయ్యిని తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

# ఉదయాన్నే గుప్పెడు

# తింటే ఇక తిరుగుండదు..



కిస్‌మిస్.. ఎండుద్రాక్షలో ఎన్నో పోషయాలతోపాటు.. ఔషధ గుణాలు దాగున్నాయి.. వీటిని తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చు.. ఎండుద్రాక్షలో విటమిన్ సి, ఐరన్, ఫైబర్, యాంటీ-ఆక్సిడెంట్లు వంటి అనేక పోషకాలు కనిపిస్తాయి.. ఇవి శరీర ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. కిస్‌మిస్.. ఎండుద్రాక్షలో ఎన్నో పోషయాలతోపాటు.. ఔషధ గుణాలు దాగున్నాయి.. వీటిని తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చు.. ఎండుద్రాక్షలో విటమిన్ సి, ఐరన్, ఫైబర్, యాంటీ-ఆక్సిడెంట్లు వంటి అనేక పోషకాలు కనిపిస్తాయి.. ఇవి ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. అందుకే.. వీటిని తినాలని వైద్య నిపుణులు చెబుతున్నారు. వీటిలోని పోషకాలు శరీరాన్ని దృఢంగా ఆరోగ్యవంతంగా మారుస్తాయి. అంతేకాకుండా తక్షణ శక్తిని అందిస్తాయి. అయితే.. నానబెట్టిన ఎండుద్రాక్ష తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయని.. పేర్కొంటున్నారు వైద్య నిపుణులు.. డైలీ పరగడుపున నానబెట్టిన ఎండుద్రాక్ష తినడం వల్ల కలిగే ప్రయోజనాలేంటో ఈ కథనంలో తెలుసుకోండి. అలసట తగ్గుతుంది: రోజంతా పనిచేసిన తర్వాత, శరీరం తరచుగా అలసిపోయి బలహీనంగా మారుతుంది. ఎండుద్రాక్ష తినడం వల్ల శరీర అలసట, బలహీనత తొలగిపోతాయి. ఎండుద్రాక్ష తీసుకోవడం వల్ల శరీరానికి శక్తి లభిస్తుంది. ఉదయం ఖాళీ కడుపుతో ఎండుద్రాక్ష తినడం వల్ల మీ శరీరం అలసట నుండి ఉపశమనం పొందుతుంది. రక్తహీనత నుంచి బయటపడొచ్చు: రక్తహీనతతో బాధపడేవారు ఎండుద్రాక్ష తినడం ప్రయోజనకరంగా ఉంటుంది. శరీరంలో రక్తం లేకపోవడం వల్ల కలిగే ఒక పరిస్థితిని రక్తహీనత అంటారు. ఎండుద్రాక్ష తీసుకోవడం వల్ల రక్తహీనత సమస్య తొలగిపోతుంది. ఎండుద్రాక్షలను రాత్రిపూట నీటిలో నానబెట్టండి. ఉదయం ఖాళీ కడుపుతో అల్పాహారంగా ఎండుద్రాక్ష తినండి. రోగనిరోధక శక్తి పెరుగుతుంది: నానబెట్టిన ఎండుద్రాక్షలో అధిక మొత్తంలో విటమిన్ సి ఉంటుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడుతుంది. రోగనిరోధక శక్తిని పెంచడం ద్వారా, శరీరాన్ని జలుబు, దగ్గు, వైరల్ వంటి వ్యాధుల నుండి రక్షించుకోవచ్చు. వేసవి కాలంలో రోగనిరోధక శక్తిని పెంచడానికి.. మీరు ప్రతి ఉదయం ఖాళీ కడుపుతో నానబెట్టిన ఎండుద్రాక్షలను తినవచ్చు. చర్మం మెరిసేలా చేస్తుంది: ఎండుద్రాక్ష నీరు తాగడం వల్ల శరీరం విషాన్ని తొలగిస్తుంది. ఎండుద్రాక్ష నీరు త్రాగడం ద్వారా, శరీరంలోని విషపూరిత అంశాలు తొలగిపోతాయి. . దీనివల్ల రక్త ప్రసరణ మెరుగుపడుతుంది. అంతేకాకుండా చర్మంపై మెరుపు కనిపిస్తుంది. ఎండుద్రాక్షలో యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి.. ఇవి ముఖంపై మచ్చలను తగ్గించడంలో సహాయపడతాయి.

# పరగడుపున తింటే ఆ సమస్యలన్నీ మాటాషే..



ఆరోగ్యానికి మేలు చేసే పండ్లలో.. కర్బూజ పండు ఒకటి.. దీనిలోని పోషకాలు శరీరాన్ని హైడ్రెటెడ్‌గా ఉంచడటంతోపాటు ఆరోగ్యంగా ఉండేలా చేస్తాయి. కర్బూజ పండులో నీటిశాతం ఎక్కువ.. కావున దీన్ని తినడం ద్వారా శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచుతుంది. అందుకే దీనిని రెగ్యులర్‌గా తినాలని డైటీషియన్లు చెబుతున్నారు. ఉరుకులు పరుగుల జీవితంలో ఎన్నో అనారోగ్య సమస్యలు వెంటాడుతున్నాయి. అనారోగ్యకరమైన జీవనశైలి, ఆహారం కారణంగా గుండె సంబంధిత సమస్యలు పెరుగుతున్నట్లు అధ్యయనాలు చెబుతున్నాయి.. కావున ఇలాంటి పరిస్థితుల్లో ఆరోగ్యంపై దృష్టిపెట్టడం మంచిది.. అందుకే మంచి జీవనశైలిని అనుసరించడంతోపాటు.. ఆరోగ్యానికి మేలు చేసే ఆహారం, పండ్లను తీసుకోవాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. అయితే.. ఆరోగ్యానికి మేలు చేసే పండ్లలో.. కర్బూజ పండు ఒకటి.. దీనిలోని పోషకాలు శరీరాన్ని హైడ్రెటెడ్‌గా ఉంచడటంతోపాటు ఆరోగ్యంగా ఉండేలా చేస్తాయి. కర్బూజ పండులో నీటిశాతం ఎక్కువ.. కావున దీన్ని తినడం ద్వారా శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచుతుంది. అయితే.. ప్రతి రోజూ ఉదయాన్నే కర్బూజ తినడం వల్ల పలు వ్యాధులకు చెక్ పెట్టవచ్చని చెబుతున్నారు వైద్య నిపుణులు..

ముఖ్యంగా వేసవి కాలంలో కర్బూజను తినడం వల్ల అనేక వ్యాధులను నియంత్రించవచ్చు.. అలాగే.. ఆ వ్యాధుల ప్రమాదం కూడా తగ్గుతుంది. శరీరంలో నీటి కొరతను, పోషకాల కొరతను నివారించాలంటే దీనిని తప్పనిసరిగా తినడం మంచిది. గుండె సంబంధిత వ్యాధుల నుంచి ఉపశమనం: కర్బూజను రోజూ తీసుకుంటే గుండె సంబంధిత వ్యాధుల నుంచి కూడా ఉపశమనం లభిస్తుందని వైద్య నిపుణులు చెబుతున్నారు. దీనిలో ఫోలిక్ యాసిడ్ పుష్కలంగా ఉంటుంది.. ఇది మీ రక్తాన్ని శుద్ధి చేయడంలో.. అలాగే రక్త నాళాలలో రక్తం గడ్డకట్టడాన్ని నివారించడంలో ఇది మీకు చాలా సహాయపడుతుంది. కడుపు సమస్యలు దూరం: వేసవి కాలంలో ప్రజలకు కడుపు సంబంధిత సమస్యలు పెరుగుతాయి.. వేసవిలో తరచూ గ్యాస్, అజీర్తి, మలబద్దకం, కడుపులో నొప్పి, జీర్ణ సమస్యలతో ప్రజలు బాధపడుతుంటారు.. అయితే, ఈ సీజన్‌లో ఎక్కువ నూనె, మసాలాలు తీసుకోవడం చాలా ప్రమాదకరం. కావున, ఇలాంటి సమయంలో సులభంగా జీర్ణమయ్యే కర్బూజను తినడం ద్వారా.. కడుపు సమస్యలకు చెక్ పెట్టవచ్చు.. కంటి సమస్యలు దూరం: కర్బూజ తినడం వల్ల కంటి సంబంధిత సమస్యలు కూడా దూరమవుతాయి.. దీనిలో విటమిన్ ఎ బీటా కెరోటిన్ పుష్కలంగా ఉంటాయి.. ఇవి మీ కంటి చూపును మెరుగుపర్చి ఆరోగ్యంగా ఉంచుతుంది. ఇంకా కంటిశుక్లం ప్రమాదాన్ని తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. లైంగిక సమస్యలు దూరం: కర్బూజలో విటమిన్ కె, ఇ కూడా పుష్కలంగా ఉంటాయి. దీని వలన ప్రత్యుత్పత్తి వ్యవస్థ బాగా పనిచేస్తుంది. దీనిని తినడం వల్ల లైంగిక సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుందని పేర్కొంటున్నారు ఆయుర్వేద నిపుణులు..

# అరటి ఆకులో భోజనం దీని వెనుక అసలు కారణం ఇదే



మన సంస్కృతి ఆరోగ్యకరమైన జీవనశైలికి చిహ్నం. అరటి ఆకులో భోజనం తినడం అమృతంతో సమానమని నమ్ముతారు. ఇందులో ఉండే అనేక పోషకాలు ఆహార రుచిని పెంచుతాయట. దీని ప్రకారం, అరటి ఆకులపై భోజనం చేసేటప్పుడు కొన్ని ఆచారాలు పాటిస్తారు. దక్షిణాది రాష్ట్రాల్లో దాదాపు ప్రతి పండగ, వేడుకలో అరటి ఆకుల్లో భోజనం చేయడం కనిపిస్తుంది. పురాతన కాలం నుంచి అరటి ఆకులను వివిధ ఆచారాలు, వేడుకలు, రోజువారీ ఆహారంలో మనోళ్లు ఉపయోగిస్తున్నారు. మన సంస్కృతి ఆరోగ్యకరమైన జీవనశైలికి చిహ్నం. అరటి ఆకులో భోజనం తినడం అమృతంతో సమానమని నమ్ముతారు. ఇందులో ఉండే అనేక పోషకాలు ఆహార రుచిని పెంచుతాయట. దీని ప్రకారం, అరటి ఆకులపై భోజనం చేసేటప్పుడు కొన్ని ఆచారాలు పాటిస్తారు. ఆకులు కడగడం నుంచి చివరికి తినడం, ఆకులు మడతపెట్టడం వరకు కొన్ని ఆచారాలు ఉన్నాయి. తినడానికి ముందు అరటి ఆకుపై నీళ్లు చల్లడం శతాబ్దాల నాటి ఆచారం. దీనికి వివిధ కారణాలు ఉన్నాయి. అరటి ఆకులు సహజంగా కీటకాలు, సూక్ష్మజీవులను కలిగి ఉంటాయి. నీటితో చల్లడం, శుభ్రపరచడం వల్ల ఆకులపై ఉన్న కీటకాలు, సూక్ష్మజీవులు చనిపోతాయి. ఆకులపై దుమ్ము, ధూళిని తొలగించి శుభ్రంగా ఉంచడానికి కూడా ఇలా చేస్తారు. అంతేకాకుండా నీటిని చల్లడం వల్ల ఆకులు గట్టిపడతాయి. ఇలా చేయడం వల్ల తినేటప్పుడు ఆకులు చిరిగిపోవడం వంటి సమస్యలు ఉండవు. అంతేకాకుండా అరటి ఆకుపై నీరు చల్లడం చాలా పవిత్రమైన కార్యమని కూడా నమ్ముతారు. అరటి ఆకులో తిన్న తర్వాత దానిని లోపలికి మడతపెడతారు. అలా చేయడం ఆహారాన్ని తయారు చేసి వడ్డించిన వారికి గౌరవం చూపించే మార్గంగా పరిగణిస్తారు. కొన్నిసార్లు ఆహార అవశేషాలు ఆకు లోపలి భాగంలో ఉంటాయి. అందువల్ల ఆకును బయటి నుండి లోపలికి మడవటం వల్ల అవి జారి పోకుండా ఉంటాయి. అలాగే ఆకును లోపలికి మడతపెట్టడం వల్ల సూర్యరశ్మి దానిలోకి ప్రవేశించకుండా నిరోధిస్తుంది. దీనివల్ల అందులోని ఆహారం చెడిపోకుండా ఉంటుంది.

# దాల్చిన చెక్క ఆరోగ్య ప్రయోజనాలు

దాల్చిన చెక్క .. మసాలా దినుసుల్లో ఇది కూడా ఒకటి..ప్రతి వంటింట్లోనూ తప్పక ఉంటుంది. వంటకాల తయారీలో ఎక్కువగా ఉపయోగిస్తుంటాం. ఇది ఆహారానికి ప్రత్యేక రుచిని అందిస్తుంది. దాల్చిన చెక్క శరీరానికి చాలా మేలు చేస్తుంది. దాల్చిన చెక్కలో యాంటీ ఆక్సిడెంట్ గుణాలు అధికంగా ఉంటాయి. దాల్చిన చెక్కలో యాంటీ ఇన్‌ఫ్లేమేటరీ గుణాలు అధికంగా ఉంటాయి. దీని వలన ఇన్‌ఫ్లేమేషన్ తగ్గుతుంది. పాలీఫినాల్స్ వంటి యాంటీ ఆక్సిడెంట్లు దాల్చిన చెక్కలో ఉంటాయి. దీని వలన వాపు వంటి సమస్యలు తగ్గుతాయి. ఇవి కణాలను ఆరోగ్యంగా ఉంచుతాయి.దాల్చిన చెక్కలో యాంటీ బాక్టీరియల్ గుణాలు ఎక్కువగా ఉంటాయి. దీనిలో సిన్నమాల్డిహైడ్ నూనె బ్యాక్టీరియల్, ఫంగల్ ఇన్ఫెక్షన్లను దూరం చేయడం సహాయపడుతుంది. దాల్చిన చెక్కలో యాంటీ వైరల్ గుణాలు అధికంగా ఉంటాయి. ఇన్‌ఫ్లుయెంజా, దోమల ద్వారా వచ్చే వైరల్ జ్వరాల నుంచి రక్షణలోదాల్చినచెక్క సహాయపడుతుంది.దాల్చిన చెక్క గుండె ఆరోగ్యాన్ని మెరుగుపర్చడంలో సహాయపడుతుంది. క్రమం తప్పకుండా దాల్చినచెక్క తీసుకోవడం వల్ల ట్రై గ్లిజరాయిడ్స్ తగ్గుతాయి. దాల్చిన చెక్కలో ప్రీబయోటిక్ లక్షణాలు ఉంటాయి. ఇవి జీర్ణ ఆరోగ్యాన్ని మెరుగుపర్చడంలో సహాయపడతాయి.దాల్చిన చెక్కను తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు కంట్రోల్ అవుతాయి. షుగర్ రోగులు దాల్చినచెక్క తీసుకుంటే మంచిది. రక్తపోటును కంట్రోల్ చేయడంలో దాల్చిన చెక్క సహాయపడుతుంది. దాల్చినచెక్కను తీసుకుంటే రక్తపోటు తగ్గుతుంది. హైబీపీతో బాధపడేవారు దాల్చినచెక్క తీసుకుంటే మంచిది. దాల్చిన చెక్కను వివిధ రూపాల్లో తీసుకుంటే దీర్ఘకాలిక సమస్యలు తగ్గుతాయి. దంతాల నొప్పిని తగ్గించడంలో, నోటి బ్యాక్టీరియా పెరుగుదలను అదుపు చేయడంలో దాల్చినచెక్క సాయపడుతుంది. దాల్చిన చెక్క తీసుకుంటే దుర్వాసన తగ్గుతుంది. దాల్చిన చెక్కను తింటే మలబద్దకం, అజీర్తి తగ్గుతాయి.